అమరవీరుల సంస్కరణ తీర్మానం



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమరుల సంస్మరణ తీర్మానం కొరకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అమరులను స్మరించుకుంటూ తీర్మానం ఆమోదించినట్టు తెలిపారు. ఎంపీడీవో జే ప్రవీణ్ కుమార్, తాసిల్దార్ అల్లం రాజకుమార్, డిఇఐబిసి హెచ్ శ్రీనివాస్, ఎంపీఓ సాజిదా బేగం, ఎంఈఓ జి దివాకర్, కార్యాలయ సూపరింటెండెంట్ కే సాయి దుర్గలక్ష్మి, ఏపీవో ప్రసూన, పశు వైద్యాధికారి రాజశేఖర్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఇతర అధికారులు, వైస్ ఎంపీపీ స్వప్న, ఎంపిటిసిలు ఏలిశాల స్వరూప, లావుడ్యా రామచందర్, చాపల ఉమాదేవి పాల్గొన్నారు.

నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

శుక్రవారం 23 జూన్ 2023

ఈతకువెళ్లి

నీటి కుంటలో పడి బాలుడు మృతి



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని గాంధీనగర్ గ్రామ సమీపంలోని ఎర్రకుంటలో ఈతకు వెళ్లిన బాలుడు మాలోతు రాహుల్ (11) ప్రమాదవశాత్తు కుంటలో మునిగి చనిపోయిన ఘటన గురువారం జరిగింది. గాంధీనగర్ గ్రామానికి చెందిన మాలోతు కవిత చందు దంపతులకు కొడుకు,కుమార్తె ఉన్నారు. కొడుకు రాహుల్ మండల కేంద్రంలోని ఒక ప్రైవేటు పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్నాడు. పాఠశాల నుండి తిరిగి వచ్చిన తర్వాత ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. బాలుని మృతితో గాంధీనగర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి బాలుని కుటుంబ సభ్యులు, బంధువులు, శోకసముద్రంలో మునిగిపోయారు.

అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



నవతెలంగాన-జనగామ

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బలిదానాలు చేసిన అమరవీరుల త్యాగాలు వెల కట్టలేమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ మంచి నీటి సరఫరాశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం జనగామ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమం కలెక్టర్ శివలింగయ్య అధ్యక్షతన నిర్వహించారు. మంత్రి ఎర్రబెల్లి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లా డుతూ 22 రోజులుగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ఒక కార్యక్ర మాన్ని తీసుకొని ఘనంగా పండుగ వాతావరణం లో విజయవంతం చేశామని అన్నారు. ప్రభుత్వం 9 సంవత్సరాల లో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి దేశానికే ఆదర్శప్రాయంగా ఉందని అన్నా రు. తెలంగాణ రాక ముందుకు వచ్చిన తర్వాత తేడా లను వివరిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించామని అన్నారు. స్వతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీ రీతిలో తెలంగాణ ఉద్యమంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొన్నారని చెప్పారు. అమరులను స్మరించు కుంటూ వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు గహలక్ష్మి, దళిత బంధు, బీసీ రుణాలు, తదితర పథకాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు, జెడ్పీ చైర్మెన్ పాగాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ అమరుల త్యాగాలకు ఏం చేసినా తక్కువే అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఎడవల్లి కృష్ణారెడ్డి మాట్లాడుతూ అమరుల త్యాగాల వల్ల ప్రస్తుతం ప్రశాంత తెలంగాణలో ఉన్నామని, వారి త్యాగాలకు స్మరించుకుంటూ భావోద్వేగానికి లోన య్యారు. జిల్లా లికలెక్టర్ సిహెచ్ శివలింగయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ముందుకు ఉమ్మడి రాష్ట్రంలో అనేక ఇబ్బందులకు గురయ్యామని నీళ్ళు, నిధులు, నియామకాలలో తీవ్ర అన్యాయం జరిగిందని గుర్తు చేశారు. సకల జనుల సమ్మె చేసి తెలంగాణ సాధించారని, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం సంక్షేమ పథకాలలో ఉద్యోగులు కూడా ఉద్యమ స్ఫూర్తితో పనిచేస్తున్నారని తెలిపారు. అనం తరం అమరవీరుల కుటుంబ సభ్యుల ను ఘనంగా సన్మానించారు. అంతకుముందు అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, రోహిత్ సింగ్, డిసిపి సీతారాం, శ్రీకాంతాచారి తండ్రి, అమరవీరుల కుటుంబ సభ్యులు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


వారి త్యాగాలు చిరస్మరణీయం...

మంత్రి సత్యవతి రాథోడ్



నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎందరో తమ ప్రాణాలు పణంగా పెట్టి అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని రాష్ట్ర గిరిజన సంక్షేమం మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చివరి రోజు తెలంగాణ అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. మంత్రి సత్యవతి రాథోడ్ పాల్గొని జిల్లా కలెక్టర్ శశాంక జడ్పీ చైర్మన్ ఆంగోతు బిందు, ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం 13 మంది అమరవీరుల కుటుంబాలను సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... స్వరాష్ట్రంలో నిధులు, నియామకాలు ఏర్పాటు చేసుకున్నామని, పోడు భూములకు అటవీ హక్కు పత్రాలను పొందబోతున్నామన్నారు. సాగునీటి రంగంలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో సాగు పెరిగిందని అన్నారు. మిషన్ భగీరథ తో తాగునీటితో మహిళల కష్టాలు శాశ్వతంగా తొలగిపోయాయన్నారు. కలెక్టరేట్ల నిర్మాణంతో పరిపాలన కేంద్రీకతం చేసి సంస్కరణలు ప్రవేశపెట్టామన్నారు ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరవేస్తున్నామన్నారు. తొలిసారిగా అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు పిఆర్సి ఇవ్వడం తమ ప్రభుత్వం కే దక్కిందన్నారు. జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ... రాష్ట్రం కోసం అసువులు బాసిన అమర వీరుల ఆశయాలను నిలబెట్టుకునే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ... తమ తండాల్లో మా రాజ్యం నిలబెట్టుకోగలిగామన్నారు దళితులకు దళిత బంధు, రైతులకు రైతుబంధు, భరోసా ఇచ్చేందుకు బీమా, మత్స్యకారులకు సహకారం , గొర్రెల పంపిణీ వంటి కార్యక్రమాలు, వెనుకబడిన తరగతుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం వంటివి తెలంగాణ రాష్ట్రానికి వన్నె తెచ్చాయన్నారు. కొత్తగా మండలాలు మున్సిపాలిటీల తో గ్రామపం చాయతీలు కూడా ఏర్పడ్డాయి అన్నారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద మంత్రి సత్యవతి రాథోడ్ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ చైర్పర్సన్ కుమారి అంగోత్ బిందు, శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఫరీద్, జిల్లా కలెక్టర్ శశాంక, అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్, ట్రైనీ కలెక్టర్ పింకేశ్, జెడ్పీ సీఈఓ రమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి నర్మద జిల్లా అధికారులు టి ఎస్ ఎస్ కళాకారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



సెల్ఫీ సరదా... యువకుడి మృతి...

నవతెలంగాణ - నడికూడ

సెల్ఫీ కోసం వాగు వద్దకు వెళ్లి జారిపడి యువకుడు మృతిచెందిన సంఘటన నడికూడ మండలంలోని కంఠాత్మ కూర్ గ్రామ శివారు వాగులో చోటు చేసుకుంది. మహమ్మద్ ఇస్మాయిల్ (23) హను మకొండ సుబేదారికి చెందిన యువకు డిగా గుర్తించారు. ఇతడు కిట్స్ కాలేజీలో బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. తోటి స్నేహితులతో కలిసి సెల్ఫీ కోసం వెళ్ళి జారిపడి మృతిచెందడం జరిగిందని తెలిపారు. స్నేహితులు రక్షించడానికి ప్రయత్నించిన ఫలితం లేకుండా పోయింది. స్థానికుల సమాచారంతో దామెర ఎస్సై రాజేందర్, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాడిని బయటకు తీసి పంచనామా చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కేసీఆర్

తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం



నవతెలంగాణ-తాడ్వాయి

కెసిఆర్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని, వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ గెలిస్తే మనం మిగలమని, వచ్చే ఎన్నికల్లో పోరాహెూగా ఓడించాలని ప్రజలను కోరారు. గురువారం నిన్న ఆయన ప్రారంభించిన తెలంగాణ బచావో యాత్ర మేడారం చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లా డుతూ ప్రభుత్వాలు ఎక్కడైనా ప్రజల పట్ల భాద్యతో పనిచేయాలి. కెసిఆర్ కుటుం బం వాళ్ల ఆస్తుల కోసం వాళ్ళ వ్యాపారాల కోసం ప్రభుత్వాన్ని ఉపయోగిం చు కుంటున్నారని మండిపడ్డారు. ఈ రాజకీయాల్లో ప్రజల చర్చకు అవకాశం లేకుండా చేసి అధికారాన్ని కాపాడుకుంటూ వనరులను కొల్లగొట్టాలన్నదే వారి తాపత్రయం అన్నారు. ఏజెన్సీలో పోడుభూముల సమస్యలు పరిష్కరిస్తామని అప్లికేషన్లు తీసుకున్నా పట్టాలు ఇవ్వలేదన్నారు. పంట నష్టపరిహారం ఎకరానికి రూ.10000 ఇస్తామని ఇప్పటికి ఇవ్వలేదన్నారు. లారీల ఖర్చులు రైతులే భరి స్తున్నారని, తరుగు పేరుతో దోపిడీ చేస్తున్నారని అన్నారు. సింగరేణిలో విచ్చలవిడిగా ప్రైవేటీకరణ జరుగుతుందని, డబ్బులు వల్ల రాజకీయాలు పతనమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు, భూపాలపల్లి ఇన్‌చార్జి రత్నం కిరణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిలు గోపగాని శంకర్రావు, బైరి రమేష్, రైతు సమన్వయ రాష్ట్ర కన్వీనర్ కంతి మోహన్ రెడ్డి, జన సమితి నాయకులు చిల్ల రాజేంద్రప్రసాద్, పిల్లి సుధాకర్, డోలి సత్యనారాయణ, నుణావత్ రవీందర్, గోపాల్ రెడ్డి ఉపాధ్యాయ జేఏసీ నాయకులు చాప బాబు దొర తదితరులు పాల్గొన్నారు. మొదట వనదేవతలను ప్రొఫెసర్ కోదండరాందర్శించుకున్నారు. ఎండోమెంట్ అధికారులు, పూజారులు డోలు వాయిద్యాలతో ఆలయ సంప్రదాయాల ప్రకారం ఘనంగా స్వాతం పలికారు. ఆ దేవతలకు ఇష్టమైన పసుపు కుంకుమ చీర సమర్పించి ప్రత్యేక మొక్కలు చెల్లించారు. ఎండోమెంట్ అధికారులు పూజారులు శాలువాలు కప్పి వనదేవతల ప్రసాదం అందించి ఘనంగా సన్మానించారు.

ఉద్యమకారులకు గుర్తింపునివ్వని ఉత్సవాలు ఎందుకు

ములుగు : ములుగు ప్రాంత ప్రజలకు ఉద్యమాల పోరాటాల చరిత్ర ఉన్నదని,ఉద్యమకారులకు ఎలాంటి గుర్తింపు ఇవ్వని ఉత్సవాలు ఎందుకు నిర్వహిస్తున్నారని తెలంగాణ ఉద్యమ నేత ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. తెలంగాణ అమరవీరుల దినోత్సవ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం గురువారం మేడారం వెళ్లి తిరిగి హైదరాబాద్ వెళుతున్న క్రమంలో ములుగులో కొద్దిసేపు ఆగి జిల్లా ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్‌ను కలిసి ములుగు ప్రాంత సమస్యలపై చర్చించారు. అనంతరం కోదండరాం మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం సమ్మక్క సారక్క వీర వనితల గా ఇక్కడ ఆదివాసులు రాయినిగూడెం రచ్చబండకు అప్పటి ఉమ్మడి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి వస్తే తెలంగాణ ఆకాంక్ష కోసం సమ్మక్క సారక్క వారసత్వంగా తరిమికొట్టిన చరిత్ర ఇక్కడ ఆదివాసులకు ఉన్నదని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇక్కడ ములుగు జిల్లా ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, అధికారులు ఉద్యమకారులను గుర్తించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు.

అనుమతుల్లేని ప్రైవేట్ ఆస్పత్రులను మూసివేయాలి : డీవైఎఫ్ఐ



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అనుమతులు లేని ప్రైవేట్ ఆస్పత్రులను మూసివేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... జిల్లా కేంద్రంలోని అనుమతులు లేకుండా ధనార్జన ధ్యేయంగా నడుస్తున్న శ్రీ వెంకటేశ్వర ప్రైవేట్ హాస్పిటల్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని, అనుమతులు లేకుండా, అనుమతులుండి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు విరుద్ధంగా నడిచే ప్రైవేటు హాస్పటల్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. ఇదేవిషయమై జిల్లా వైద్యాధికారి ధనసరి శ్రీరామ్‌ను కలిసి వినతిపత్రం అందజేశామన్నారు. ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న హాస్పిటల్ల పై విచారణ జరిపి మూసివేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి హాకీమ్, జిల్లా గర్ల్స్ కోకన్వీనర్ గడ్డం కవిత, జిల్లా ఉపాధ్యక్షురాలు పెరిక రజిత, జిల్లా నాయకులు గడప శేఖర్ , అప్సర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిదిన్నరేండ్లలో వందేండ్ల విధ్వంసం

కాంగ్రెస్ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు





నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్రంలో అన్ని అబద్ధాల ప్రచారానికే సీఎం కేసీఆర్ దశాబ్ది ఉత్సవాలు చేశారని, ఈ తొమ్మిదిన్నరేళ్ల సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రానికి వందేళ్ల విధ్వంసం జరిగిందని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు విమర్శించారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో దశాబ్ది దగా పేరుతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి స్థానిక అంబేద్కర్ సెంటర్ వరకు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీతో వెళ్లారు. డిసిసి అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి, టిపిసిసి సభ్యులు, సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అంబేద్కర్ సెంటర్‌లో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి వారు విలేకరులతో మాట్లాడారు. ప్రజల దృష్టిని మరల్చేందుకే సీఎం కేసీఆర్ దశాబ్ది ఉత్సవాలు చేశారని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ నిధులతో ఉత్సవాలు చేస్తూ బిఆర్ఎస్ పార్టీ జెండాలు పెట్టడం ఎన్నికల ప్రచారంగా ఉందన్నారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.500కోట్లు ఖర్చు చేసిందని, ఇది కేవలం బీఆర్ఎస్ ప్రచార ఆర్భాటం కోసమేనని మండిపడ్డారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. నీళ్ల, నిధులు, నియామకాల జాడెక్కడ అని ప్రశ్నించారు. ఎన్నికల్పుడు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదన్నారు. ధరణి పోర్టల్ కేవలం ధనికులకు, పెత్తందారులకు మాత్రమే ఉపయోగపడుతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్ రద్దు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని పరిష్కరించకుండా రైతు వారోత్సవాలు జరపడం సిగ్గుచేటన్నారు. బీసీలలోని అన్ని కులాలకు రూ.లక్ష రూపాయల రుణం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.5 లక్షల ఆర్థిక సహాయం ఇండ్ల నిర్మాణానికి ఇస్తామని అన్నారు.ఈ దశాబ్ది దగా నిరసనలో టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, ఎస్టీ సెల్ జిల్లా చైర్మెన్ పోరిక సమ్మయ్య నాయక్, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రెసిడెంట్ గుమ్మడి శ్రీదేవి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రెసిడెంట్ బట్టు కరుణాకర్, టౌన్ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ రూరల్ ప్రెసిడెంట్ సుంకరి రామచంద్రయ్య, టౌన్ కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, ఐఎన్‌టియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు జోగ బుచ్చయ్య, ముఖ్య నాయకులు కొమురయ్య, లింగారావు, సంతోష్, రవి, తదితరులు ఉన్నారు.

గిరిజనుల కోసం ప్రత్యేకంగా గిరి వికాస పథకం

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-రేగొండ

రైతే రాజు అనే వాదాన్ని నిజం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి గిరిజనులకు గిరివికాస్ అనే పథకాన్ని ప్రవేశపెట్టి రైతులకు సాగు నీరు అందిస్తున్నట్లు భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. గురువారం రేగొండ మండలంలోని రామన్నగూడెం తాండ గ్రామపంచాయతిలో లంబాడీ రైతులకు గిరివికసం కింద మంజూరు అయిన బోర్లను ఎమ్మెల్యే గండ్ర స్వయంగా బోరును ఆపరేట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన రైతులకు భూమి వుండి సాగుకు బోరు అవసరమైన పేద రైతులకు గిరి వికాసం పథకం కింద బోరు బావి వేయించి, మోటారు, విద్యుత్ కనెక్షన్ ఉచితంగా ఇస్తున్నామన్నారు. ఈ పథకం ద్వారా 150ఎకరాలకు సాగు నీరు అందుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. గిరివికసం పథకం కింద స్థానిక గ్రామ పంచాయతీ కి 17 బోరుబావులు మంజూరు అయినట్లు తెలిపారు. ప్రతి గిరిజన రైతు బిడ్డ ఈ గిరివికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గిరిజన తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పాటు చేసుకొని ఆరు శాతం ఉన్న రిజర్వేషన్ 10శాతం పెంచుకున్న ఘనత మనదనీ, గిరిజన లంబాడి సోదరులు రానున్న రోజుల్లో ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. బోర్లను రైతులకు వర్షాలు రాకముందే బోర్ బండ్లు తీసుకొని వచ్చి బోర్ వెయ్యాలని అధికారులను సూచించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీ రవి, ఎంపీడీవో సురేందర్‌గౌడ్, ఎంపీఓ రాంప్రసాద్‌రావు, జిల్లా కోఆప్షన్ అబ్దుల్ రహీం, స్థానిక సర్పంచులు బానోతు నాయక్, జంగేటి నరేష్, ఎంపీటీసీ శనిగరపు వెంకన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పాపిరెడ్డి, రేగొండ బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కొలేపాక బిక్షపతి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రవి, సామ్రాట్ నాయకులు అజయ్, రమణారెడ్డి, జెళ్ల ప్రభాకర్, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సీతారామ ప్రాజెక్టు నీటిని అందించాలి

అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని నీటి వనరులపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతు అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రెండు రోజుల రిలే నిరాహార దీక్షలు గురువారం మండల కేంద్రంలోని బస్ స్టాండ్ సెంటర్‌లో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు మండ రాజన్న, నంధగిరి వెంకటేశ్వర్లు అధ్యక్షన జరిగిన సభలో రైతు సంఘ నాయకులు మాట్లాడుతూ.. మండలంలో సాగునీటి వనరుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని ఎండగట్టారు. కాకతీయుల కాలంలో నిర్మించిన బయ్యారం పెద్ద చెరువు అభివృద్ధిపై స్వరాష్ట్రంలోనూ నిర్లక్ష్యమే వెంటాడుతోందన్నారు. సుమారు 15వేల ఎకరాలకు నీరందిస్తు బయ్యారం, గార్ల మండలాలకు ఆనపూర్ణగా పేరు గాంచిన బయ్యారం పెద్ద చెరువు పాలకుల నిర్లక్ష్యం వల్ల ఒక్క పంట పండని స్థితికి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. శతాబ్దాల కాలం కిందట నిర్మించిన కాల్వలకు మరమ్మతులు లేక కుశించుకు పోయి చివరి ఆయకట్టు రైతులకు సరిగా నీరందక నష్టపోతున్నారని అన్నారు. రైతుల ఆందోళనలు చేసినప్పుడల్లా మంత్రులు, అధికారపార్టీ నాయకులు హామీ లివ్వడం ఆపై పట్టించుకోకపోవడం ఆనవాయితీగా వస్తోందని విమర్శించారు. సీతారాం ప్రాజెక్ట్ నీళ్ళను రోళ్ళ పాడు నుండి కాల్వల ద్వారా బయ్యారం చెర్వుకు మళ్లించి బయ్యారం గార్ల మండలాల్లో హరిత విప్లవం తీసుకొస్తానని ముఖ్య మంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీకే అతిగతి లేకుండా పోయిందని వాపోయారు. సంబంధం లేని ఓ అధికార పార్టీ నాయకుడు నక్షా మార్చి తనకు అనుకూలంగా నీటిని తీసుకు పోతుంటే ఇక్కడి ప్రజాప్రతినిధులు అధికార పార్టీకి చెందిన వారై ఉండి కూడా చోద్యం చూస్తున్నారని విమర్శించారు. ఈ ప్రాంతానికి చెందిన నాయకురాలే మంత్రిగా ఉన్నా సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఓ నిస్వార్ధ ప్రజా నాయకుడు ఆరు దశాబ్దాల కాలం పోరాటం ఫలితం గా తులరాం ప్రాజెక్ట్ రాగా నిర్మించి చేతులు దులుపుకున్నారన్నారు. దశాబ్ద కాలం అయిన నేటికి కాల్వలు పూర్తికాని దుస్థితి నెలకొందన్నారు. బయ్యారం పెద్ద చెరువు అభివృద్ధి, కాల్వల శాశ్వత నిర్మాణం, సీతారామ ప్రాజెక్ట్ నీటిని బయ్యారం చెర్వుకు మళ్ళించడం, తులారం ప్రాజెక్ట్ కాల్వల నిర్మాణం ఈ ప్రాంత ప్రజల జీవితాలతో ముడిపడి ఉన్నాయని తెలిపారు. వీటి కోసం చావో రేవో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, అందుకే పోరుబాట పట్టామని తెలిపారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం ఆగదని ఎంతటి కఠిన పరిస్థితుల్ని ఎదుర్కోవడానికైనా సిద్ధంగా ఉన్నామని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌని ఐలయ్య, జగ్గన్న, కంబాల ముసలయ్య, సారిక శ్రీను, నంబూరి మధులు మాట్లాడగా, కాంగ్రెస్ నియోజక వర్గ నాయకులు రామచంద్ర నాయక్ సంఘీభావం తెలిపారు.

కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలి

వచ్చే ఎన్నికల్లో బీజేపీదే విజయం ఖాయం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

నిధులు, నీళ్లు, నియమాకాలు పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజల పాలిట శాపంగా మారిన కేసీఆర్ పాలనలో ప్రజలు విసిగి పోయారని, ఇక బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. గురువారం రాత్రి భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని హనుమాన్ దేవాలయం పక్కన ఐటిఐ కళాశాల మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు జిల్లా అధ్యక్షుడు కన్నం యుగదీశ్వర్ అధ్యక్షత వహించగా నియోజకవర్గ ఇన్చార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందన్నారు. తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కేసీఆర్ కుటుంబ పాలనకు తెలంగాణ ఆర్థిక వ్యవస్థ చితికిపోయిందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా మోడీ 3 కోట్ల ఇండ్లు నిర్మిస్తే, తెలంగాణ ప్రభుత్వం మాత్రం డబుల్ బెడ్ రూమ్లు ప్రజలకు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. 12 కోట్ల మందికి గ్యాస్ కనెక్షన్లు, 80 కోట్ల మందికి రేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. సింగరేణి ప్రైవేట్ పరం చేస్తామని అబద్ధపు ప్రచారాలు చేస్తున్న ముఖ్యమంత్రి రాష్ట్రం వాటా 51 ఉంటే 49 వాటా ఉన్న కేంద్రం ప్రైవేట్ పరం ఎలా చేస్తుందని ప్రశ్నించారు కేంద్ర ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించి ప్రైవేటు పరం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సింగరేణిని అప్పుల పాలు చేస్తున్నారని బిజెపి అధికారంలోకి రాగానే బకాయిలు కక్కిస్తామన్నారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ, డబుల్ బెడ్ రూమ్, ఇతర పథకాలలో కమీషన్ల కోసం కేసీఆర్ పని చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటున్నట్లు టిఆర్ఎస్ బిజెపి ఒకటి కాదని, కాంగ్రెస్ ప్రజా సమస్యలను పట్టించుకోలేదని అన్నారు. అది బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు ఒకటేనని విమర్శించారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తోపాటు 12 మంది ఎమ్మెల్యేలు కేసీఆర్ పార్టీలో చేరారని గుర్తు చేశారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి మాట్లాడుతూ రైతు ద్రోహి కేసీఆర్‌కు గుణపాఠం తప్పదన్నారు. దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనం వృధా చేస్తున్నారని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడితే ధర్నాలు ఉండవన్న ముఖ్యమంత్రి నేడు ప్రతి రంగంలో ఉద్యోగులు ధర్నాలు చేపట్టలేదా అని ప్రశ్నించారు. లక్ష 80 వేల కోట్ల సబ్సిడీ ఎరువులు కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఉచితంగా యూరియా పంపిణీ చేస్తానన్న ముఖ్యమంత్రి ఎందుకు చేయలేదని, ఓటు అడిగే హక్కు లేదన్నారు. ఒకప్పుడు ఎస్సీ బీసీ కార్పొరేషన్ ద్వారా నిరుపేదలు లబ్ధి పొందే వారిని ఇప్పుడు దళిత బంధు బీసీ బంధు గిరిజన బంధు అంటూ సబ్బండ వర్గాలను మభ్యపెడుతూ కాలం గడుపుతున్నారన్నారు. దళిత బంధు పథకంలో కమిషన్లు తీసుకుంటున్న ఎమ్మెల్యేలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. భూపాలపల్లి, బెల్లంపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్, ఎమ్మెల్యేలు మహిళలను వేధిస్తుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి రాష్ట్ర నాయకులు ఏనుగు రాకేష్‌రెడ్డి, వెన్నంపల్లి పాపయ్య ఉదయ ప్రతాప్, చాడ రఘునాథరెడ్డి, బట్టు రవి, చంద్రుపట్ల సునీల్‌రెడ్డి, చాడ రఘునాథరెడ్డి, నాగపురి రాజమౌళిగౌడ్, లింగంపల్లి ప్రసాద్‌రావు, దోశెట్టి గోపాల్, జిల్లా నాయకులు ఎరుకల గణపతి, నిశిధర్ రెడ్డి, అశోక్ రెడ్డి, రవీందర్, రాజేందర్, జయపాల్‌రెడ్డి, మండల నాయకులు మధుసూదన్ రెడ్డి, సుధాకర్ కుమార్, బి రవీందర్, రామ్‌రెడ్డి, శ్యామ్, ఓదేలు, రామకృష్ణ, మహిళా నాయకురాలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల్లో ప్రథమ స్థానంలో లక్ష్మీపురం



నవతెలంగాణ-గోవిందరావుపేట

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పసర పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ సెమి ఫైనల్స్ ఫైనల్స్ గురువారం గోవిందరావుపేట ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఇందులో లక్ష్మీపురం, ఇప్పలగడ్డ టీమ్ లు ఫైనల్ చేరుకోగా లక్ష్మీపురం టీం విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ఇప్పలగడ్డ టీం రెండవ స్థానంలో నిలిచింది. కాగా గెలిచిన టీంలకు ప్రథమ బహుమతిగా రూ.5000 , ద్వితీయ బహుమతిగా రూ.3000 అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, ఎస్సై సిహెచ్ కరుణాకర్ రావు, ఉప సర్పంచ్ అల్లంనేని హనుమంతరావు, చింత క్రాంతి, పిఈ టి ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్.. విడుదల

నవ తెలంగాణ-గోవిందరావుపేట

శాంతిభద్రతల సమస్య కారణంగా పలువురు కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్ బెయిల్ పై విడుదల చేసినట్లు పసర ఎస్సై సిహెచ్ కర్ణాకర్ రావు తెలిపారు. గురువారం మండలంలోని పసర పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సిహెచ్ కరుణాకర్‌రావు మాట్లాడుతూ శాంతిభద్రతల సమస్య కారణంగా ముందస్తు సమాచారంతో మండల కాంగ్రెస్ నాయకులు ఉపసర్పంచ్ బద్దం లింగారెడ్డి, కొల్లు శ్రీనివాసరెడ్డి, చింత క్రాంతి, రణదీప్, శ్రీనివాస్ తదితరులను అదుపులోకి తీసుకొని సాయంత్రం స్టేషన్ బెయిల్ పై విడుదల చేసినట్లు తెలిపారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు



వ్యవసాయ అధికారిని ఎం కళ్యాణి

నవతెలంగాణ-వెంకటాపూర్

పత్తి మిరప వ్యవసాయానికి సంబంధించిన ఏ విత్తనాలైనా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని వెంకటాపూర్ వ్యవ సాయ అధికారిని కళ్యాణి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను ఆమె అకస్మిక తనిఖీ చేశారు. ఫర్టిలైజర్ దుకాణాల్లోని రోజువారి పట్టిక, ఎరువుల పురుగుల మందు విత్తన బస్తాలను విక్రయ రసీదుతో పాటు పురుగుల మందు డబ్బాలను పరిశీలించారు. అధిక ధరలకు అమ్మినట్లయితే చర్యలు తీసుకుంటామని దుకాణ యజమానులకు హెచ్చరికలు జారీ చేశారు. మండలంలోని ప్రతి రైతు ఎరువులు విత్తనాలు కొనుగోలు చేస్తే తప్పకుండా విక్రయ రసీదు తీసుకోవాలని కోరారు.

నాసిరకం విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



వతెలంగాణ -మహాముత్తారం

ప్రభుత్వ అనుమతి లేని విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై దాసరి సుధాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో విత్తన డీలర్లతో సమావేశం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలను అమ్మాలని, రైతులకు ఎంఆర్పి ధరలకే అమ్మాలని, బిల్ రిసిప్ట్ ఇవ్వాలని ఆదేశించారు. గ్రామాల్లో తిరుగుతూ, లైసెన్స్ లేకుండా విత్తనాలు అమ్మే వారి సమాచారం ఇస్తే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దాసరి సుధాకర్, ఏవో కలువల సతీష్, వివిధ గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.



కేటికే ఓసి-త్రీలో స్వచ్ఛత్ పక్వాడ దినోత్సవం

నవతెలంగాణ-గణపురం

కేటికే ఓసి త్రీ ప్రాజెక్టు లో గురువారం ప్రాజెక్టు అధికారి పి రాజశేఖర్ ఆధ్వర్యంలో స్వచ్ఛత్ పక్వాడా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ముఖ్య అతిథిగా ప్రాజెక్ట్ అధికారి రాజశేఖర్ హాజరై మాట్లాడారు. 2014 అక్టోబర్‌లో ఈ కార్యక్రమాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ మొదలు పెట్టారన్నారు. అప్పటి నుండి ఈ కార్యక్రమానికి విశేషాదరణ వచ్చిందన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. అనంతరం గని ఉపరితల పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ భానుప్రసద్, సంక్షేమ అధికారి శ్రీ సాయి కృష్ణ, రక్షణ అధికారి కుమారస్వామి, ఇతర అధికారులు, గుర్తింపు సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



'నవోదయ'లో సిద్ధార్థ స్కూల్‌కు తిరుగులేదు

నవతెలంగాణ-గోవిందరావుపేట

నవోదయ పాఠశాల సీట్ల సాధనలో సిద్ధార్థ పాఠశాలకు తిరుగు లేదని రుజువు చేశారు. గురువారం మండలంలోని పసర గ్రామంలో సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో 12 మంది విద్యార్థులు నవోదయకు ఎంపిక కావడం పట్ల సర్వత్ర హర్షం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రామ కిషోర్ మాట్లాడుతూ పాఠశాల నుండి 12 మంది విద్యార్థులు నవోదయకు శిక్షణ పొందగా పూర్తిస్థాయిలో 12 మంది నవోదయ సీట్లను సంపాదించారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. భవిష్యత్‌లో మరెన్నో విజయాలను సొంతం చేసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆకాంక్షించారు.



రాపల్లికోటలో పోలీసుల కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం రాపల్లికోట గ్రామంలో గురువారం ఉదయం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. మావోయిస్టులు సమాచారం మేరకు గ్రామంలో సోదాలు చేసి ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడారు. అభివద్ధి నిరోధకులైన మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గ్రామంలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గ్రామంలో మత్తు పదార్థాలైన గంజాయి, గుట్కా, సారా వంటివి విక్రయించ వద్దని, ఒకవేళ ఎవరైనా నిబంధనలు అతిక్రమించి విక్రయాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహదేవ్‌పూర్ పోలీస్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

నవతెలంగాణ-పలిమెల

మండలం లోని పంకెన గ్రామంలో గుడుంబా స్థావరాలపై గురువారం పోలీసులు దాడి చేశారు. 800 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 10 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ... నిందితుల పై కేసు నమోదు చేసి గుడుంబా తయారు చేసేవారిపై కటిన చర్యలు తీసుకుంటామన్నారు. కానిస్టేబుల్ సమ్మయ్య స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



చెల్పూర్ జెడ్పీహెచ్ఎస్‌లో డిజిటల్ క్లాసులు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చేల్పూర్ గ్రామంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో గురువారం నుండి డిజిటల్ క్లాసులు ప్రారంభించినట్లు ప్రధానోపాధ్యాయుడు జమ్మూ నాయక్ తెలిపారు. ప్రభుత్వం పాఠశాలలకు నూతన పద్ధతి ద్వారా క్లాసులు చెప్పేందుకు మానిటర్ టీవీ దానికి కావాలసిన మెటీరియల్ పంపిణీ చేసిందన్నారు. ఈ క్రమంలో విద్యార్థులకు డిజిటల్ ద్వారా క్లాసులు ప్రారంభించినట్లు తెలిపారు. దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రేమ్ నగర్‌లో ఉచిత మెడికల్ క్యాంప్

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలం లోని ప్రేమ్‌నగర్ గ్రామంలో స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ సందీప్ ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. గురువారం గ్రామంలో కొందరికి జ్వరాలు వస్తున్నాయని సమాచారం తెలుసుకుని గ్రామం లోని 25 మందికి మలేరియా, 22 మందికి రక్త పరీక్షలు చేశారు. మొత్తం 60 మందికి ఓపీ చూసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఎపిడమిక్ టీమ్ సభ్యులు పరమేష్, సతీష్,హెల్త్ అసిస్టెంట్ రవీందర్, ల్యాబ్ టెక్నీషియన్ సాగర్, ఏఎన్ఎం సులోచన,ఆశ వర్కర్ సుజాత పాల్గొన్నారు.

అమరుల ఆశయ సాధన దిశగా కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

అమరుల త్యాగాలు మరువలేనివి..

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు చివరి రోజులో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అమరుల స్థూపం వద్ద నిర్వహించిన అమరుల సంస్మరణ దినోత్సవం లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి , కలెక్టర్ పాల్గొని అమరవీరుల స్థూపం కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో అమరులను స్మరించుకుంటూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ... ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలలో సాధించిన ప్రగతిని వివరిస్తూ గత 20 రోజులుగా జిల్లాలోని ప్రతి గ్రామంలో మున్సిపాలిటీలో వివిధ శాఖల ద్వారా దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించామన్నారు. అమరవీరులను శాశ్వతంగా స్మరించుకునేలా సీఎం కేసీఆర్ హైదరాబాద్‌లో అమరవీరుల స్మారక భవనాన్ని అద్భుతంగా నిర్మించారని అన్నారు. అద్భుత పర్యాటక కేంద్రంగా అమరవీరుల స్మారక చిహ్నం నిలిచిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ... అమరుల త్యాగాలు మరువలేనివి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అమరులు త్యాగఫలం, అనేక మంది ఉద్యమకారులు చేసిన త్యాగాల ఫలితంగా ఏర్పడిందని గుర్తు చేశారు. వారి ఆశయ సాధనకు ఐకమత్యంతో కృషి చేయాలని తెలిపారు. అదనపు కలెక్టర్ దివాకర, భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి సిద్దు, జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



అమరుల ఆశయాలకు ప్రతిరూపమే తెలంగాణ : జెడ్పీ చైర్మెన్ పుట్ట మధుకర్

నవతెలంగాణ- మహాదేవపూర్

అమరుల ఆశయాలకు ప్రతిరూపమే నేటి తెలంగాణ అని పెద్దపల్లి జెడ్పీ చైర్మెన్ పుట్ట మధుకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద సర్పంచ్ శ్రీపతిబాపు అధ్యక్షతన అమరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని అమరులకు నివాళులర్పించారు. అమరుల ఆశయ సాధన కర్తవ్యంగా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. 10 సంవత్సరాల క్రితం మంథని నియోజకవర్గంలో పరిస్థితులు ఎలా ఉండేవి, తెలంగాణ సాధించక ప్రజల ఆకాంక్షలు ఎలా ఫలించాయో చర్చ జరుగాలని అన్నారు. నాడు మహాదేవపూర్ బస్టాండ్- నేడు బస్టాండ్‌తో పోలిస్తే అభివృద్ధి అంటే కనబడుతుందన్నారు. తెలంగాణ వస్తే ఏం వస్తది అన్నోళ్లే, ఆలోచించేలా మంథని నియోజకవర్గాన్ని నాలుగు సంవత్సరాలలో ఎమ్మెల్యేగా పుట్ట మధు అభివృద్ధి చేసి చూపించాడని



సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్, కాటారం మార్కెట్ కమిటీ చైర్మెన్ పెండ్యాల మమత, ఎంపీపీ బి రాణిబాయి,వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ రమాదేవి,భారాస మండల యూత్ అధ్యక్షులు ఆలీం ఖాన్,మహిళా మంథని నియోజకవర్గ అధ్యక్షులు కేదారి గీత, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు భూపెల్లి రాజు,మహిళా మండల అధ్యక్షులు ఓడేటి స్వప్న, కాళేశ్వరం దేవస్థాన డైరెక్టర్లు కుంభం పద్మ,కలికోట దేవేందర్,జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, పాతర్ల మండల ప్రధాన కార్యదర్శి కిరణ్,సీనియర్ మండల నాయకులు బాపురావు, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ రాణిబాయిరావు ఆధ్వర్యంలో...

నవతెలంగాణ-మహదేవపూర్

అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని ఎంపీపీ రాణిబాయిరావు ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీవో రవీంద్రనాథ్, కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు. సహకార బ్యాంకు చైర్మన్ సల్లా తిరుపతిరెడ్డి, ఎంపీఓ ప్రసాద్ , కార్యాలయ పర్యవేక్షకులు శ్రీధర్ బాబు, ఉపాధి హామీ ఎపిఓ రమేష్, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, అరుణ్ కుమార్, అకౌంటెంట్ శ్రీనివాస్, అన్నయ్య, పలిమెల జూనియర్ అసిస్టెంట్ మంతెన ఎల్లయ్య, అకౌంటెంట్ షారుఖ్ ఖాన్, నాయకులు బన్సోడ రామారావు, తదితరులు పాల్గొన్నారు.



అమరవీరులకు ఘన నివాళి

నవతెలంగాణ-గణపురం

దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో అమరులైన అమరవీరులకు గురువారం శ్రద్ధాంజలి ఘటించారు తెలంగాణ తల్లి, తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి, తెలంగాణ ఉద్య మంలో అమరులైన అమరవీరులకు మౌనం పాటిం చి శ్రద్ధాంజలి ఘటించారు. సర్పంచ్ నారగాని దేవేందర్‌గౌడ్ ,ఉప సర్పంచ్ పోతర్ల అశోక్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి ఉమ్మళ్ళ విజేందర్, బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ గుర్రం తిరుపతి గౌడ్, బిల్ కలెక్టర్ సుధాకర్ , అంగన్వాడి టీచర్లు, ఆశాలు పాల్గొన్నారు.



మల్హర్‌రావు : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మండలంలోని 15 గ్రామాల్లో అమరవీరుల స్మరణ దినోత్సవం పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరికీ అమరుల త్యాగం గురించి వివరించి వారికి వారి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, ఆయా పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

పలిమెల : మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ అమరవీరుల స్మారక సభ నిర్వహించడం జరిగింది. వారి ఆత్మ శాంతి కోసం ఘనంగా నివాళులు అర్పించారు. ఎంపీపీ కుర్సం బుచ్చక్క, ఎంపిటిసి దండేరా కల్యాణి, ఎంపిడివో ప్రకాష్ రెడ్డి, సర్పంచ్ జవ్వాజి పుష్పలత, ఏపీవో, ఈసీ టెక్నికల్ అసిస్టెంట్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్ళపల్లి : తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో అమరులైన వారి త్యాగాలను స్మరిస్తూ మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యా సంస్థలలో అధికారులు, ఉపాధ్యాయులు గురువారం అమరులకు ఘన నివాళులు అర్పించారు. ఎంపీపీ సుజాత సంజీవరెడ్డి, జడ్పిటిసి సదయ్య, స్థానిక సర్పంచ్ ధర్మారావు, ఎంపిటిసి వనిత పున్నం చందర్ రావ్,ఉప సర్పంచ్ సరోజన బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారం : మహాముత్తారం మండలం ములుగుపల్లి గ్రామ పంచాయతీలో గురువారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరవీరుల సంస్మరణ సభతో ఉత్సవ కార్యక్రమాలు సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ అధ్వర్యంలో ముగిసాయి. వార్డు సభ్యులు, ఆంగన్వా డి టీచర్లు, ఏఎన్ఎం, ఆశాలు, వీఓ అధ్యక్షులు, రైతు బంధు అధ్యక్షులు, గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మి,ఎస్ ఎం సి చైర్మెం, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

చిట్యాల : తెలంగాణ కోసం అమరులైన అమరవీరుల త్యాగాలు మరువలేనివని ఎంపీపీ దాబు వినోద వీరారెడ్డి అన్నారు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా చిట్యాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి అధ్యక్షతన అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీడీవో రామయ్య, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు జంబుల తిరుపతి కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రాజ్ మహమ్మద్ మండల ఎంపీటీసీలు పద్మా నరేందర్ చీరాల సౌభాగ్యం, పీచర సుశీల వనమ్మ సుజాత, రాజు నాయక్, విజయలక్ష్మి, సంజీవ్ సూపర్డెంట్ హుస్సేన్, ఎంపీఓ రామకష్ణ, ఏపీవో అలీమ్, సర్పంచులు పాల్గొన్నారు.

అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం

జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య

నవతెలంగాణ- ములుగు





అమరుల త్యాగఫలంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణ లో నిర్వహించిన అమరుల సంస్మరణ దినోత్సవంలో జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, ఎస్పి గౌస్ ఆలం, జిల్లా అదనపు కలెక్టర్‌లు ఇలా త్రిపాటి, వైవి గణేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందనాయక్ తో కలిసి కలెక్టర్ పాల్గొని అమరవీరుల స్థూపంకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య మాట్లాడుతూ... అమరుల త్యాగంతో ఏర్పడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దామని అన్నారు. 20 రోజులుగా వివిధ శాఖల నుంచి అందుతున్న సంక్షేమ పథకాలు అభివద్ధి కార్యక్రమాలను, వచ్చిన మార్పులను వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక జిల్లాలో పర్యాటక ప్రాంతంగా రామప్ప, లక్నవరం, మేడారం, మల్లూరు లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రాంతాలను అభివద్ధి చేసుకుంటున్నాం అన్నారు. జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా వ్యవసాయం సాగుకు పంట పొలాలకు నీరు అందించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడుట కోసం ఉద్యమంలో అసువులు బాసిన రాజ్ కుమార్ తండ్రి మాట్లాడుతూ తన కుమారుడు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం ఆత్మ బలిదానం చేసుకున్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున తన కుటుంబ సభ్యుల్లో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం, 10 లక్షల రూపాయలు నగదుగా రాష్ట్ర ప్రభుత్వం అందించిందన్నారు. వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన అమరుడైన మల్లె బోయిన రాజకుమార్ తల్లిదండ్రులను సాంబయ్య, వినోద, అదేవిధంగా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మడి పోజు భవాని తల్లి రమ ను అమరుల కుటుంబాలను శాలువా పూ లమాలతో సత్కరించారు. జిల్లా వైద్యాధికారి అప్పయ్య, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి, ప్రకాష్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి, తుల రవి, జిల్లా మార్కెట్ అధికారి,సుచరిత, సివిల్ సప్లై అధికారి అరవింద్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డిసిఓ, సర్దార్ సింగ్, వెటర్నిటీ అధికారి విజయ్ భాస్కర్, జిల్లా కోశాధికారి జర్సన్ , జిల్లా పంచాయతీ అధికారివెంకయ్య, జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారి, ఇప్పి ప్రేమలత, జిల్లా విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వరరావు, జిల్లా పరిశ్రమ అధికారి శ్రీనివాస్, డిపిఆర్ఓ రఫిక్, ఏఓ విజయ భాస్కర్, తాహా సిల్దార్ సత్యనారాయణ స్వామి పాల్గొన్నారు.

అమరుల కుటుంబాలకు ప్రభుత్వం అండ

ఇన్‌చార్జి జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి

అమరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని వారి త్యాగాలు ప్రజల గుండెల్లో పదిలంగా ఉంటాయని ఇన్చార్జి జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. గురువారం అమరుల సంస్మరణ దినం సందర్భంగా జెడ్పి కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి అమర జ్యోతి వెలిగించి, అమరులకు నివాళులర్పించారు. అనంతరం అమరుల సంస్మరణ తీర్మానాన్ని జడ్పిటిసి సకినాల భవాని ప్రవేశపెట్టగా జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ తుమ్మల హరిబాబు బలపరచగ సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమరుల కుటుంబ సభ్యుల్లో కొందరికి చదువు, వయసు వంటి నిబంధనల్లో అనేక సడలింపులు ఇచ్చి ఉద్యోగాలను కల్పించిందన్నారు. జడ్పిటిసిలు సకినాల భవాని, గై రుద్రమదేవి, తుమ్మల హరిబాబు, పాయం రమణ,కరం చందు గాంధీ, కో ఆప్షన్ సభ్యులు వలియాబి, రియాజ్మీర్జా ,ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవిందనాయక్, జడ్పీ సీఈవో ప్రసూనా రాణి, డిప్యూటీ సీఈఓ రమాదేవి, డిఎంహెచ్వో అప్పయ్య, ఈఈ పిఆర్ దిలీప్, విద్యా శాఖ బద్దం సుదర్శన్ రెడ్డి, డిడబ్ల్యుఓ ప్రేమలత,డిపిఓ వెంకయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, విద్యుత్ శాఖా డీఈఈ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అమరులను స్మరించుకోవడం బాధ్యత

అమరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అనిసమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి తెలిపారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ అమరుల సంస్మరణ దినోత్సవం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు సాంబయ్య, రాజు, కార్యాలయ సిబ్బంది కిరణ్, రవీందర్, రమేష్, నరేష్, తిరుపతి, మల్లికార్జున్, డిసిఇబి సహాయ కార్యదర్శి విక్రమ్, ఉపాధ్యాయులు సర్వర్ అహ్మద్ పాల్గొన్నారు.

ఏటూరునాగారం ఐటిడిఏ : తెలంగాణ అమరవీరుల త్యాగఫలమే ఈనాటి తెలంగాణ అని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. గురువారం తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సంద్భంగా ఐటీడీఏ కార్యాలయం ఆవరణలోని కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అమరవీరుల ఆశయాలను కొనసాగించాలన్నారు. ఏపీఓ(జనరల్) వసంతరావు, డీడీ పోచం, ఏఓ దామోదరస్వామి, ఎస్ఓ రాజ్‌కుమార్, పీహెచ్ఓ రమణ, పీఏఓ భారతి, ఏఏఓ సంతోష్, జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి, మేనేజర్లు శ్రీనివాస్, నర్సింగ్, డీఎస్ఓ లాల్, జేడీఎం కొండల్‌రావు పాల్గొన్నారు.



పేద ప్రజలకు నష్టపరిహారమిచ్చి స్థలం ఇవ్వాలి

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు

ఆర్డీవో కార్యాలయం ముందు బాధితులతో నిరసన

నవతెలంగాణ-భూపాలపల్లి

గణపురం మండలం నగరంపల్లి గ్రామ పేద ప్రజలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలకు నష్టపరిహారం ఇచ్చి, స్థలం ఇవ్వాలని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జీ గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. గురువారం భూపాలపల్లి ఆర్డీవో కార్యాలయం ముందు నగరంపల్లి భూ లబ్దిదారులతో కలిసి నిరసన ప్రదర్శన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..1995లో అప్పటి ప్రభుత్వం గణపురం మండలం నగరంపల్లి గ్రామానికి చెందిన ఇళ్లు లేని సుమారు 100 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి రెండు గుంటల చొప్పున 5 ఎకరాలు ఇచ్చారని గుర్తు చేశారు. ఈ భూమి మొత్తం కూడా ఓసీ – త్రీ భూసేకరణలో ఉన్నదని, ఈ వంద మంది లబ్దిదారులకు గజాల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని గణపురం ఎమ్మార్వో కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా చైర్మెన్ పోరిక సమ్మయ్య నాయక్, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రెసిడెంట్ గుమ్మడి శ్రీదేవి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రెసిడెంట్ బట్టు కరుణాకర్, టౌన్ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ రూరల్ ప్రెసిడెంట్ సుంకరి రామచంద్రయ్య, టౌన్ కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు జోగ బుచ్చయ్య, ముఖ్య నాయకులు బుర్ర కొమురయ్య, పోలినేని లింగారావు, తోట సంతోష్, గురుజాల రవి, ఉడుత మహేందర్, రూరల్ యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ తోట రంజిత్, బీర్తి పథ్వీ, కేతిరి సుభాష్, కిషోర్ రెడ్డికాంగ్రెస్ నాయకులతో పాటు నగరం పల్లె బాధితులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వేముల శ్రీకాంత్

కలెక్టర్ కార్యాలయం మహేష్ బాబుకు వినతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



విద్యార్థులపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే విద్యారంగ సమస్యల పరిష్కరించాలని, పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని, నిరుద్యోగులందరికీ నిరుద్యోగ భృతి వెంటనే ఇవ్వాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వేముల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. గురువారం ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం మహేష్ బాబుకు వినతి పత్రం అందజేసి శ్రీకాంత్ మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాల పేరిట రాష్ట్ర ప్రభుత్వం లక్షల రూపాయలు ప్రజాధనం వృధా చేస్తూ , ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయడం లేదని విమర్శించారు. కేజీ టు పీజీ హామీ నెలలు గడుస్తున్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ తదితర మౌలిక వసతులను కల్పించలేకపోయారని అన్నారు. జీవో 1కి విరుద్ధంగా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు విద్యార్థుల నుంచి అక్రమ ఫీజులు వసూలు చేస్తున్నారని, విద్య హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. గుర్తింపు లేని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతి, వెంకటేష్ ,ప్రేమ్ కుమార్, స్వరూప, సాయి చందన, తదితరులు పాల్గొన్నారు.

జీవనభృతి కల్పించాలి : వికలాంగులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

వికలాంగులకు రూ.6వేలు జీవన భృతి కల్పించాలని మండల తహశీల్దార్ శ్రీనివాస్‌కు గురువారం మండల తహశీల్దార్ కార్యాలయంలో వికలాంగులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు మాచర్ల వంశీకృష్ణ గౌడ్, మండల అధ్యక్షుడు కన్నవేని లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నరేష్ మాట్లాడారు వికలాంగులకు వికలాంగుల పెన్షన్ రూ.6వేలు పెంచాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు వికలాంగుల బంధు, అంత్యోదయ కార్డ్, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, మూడు ఎకరాల భూమి తదితర డిమాండ్లను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు, వృద్ధులు, వితంతువులు పాల్గొన్నారు.

30న 'మేమెంతో మాకంత' సభ

నవతెలంగాణ-గణపురం

జూన్ 30 న హైదరాబాదులో జరిగే జనాభా ప్రకారం మేమెంతో మాకంత సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి మేకల ఓంకార్ , భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ శీలపాక హరీష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీల హక్కుల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశాన్ని ప్రతి ఒక్క మాదిగ బిడ్డలు విజయవంతం చేయాలన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ టీఎస్ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఈర్ల చిన్నా మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల సతీష్ మండల ప్రధాన కార్యదర్శి ఇంజపెల్లి శంకర్, జీడీ రాజు కుమార్, జీడీ సునీల్ మాదిగ, జీడీ రాజేందర్ కార్యదర్శి, కార్యవర్గ సభ్యులుగా రేణుకుంట్ల హర్ష వర్ధన్, ఎడ్ల నాగరాజ్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీల అకౌంట్‌లో జమైన వేతనం ఇప్పించాలి : గ్రామస్తులు

నవతెలంగాణ -మహాముత్తారం

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కూలీల అకౌంట్‌లో జమ అయిన వేతనం ఇప్పించాలని అధికారులను గ్రామస్తులు కోరారు. గురువారం మండలంలోని పెగడపల్లి, ప్రేమ్ నగర్, ఆంజనేయపల్లి గ్రామస్తులు ఏప్రిల్ 2023 ఈజీఎస్ పనులు చేయగా వారికి వేతనం కేంద్ర ప్రభుత్వం పోస్టల్ అకౌంట్‌లో జమ చేసింది. బోర్ల గూడెంలో బ్రాంచ్ బిఓ ఆఫీసర్ ప్రమోషన్‌తో 2 నెలల క్రితం హైదరాబాద్‌కు వెళ్ళగా అప్పటినుండి కూలీలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయమై పెద్దపల్లి డివిజన్ మంథని ఇంచార్జ్ ఐపీఓ అజర్‌ని సంప్రదించగా వచ్చే సోమవారం నుండి కొత్తవారికి బాధ్యతలు అప్పజెప్పి కూలీలకు వేతనం చెల్లిస్తామని చెప్పినట్టు తెలిపారు.

ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ బోనాలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని రాపల్లికోట ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం పెద్దమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం పెద్దలు చంద్రయ్య, కుల పెద్దమనిషి వేల్పుల సమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి బొగ్గుల తిరుపతి చల్ల శంకర్, అట్టెం రాజు, బొగ్గుల రామయ్య, చల్ల సమ్మయ్య, బల్ల పెద్ద పోచయ్య, బల్ల చిన్నపోశయ్య, వేల్పుల సురేష్, బొగ్గుల రమ, ముదిరాజ్ సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు సీపీ రంగనాథ్ ఘన నివాళి



నవతెలంగాణ-వరంగల్

అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించు కొని వరంగల్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో గురువారం పోలీస్ అధికారులు, సిబ్బంది తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించ్చారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనరేట్ కార్యాలయం భవన ప్రాంగాణములో ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుల చిత్రపటం ఎదుట వరంగల్ ఏవి.రంగనాథ్ పుష్పాలు ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం అధికారులు, సిబ్బంది రెండు నిముషాలు మౌనం పాటించి తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.అమరవీరులకు నివాళులు అర్పించిన వారిలో డీసీపీ లు మురళీధర్, కరుణాకర్, అబ్దుల్ బారి, అదనపు డీసీపీలు సంజీవ్, సురేష్ కుమార్, ఏసీపీలు నాగయ్య, సురేంద్ర, తిరుమల్, శ్రీనివాస్, ఆర్ ఐ లు నగేష్, భాస్కర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి



నవతెలంగాణ-నల్లబెల్లి

ద్విచక్ర వాహనం అదుపుతప్పి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రంలోని రెడ్‌మిక్స్‌లో సూపర్వైజర్‌గా పనిచేస్తున్న దుగ్గొండి మండలం చంద్రయ్యపల్లె గ్రామానికి చెందిన పాండవుల అనిల్ (22) అధిక స్పీడుతో వస్తుండగా మూలమలుపు మద్దెలవాగు బ్రిడ్జి పైనుండి వాగులో వాహనంతో సహా పడిపోయి తీవ్ర గాయాలపాలైన అనిల్‌ను స్థానికులు గమనించి వెంటనే నర్సంపేట ఏరియా ఆసుపత్రి తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగాఉండడంతో అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం ఎంజిఎంకు తీసుకువెళ్తున్న క్రమంలో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాబోయే ఎన్నికలలో రాజకీయ లబ్ధి పొందడానికి దశాబ్దిఉత్సవాల పేరుతో రూ. 120 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి రైస్ మిల్లర్లు చేస్తున్న దోపిడీని అరికట్టలేకపోయారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉత్సవాల పేరుతో ప్రచార ఆర్భాటాలు మానుకొని, నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోనాయకులు ఎండి.వలీహైదర్, రఫీ,చిందం రవి, మామిడిపల్లి సాంబయ్య, మారేపల్లి రవీందర్, మిట్టపల్లి సతీష్, బిక్షపతి, రాజ్కుమార్, శ్రీనివాస్, కట్టయ్య, నాగరాజు, రాజేందర్, శంకర్, కుమారస్వామి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ సమస్యపై నిరంతరం పోరాటం

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి



నవతెలంగాణ-హసన్‌పర్తి

నిరుద్యోగ సమస్యపై నిరంతర పోరాటం తప్పదని భారత ప్రజా తంత్ర యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి అన్నారు. మండలంలోని చింతగట్టు చేపల కేంద్రం వద్ద ఆయన డీవైఎఫ్ఐ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిరుద్యోగ యువతకు పాలకులు ఉద్యోగులచ్చేంత వరకు డివైఎఫ్ఐ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని అ న్నారు. జాతీయ ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరుల ఆశయ స్ఫూర్తిని కొనసాగించడం కోసం 1980లో ఏర్పడ్డ డివైఎఫ్ఐ నాటి నుంచి నేటి వరకు దేశం లో నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. అన్యాయం, అవినీతి, అక్రమాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తుందన్నారు. యువతను చైతన్యవంతం చేసేందుకోసం నిరంతరం పాటు పడుతుందన్నారు. అసమానతలు లేని వ్యవస్థ కొసం నవ సమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన హామీ లను విస్మరిస్తున్నారని, ఉద్యోగాలు ఇస్తామని మోసం చేస్తున్నాయని, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, జిల్లా సహాయ కార్యదర్శి ఒర్సు చిరంజీవి, యంగ్ ఉమెన్స్ కో కన్వీనర్ మౌనిక, హసన్‌పర్తి మండల అధ్యక్షుడు కుర్ర హర్ష, ఏరియా కార్యదర్శి లోకి రమేష్, సుస్మిత, హరికృష్ణ, చందు, రమణారెడ్డి, శివ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు ట్యాబ్‌ల పంపిణీ

నవతెలంగాణ-ఐనవోలు

జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో గురువారం ఐనవోలు మండలంలోని 20 పాఠశాలలకు ట్యాబ్‌లు పంపిణీ చేయడం జరిగింది. ప్రాథమిక పాఠశాల ఉడుత గూడెంకు పాఠశాల విద్యాశాఖ ద్వారా ట్యాబ్ పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు చుంచుకాల లింగారావు తెలిపారు.

తహశీల్దార్‌పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని వరికోల్‌కు చెందిన బత్తుల కుమారస్వామి, రఘుపతిలు నడికూడ తహశీల్దార్ మహేందర్‌పై పరకాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అక్రమంగా వారికి తెలియకుండా వారసత్వంగా కుమారులకు రావలసిన వ్యవసాయ భూమి 1.20 ఎకరాలను వారి చెల్లికి పట్టా చేశారని ఆరోపించారు. మండల కేంద్రంలో గురువారం పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నడికూడ తహశీల్దార్ పై చర్యలు తీ సుకోవాలని కోరారు. ఈ విషయంపై పరకాల పోలీస్‌స్టేషన్లో నడికూడ తహశీ ల్దార్‌పై చర్యల కోసం ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి అక్రమ పట్టా చేసిన నడికూడ తాహశీల్దార్ పై తగు చర్యలు తీసుకొని మాకు తగు న్యాయం చేయాలని వారు కోరారు.

వ్యవసాయ భూమిని ఇప్పించాలని సెల్‌టవర్ ఎక్కిరైతు హల్‌చల్



నవతెలంగాణ-చెన్నారావుపేట

కొందరు వ్యక్తులు నా వ్యవసాయ భూమికి వెళ్లే దారిని కబ్జా చేశారంటూ ఓ రైతు సెల్‌టవర్ ఎక్కి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఘటన గురువారం మం డల కేంద్రంలోని చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మం డల పరిధిలోని లింగగిరికి చెందిన పులి రమేష్ తనకున్న సర్వేనెంబర్ 257/ ఆ/2 పట్టా గల రెండెకరాల వ్యవసాయ భూమి , దీనికి సంబంధించిన దారిని గతంలో వేరే వ్యక్తి వద్ద ఖరీదుకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. నా భూమి కి ఆనుకొని ఉన్నటువంటి, ఇదే గ్రామానికి చెందిన తాడెం నరసయ్య, బూడిద శరబంధం, బూడిద అశోకులు, నేను కొనుక్కున్న వ్యవసాయ భూమిలోని దారిని నీకు లేదంటూ కబ్జా చేసి కొందరు కుల పెద్ద మనసులతో కుమ్మక్కై, దౌర్జన్యంగా నాపై ,నా భార్యపై కర్రలతో దాడికి పాల్పడి, నా భార్య చెయ్యి, నా చెయ్యి విరగొట్టినారని తెలిపారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా క్రాంతి అనే కానిస్టేబుల్ కబ్జా చేసిన వారితో కుమ్మక్కై, నా ఫోన్ నెంబర్ ట్రాప్ చేసి రోజురోజుకు నన్ను మానసికంగా, శరీరకంగా నీకు దారి లేదంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. వారి వల్ల, కానిస్టేబుల్ క్రాంతి వల్ల నాకు ప్రాణహాని ఉన్నదంటూ నాకు ప్రాణ రక్షణ కల్పించి న్యాయం చేయాలని తెలిపారు. ఈ విషయంపై ఇన్చార్జి తాసిల్దార్ మధుసూదన్ సంఘటన స్థలానికి చేరుకొని బాధితునికి పూర్తి న్యాయం జరిగేలా పై అధికారులతో మాట్లాడి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో రమేష్ సెల్ టవర్ నుంచి కిందికి దిగాడు దీనితో సమీపంలో ఉన్న ప్రజలందరూ ప్రాణాపాయం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు.

న్యాయం జరిగేలా చూస్తా : మధుసూదన్, ఇంచార్జీ తహశీల్దార్



బాధితుడికి జరిగిన అన్యాయాన్ని పై అధికారులతో మాట్లాడి పూర్తి న్యాయం చేకూర్చేలా చేస్తానని మీడియా ముందు హామీ ఇస్తున్నానని భరోసా ఇచ్చారు.

సర్వాపురం భూములు పేదలకు పంపిణీ చేయాలి

ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య



నవతెలంగాణ-ఐనవోలు

మండలం వెంకటాపురం గ్రామ శివారు సర్వాపురం సర్వేనెంబర్ 324/బి 58 ఎకరాలు, 324/సీ 158 ఎకరాలు, 324/ఈ100 ఎకరాల ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేసి పేదలకు పంపిణీ చేయాలని ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాసంఘాల పోరాటవేదిక బస్సు యాత్ర హనుమకొండ చేరుకున్న సందర్భంగా పబ్లిక్ గార్డెన్లో భారీ బహిరంగసభ జరిగింది. ఈ బహిరంగ సభకు వెంకటపురం ప్రజలు హాజరై ఎస్.వీరయ్య, మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, కేవీపీస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు పింగిలి జగన్మోహన్ రెడ్డి 350 ఎకరాల తన సొంత భూమిని అసైన్డ్ చేసి ప్రభుత్వానికి ఇవ్వగా సీపీఎంపార్టీ ఆధ్వర్యంలో ప్రజలు భూమిని ఆక్రమించి సాగుచేశారు. ఆనాడు అధికారులు ఆ భూమిని పంచుతామని నిర్లక్ష్యం చేశారు. నాటి జిల్లా కలెక్టర్ వాకాటి కరుణ ఆ భూమిని టెక్స్టైల్ పార్కు కోసం చూసి కేటాయిస్తామని అన్నారు. కాని అక్కడికి టెక్స్‌టైల్ పార్కు రాకపోవడంతో ఆ భూమిని కొంతమంది రియల్ఎస్టేట్ వ్యాపారులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై పట్టాలు చేయించుకున్నారు. ఆ భూమిని సాగు చేయడానికి భూమిలేని దళితులు గత ఏడాదివెళ్తే కొంతమంది రియల్ఎస్టేట్ వ్యాపారులు వారిపై దాడులు కూడా చేశారని పోలీసూఅధికారులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదని అన్నారు. ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యేకు, మండల జిల్లా అధికారుల దృష్టికి అనేకసార్లు తీసుకెళ్లినా ఫలితం దక్కలేదని అన్నారు.

వెంటనే జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని ఆ భూమికి హద్దులు ఏర్పాటు చేసి భూమి లేని పేదలకు పంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆ గ్రామ పేదలను సమీకరించి ఆందోళన చేస్తామని వీరయ్య హెచ్చ రించారు.

ఈ కార్యక్రమంలో సలీంరాజ్, పోచమ్మ, ప్రమీల, ఎల్లమ్మ, రాజమణి, సరోజన, సజన, యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అమరులను జాతి మరువదు

మంత్రి ఎర్రబెల్లి, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ

తెలంగాణ ఆవిర్భావానికి అసువులు బాసిన తెలంగాణ అమరవీరులను తెలంగాణ జాతి మరువదని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. దశాబ్దిఉత్సవాల్లో భాగంగా గురువారం తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. హనుమకొండలో మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు చీఫ్‌విప్ వినయ్ భాస్కర్‌తో కలిసి హనుమకొండ అదాలత్ జంక్షన్లోని అమరవీరుల స్థూపంవద్ద నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ గర్వించదగ్గ మహనీయులు కాళోజీ నారాయణరావు, ప్రొఫెసర్ జయశంకర్‌సార్, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ అమరవీరుల పాత్ర మరువలేనిదని వారి బలిదానాల వల్లే తెలంగాణ కల సాకారమైందన్నారు. అందు వల్లే సీఎం కేసీఆర్ ఈరోజు హైదరాబాదులో తెలంగాణ అమరవీరుల స్తూపం ఆవిష్కరిస్తున్నారని తెలిపారు

ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, పెద్ది సుదర్శన్‌రెడ్డి,నగర మేయర్ గుండు సుధారాణి, జెడ్పీ చైర్‌పర్సన్ గండ్రజ్యోతి, కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్, జిల్లా కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో అమరులకు నివాళులు



నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ ఉద్యమంలో అమరులైన ఉద్యమకారులకు ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో హన్మకొండ కలెక్టరేట్ నుండి కలెక్టర్ బంగ్లా ఎదురుగా గల కీర్తి స్తూపం వరకు సాయంత్రం 6 గంటలకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణ త్యాగంచేసిన అమరులకు ఉద్యోగులు వినమ్ర శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో చివరి రోజున తెలంగాణ అమరవీరులకు ఉద్యోగులు పెద్దసంఖ్యలో హాజరై కీర్తిస్తూపం వద్ద ఘనంగా నివాళులర్పించడం జరుగుతుందన్నారు. టీఎన్‌జీవోస్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్, టీజీవోల ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ అన్నమనేని జగన్మోహన్‌రావులు మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు నుంచి తెలంగాణ అమరవీరులకు రాష్ట్ర సర్కారు అండగా ఉంటున్నదని పేర్కొంటూ ఆరు దశాబ్దాల పోరాటం ఎందరో అమరుల త్యాగఫలం కేసీఆర్ ధృడసంకల్పంతో తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం సహకారమైందన్నారు. తమ బలిదానాలతోనైనా ప్రత్యేక రాష్ట్రం రావాలని ప్రాణాలు అర్పించిన అమరవీరుల ఆశయాలు స్వరాష్ట్రంలో ఒక్కొక్కటిగా నెరవేరుతున్నాయి అంటూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడమే అమరులకు నిజమైన నివాళిగా పేర్కొన్నారు.

జిల్లా అధికారుల సంఘం అధ్యక్షులు ఆకవరం శ్రీనివాస్‌కుమార్ మాట్లాడుతూ 2014లో ఉద్యోగుల కాంట్రిబ్యూషన్తో కీర్తిస్తూపం నిర్మించుకోవడం జరిగింది అని పేర్కొంటూ అమరులకు నివాళులర్పిస్తూ వారిని వారి త్యాగాలను భవిష్యత్ తరాలు గుర్తుంచుకునేలా కీర్తిస్తూపనిర్మానం చేసుకోవడం జరిగిందని పేర్కొంటూ తెలంగాణ అమరవీరుల లందరికీ వరంగల్ ఉమ్మడి జిల్లా ఉద్యోగుల పక్షాన ఘనమైన నివాళులర్పిస్తున్నామన్నారు.

టీఆర్ఈఎస్ఏ అధ్యక్షులు గణిపాక రాజ్‌కుమార్ మాట్లాడుతూ అమరుల త్యాగాల స్ఫూర్తితో సుపరిపాలనలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, జిల్లా అధికారుల సంఘం కార్యదర్శి మీనా శ్రీనివాస్, డిజిఓ కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ ,జిల్లా ఉద్యోగ సంఘాల నాయకులు పుల్లూరు వేణుగోపాల్, పనికిల రాజేష్, పెన్షనర్ల సంఘం నాయకులు సర్వర్ హుస్సేన్ సారంగపాణి, శ్యాంసుందర్ కత్తి రమేష్,వేణు, ఈగ వెంకటేశ్వర్లు,రత్న వీర చారి,రాము నాయక్‌లు పాల్గొన్నారు.

కేజీవీబీలో హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు



నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో సంపూర్ణ సురక్ష హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించగాఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా డిఆర్పి జ్యోతి, సర్పంచ్ రాజారాం, వైద్య అధికారి ఆచార్య పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ హెచ్ఐవి ఎయిడ్స్ గురించి తప్పనిసరిగా తెలుసుకోవాలన్నారు. హెచ్ఐవి ఈ నాలుగు రకాల పద్ధతుల ద్వారా వ్యాపిస్తుంది కలుషితమైన సూదులు, సిరంజిలు వాడటం, పరీక్షించని, కలుషితమైన రక్త మార్పిడి, హెచ్ఐవి ఉన్న తల్లిదండ్రుల నుండి పుట్టబోయే బిడ్డకు, అసురక్షిత లైంగిక సంబంధాల ద్వారా మాత్రమే హెచ్ఐవి వ్యాపిస్తుందన్నారు. ఏ ఇతర పద్ధతుల ద్వారా హెచ్ఐవి ఒకరి నుండి ఒకరికి వ్యాపించదు. హెచ్ఐవి పరీక్ష చేయించుకొని వారి ఆరోగ్య స్థితి తెలుసుకోవాలని తెలిపారు. హెచ్ఐవి నిర్ధారణ అయినట్లయితే ఏఆర్‌టి మందులువాడి వారి జీవిత కాలాన్ని పొడిగించుకోవచ్చని తెలిపారు. హెచ్ఐవి ఉన్న తల్లినుండి పుట్టబోయే బిడ్డకు హెచ్ఐవి రాకుండా మందులు ఉన్నాయని గుర్తు చేశారు. అనంతరం పిల్లలవ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ధర్మేందర్, ఏఎన్ఎం జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వైద్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

భీమారం శ్యామల చెరువు కబ్జాపై అధికారుల ఆగ్రహం

అక్రమ కట్టడాల కూల్చివేతకు రంగం సిద్ధం

అడ్డుకున్న స్థానికులు, పోలీసు స్టేషన్‌కు ఇరువర్గాలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని భీమారం శ్యామల చెరువులో అక్రమ కట్టాడాలపై అధికారులు సిరియస్‌గానే ఉన్నారు. ఐబీ, రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలో శ్యామల చెరువు సర్వే పూర్తి చేసి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన ప్రాంతాలను గుర్తించి హద్దులునిర్ణయించారు. ప్రస్తుతం ఎటువంటి అనుమతులు లేకుండా చెరువు శిఖం ఎఫ్‌టీఎల్ పరిధిలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై ఇప్పటికే కార్పోరేషన్ అధికారులకు నివేదికను అందజేసి ఇటు పోలీసులకు, అటు కుడా అధికారులకు, కార్పోరేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈక్రమంలోనే కార్పోరేషన్ స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులు ఏసీపీ శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ రోజారెడ్డి, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్, ఐదుగురు చైర్మెన్‌లు కేయూ అడ్మిన్ ఎస్సై రాజుకుమార్, పోలీసు సిబ్బందితో భీమారం శ్యామల చెరువులో నూతనంగా నిర్మాణంచేపట్టిన ప్రాంతానికి వెళ్లారు. అక్కడి నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ప్రహరీ గోడ నిర్మాణాన్ని జేసీబీ సహాయంతో కూల్చివేతలు ప్రారంభించారు.దీంతో స్థానికులు కొంతమంది అక్కడికి గుంపులుగా చేరుకొని కూల్చివేతలను అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్త వాతావ రణం ఏర్పడింది. దీంతో ఎస్సై రాజుకుమార్ వెంటనే పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నం చేశారు. ఇరు వర్గాల వారిని తమకు సంబంధించి పత్రాలతో పోలీసు స్టేషన్‌కు రావాలని కోరడంతో సంబంధిత అధికారులు, స్థానికులు పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారు. దీంతో పరిస్థితి సద్దుమణిగింది. ఈ ఆపరేషన్‌లో పి.శ్రీనివాస్, టౌన్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ రోజా రెడ్డి, సూపర్వైజర్, ఛైర్మెన్‌లు, కేయూ సి పోలీసులు ఎస్ఐ సతీష్, ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు


శిథిలావస్థ భవనాల నుండి ఖాళీ చేయాలి

జీడబ్ల్యుఎంసీ సిటీ ప్లానర్ వెంకన్న

నవతెలంగాణ-వరంగల్

వర్షాకాలంలో వర్షాలు కురవడం వల్ల శిధిలావస్థలో ఉన్న పురాతన భవనాలు కూలిపోయే పరిస్థితి ఉంటుందని అందువల్ల ముందస్తుగా శిధిలావస్థలో ఉన్న పురాతన భవనాల నుండి వెంటనే ఖాళీ చేయాలని బల్దియా సిటీ ప్లానర్ వెంకన్న పేర్కొన్నారు. కమిషనర్ ఆదేశాలమేరకు గత అనుభవాల నేపధ్యం లో ప్రమాదాలను, ప్రాణనష్టాన్ని నివారించడానికి శిథిలావస్థలో ఉన్న భవనాలను తొలగించడం జరుగుతుందని, క్షేత్ర స్థాయిలో పట్టణ ప్రణాళిక సిబ్బంది ఇప్పటికే పలు శిథిలాస్థలో ఉన్న నిర్మాణాలను గుర్తించడం జరిగిందన్నారు. బల్దియా పరిధిలో పాతనగరంతోపాటు 42 విలీనగ్రామాల్లో శిథిలావస్థలో ఉన్న భవనాలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున వాటి సమాచారాన్ని కార్పొరేషన్ కు అందజేసి సహకరించాలని, ప్రమాదాల నివారణకు ఇప్పటికే అనుమతులు మంజూరు చేసిన బడా భవనాలు ,అపార్ట్మెంట్ల నిర్మాణ పనులను సెప్టెంబర్ 30 వరకు నిలిపివేయాలని నోటీసులు జారీ చేశామని సెల్లార్‌ప్రాంతాల్లో నివసించే ప్రజలు వర్షాల కారణంగా అందులోకి నీరుచేరి షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

లీగల్ సెల్ ఆధ్వర్యంలో కళాశాల ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలామేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. శ్రీనివాసులు గురువారం హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, వడ్డేపల్లిలోని పింగిళి కళాశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలలోని తరగతి గదులను, ఆవరణ, టాయిలెట్స్ తదితర ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం న్యాయమూర్తి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ కు, సిబ్బందిని ఆదేశించారు. కళాశాలలలో విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను న్యాయ సేవాధికార సంస్థల దృష్టికి తీసుకొస్తే, న్యాయ సేవాధికార సంస్థలు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటుందని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ శ్రీకాంత్, కళాశాలల ప్రిన్సిపాల్‌లు ధర్మేంద్ర, రాజారెడ్డి, చంద్ర మౌళి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడిని నివారిస్తాం : ఎస్ఈ మల్లేష్

'నవతెలంగాణ' కథనానికి స్పందన




నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలోని ప్రతీకాలనీకి తాగునీరు అందించి తాగునీటి ఎద్దడిని నివారిస్తామని మిషన్‌భగీరథ ఎస్ఈ మల్లేష్ అన్నారు. శాయంపేట గ్రామపంచాయతీ పరిధిలో 8, 9 వార్డుల్లో గత 15రోజుల నుండి త్రాగునీరు రావడంలేదని ఆగ్రహించిన మహిళలు ఎంపీడీవో కార్యాలయం ముందు ఖాళీబిందెలతో నిరసన తెలియజేసిన ఘటనను 'నవతెలంగాణ'లో ప్రచురితమైన విషయం విధితమే. ఈ కథనంపై స్పందించిన మిషన్‌భగీరథ అధికారులు గురువారం సందర్శించి తాగునీరు సరఫరాకాని కాలనీలను పరిశీలించారు. పగిలిన పైప్‌లైన్లను మరమ్మత్తు చేయిస్తామని, పైపులైను లేని కాలనీలకు పైప్ లైన్ వేసి త్రాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. తాగునీటి సమస్య తలెత్తకుండా అన్నిచర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతీ ఒక్కరూ మిషన్ భగీరథ నీటిని వధా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. ఆయన వెంటమిషన్ భగీరథ ఈ ఈ మల్లిఖార్జున్‌రావు, డిఈ చంద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

అస్మక పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్



నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న అస్మక పాఠశాలలపై తగిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కాశిబుగ్గలోని అస్మక పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లాకార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ ఆదాయం కోసం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అస్మక పాఠశాలను నడిపిస్తున్న యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వసతులు కల్పించకుండా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి బుక్స్, యూనిఫామ్ పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను మానసిక ఇబ్బందులకు గురిచేస్తున్న యాజమాన్యంపై చీటింగ్ కేసు నమోదు చేసి పాఠశాల గుర్తింపును రద్దుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా విద్యాధికారులు స్పందించి తగినచర్యలు తీసుకోవాలని లేనియెడల ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వరంగల్ జిల్లా వ్యాప్తంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లాఅధ్యక్షుడు చుక్కా ప్రశాంత్ జిల్లా సహాయ కార్యదర్శి అక్షిత నాయకులు జ్యోతి, అనిల్, తరుణ్‌లు పాల్గొన్నారు.

సర్పంచ్‌పై చర్యలకు కార్యదర్శుల ఫిర్యాదు

నవతెలంగాణ-దుగ్గొండి

మండలంలోని మందపల్లి సర్పంచ్ మొగ్గం మహేందర్, అదే జీపీలో గ్రామ కార్యదర్శిగా విధులను నిర్వర్తిస్తున్న కార్యదర్శి ప్రవీణ్ కుమార్‌ను సెల్‌ఫోన్‌లో దూషించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సర్పంచ్ దూషించి నందుకుగాను కార్యదర్శులందరు కలిసి సర్పంచ్ చేసిన దూషణలను ఖండిస్తూ ఎంపీడీవో కృష్ణప్రసాద్‌కు గురువారంఫిర్యాదు పత్రాన్ని కార్యదర్శులు అందజేశారు. అనంతరం కార్యదర్శులు మాట్లాడుతూ సర్పంచ్ మహేందర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి దూషించినందున సంబంధి త పై అధికారులు అతనిపై తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీధర్ గౌడ్, సీనియర్, జూనియర్ కార్యదర్శులు రాజేంద్ర ప్రసాద్, కొండల్‌రెడ్డి, సంతోష్, వి. రాజు,రజని, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుడు సర్పంచ్ భట్టు శ్రీనుకు ఘన సన్మానం



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, కేసముద్రం స్టేషన్ సర్పంచ్ భట్టు శ్రీనివాస్‌ను తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకల సందర్భంగా కేసముద్రంమార్కెట్ మాజీచైర్మన్ మర్రినారాయణరావు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సీఎం కేసీఆర్ ప్రారంభించిన బీఆర్ఎస్ పార్టీలో చేరిన భట్టు శ్రీనివాస్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు ఆధ్వర్యంలో కేసముద్రం ప్రాంతంలో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. కేసులకు నెరవకుండా తెలంగాణ ఆవిర్భావం వరకు శ్రీనివాస్ చేసిన పోరాట స్ఫూర్తి మరువలేనిదన్నారు. శ్రీనివాస్ లాంటి ఉద్యమకారుల వల్ల తెలంగాణ కల నెరవేరిందని కొనియాడారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ పాలకమండలి సభ్యుడు సంకేపల్లి జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడిగా సాంబయ్య



నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని ఓటాయి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న మల్లెల సాంబయ్యను ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వరించింది. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈనెల 20న జిల్లా కేంద్రంలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవం లో జిల్లా కలెక్టర్ శశాంక, మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ ల చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ ఇదేస్ఫూర్తితో మునుముందు విద్యార్థులకు నాణ్యమైన బోధనను, క్రమ శిక్షణతో కూడిన విద్యను అందిస్తానన్నారు.

మున్సిపాలిటీ కార్మికులకు పెంచిన వేతనాలు తక్షణమే చెల్లించాలి: సీఐటీయూ



నవతెలంగాణ-మహబూబాబాద్

మున్సిపల్ కార్మికులకు పెంచిన వేతనాలు తక్షణమే చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న కోరారు. గురువారం పెంచిన వేతనాలు తక్షణమే చెల్లించాలని మున్సిపల్ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ చైర్మన్ మెమోరండం ఇవ్వడం జరిగింది. దీనిని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న, కాంపెల్లి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనం ఇచ్చి ఎక్కువ పని చేయించుకోవడం జరుగుతున్నది, సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా అరకొర వేతనాలు ఇచ్చి ఈ ప్రభుత్వం పని చేయించుకోవడం జరుగుతుందని, ఆందోళన, పోరాటం చేయగా 1000 రూపాయలు వేతనం పెంచడం జరిగింది. పెంచిన వేతనాలు ఇప్పటివరకు మున్సిపాలిటీలో కార్మికులకు ఇప్పటివరకు ఇవ్వడం లేదు కాబట్టి మెమోరాండం ఇవ్వడం జరిగిందన్నారు.

ప్రభుత్వంపై సమరం చేయాలి పౌర సమస్యలపై సర్వే

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గునిగంటి రాజన్న



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజలకు కనీస సదుపాయాలు కల్పించని ప్రభుత్వంపై సమర శంఖం పూరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గునిగంటి రాజన్న పిలుపునిచ్చారు. గురువారం మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గడ్డిగూడెం, దుబ్బ తండాల్లో ఇల్లిల్లు తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుని సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గునిగంటి రాజన్న పాల్గొంటూ దశాబ్దా కాలంగా పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి హడావిడి చేయడమే తప్ప మౌలిక, సదుపాయాలు కనీస సమస్యలు, పరిష్కరించలేదని విమర్శించారు. కంబాలపెల్లిలో పలు సమస్యలు వెలికి వచ్చాయి. ఎస్సీ, ఎస్టీ బీసీ కార్పొరేషన్ కొనుగోలు చేసిన భూమి ఇళ్ల స్థలాలు చూపించకుండా యజమానులే అనుభవిస్తున్నారన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిన భూములకు రైతుబంధు, రైతు బీమా ప్రభుత్వ సదుపాయాలు అందడం లేదన్నారు. కంబాల పెల్లిలో సర్వే నెంబర్186లో రైతులు సంఘటితంగా ప్రభుత్వ సదు పాయాలు అందుకోవాలని తెలిపారు. కంబాలపల్లి నుండి గడ్డి గూడెం గ్రామ పంచాయతీ వరకు కచ్చా రోడ్డు, నాలుగు గ్రామాలకు శాపంగా మారిందని దుయ్యబట్టారు. తక్షణమే ఆకుల నారాయణ బిల్డింగ్ నుంచి గడ్డి గూడెం తండ గ్రామపంచాయతీ వరకు తార్‌రోడ్డు నిర్మించాలన్నారు. దుబ్బ తండా రైతులకు 50 ఎకరాలు ముంపు గురవుతున్న సమస్యను పరిష్కరించాలన్నారు. ఇంటి స్థలం ఉన్న గిరిజనులకు పేదలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇచ్చి ప్రతి కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చాలని కోరారు. పెన్షన్స్, విద్యుత్తు అంతర్గత రోడ్లు తీవ్ర సమస్యలుగా ఉన్నాయని, వీటి పరిష్కారం కొరకు రాబోయే కాలంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో దశల వారి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కుర్ర మహేష్, ధారావత్ బాలు శ్రీను, వార్డు మెంబర్ నార్య రామారావు, బిచ్చ లక్ష్మి సంధ్య వీరు కిరణ్, ఎల్లమ్మ ఎలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని ఆలేరు గ్రామంలో మతి చెందిన పాటేరు మల్లికార్జున భౌతిక దేహానికి గురువారం పూలమాలవేసి పరామర్శించే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతి చెందిన పటేరు మల్లికార్జున మతి ఈ గ్రామానికి తీరనిలోటని అన్నారు ఆయన మృతి చెందడం బాధాకరమని తెలిపారు. మతి చెందిన కుటుంబానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మతి చెందిన కుటుంబాలకు ప్రతి ఒక్కరూ గ్రామంలో అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నజీమా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని సత్యపాల్ రెడ్డి, వార్డ్ సభ్యులు కష్ణ ఎక్స్ ఎంపీ టీసీ శ్రీనివాస్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి



నవతెలంగాణ-గార్ల

రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో రైతులకు రుణాలు మంజూరు చేసి పురుగు మందులు, ఎరువులు సబ్సిడీతో అందించాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని ఏఐకేఎంఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహశీల్దారు కార్యాలయం ముందు అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమైనప్పటికి ప్రభుత్వం రైతులకు ఎరువులు పురుగు మందులు అందించకపోవడం విచారకరమని, విత్తనాలు, పురుగుమందులు ప్రభుత్వం సకాలంలో అందించకపోవడంతో వ్యాపారులే గ్రామాల్లో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అధిక ధరలకు అమ్ముతూ, వడ్డీలకు పంటలు అప్పగించే ఒప్పందాలు చేసుకుంటున్నా ప్రభుత్వ అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతాంగానికి అవసరమైన వడ్డీ లేని రుణాలు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయానికి అవసరమైన పరికరాలు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతులు తీసుకున్న రుణాలను వెంటనే మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని, నకిలీ విత్తనాలు అమ్మే వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని, పోడు సాగుదారులందరికీ హక్కులు పత్రాలు ఇచ్చి, రైతు బంధు పథకాన్ని అమలు చేయాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దారు వీరన్న కు అందించారు. ఈ ప్రదర్శన ధర్నా కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి మట్టపల్లి వీరభద్రం, నాయకులు మానియా, సక్రు, పీవైఎల్ జిల్లా కార్యదర్శి సిహెచ్. గణేష్, జగన్, గోళ్ళ మాధవరావు, పి.వెంకటేశ్వర్లు, శారద, వీరన్న, సుధాకర్, వెంకట్రావు, మంగ్య, వీరు, సైదులు, లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు

నవతెలంగాణ-నరసింహులపేట

డోర్నకల్ నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల, గిరిజన సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పరిష్కారించకుంటే మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే రెడ్యా నాయక్ పర్యటనలను అడ్డుకుంటామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు అన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గందసిరి జ్యోతి, మండల కార్యదర్శి మురళి, మండల నాయకులు వాసుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం కోసం అమరులు చేసిన త్యాగం మరువలేనిది



నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకొని అమరవీరుల స్థూపానికి కమిషనర్ సింగారపు కుమార్‌తో కలిసి గురువారం మున్సిపల్ పాలకవర్గం నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్ లు మాట్లాడుతూ 150 రోజుల ఉద్యమకారుల దీక్షలు, సబ్బండ వర్గాల సమీకతంతో తెలుగు రాష్ట్రాల దష్టిని తెలంగాణ సాధన ఉద్యమకారుల దష్టిని తొర్రూరు వైపు మరలింప జేసి తొలి అమరుల స్ఫూర్తితో మలిదశ ఉద్యమాన్ని మహోన్నత స్థాయిలో నడపడానికి సహకరించిన ఆనాటి నేతలు పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ శాసనసభ్యులు సుధాకర్ రావు, మాజీ శాసనసభ్యులు దుగ్యాల శ్రీనివాసరావుల సహకారంతో జేఏసీ కార్యక్రమాలు నడిచినాయని గుర్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దశమ వార్షికోత్సవ ఫలాల్ని గడపగడపకు అందిస్తూ అమరుల త్యాగాల ఫలితమే ఈనాటి బంగారు తెలంగాణ అని అన్నారు. నూతన ఉత్తేజంతో రానున్న రోజుల్లో తెలంగాణ అభివద్ధిని సాధించడానికి అన్ని వర్గాల సహకారం కోరుతూ దశమ ఉత్సవ వేడుకల్ని అమర వీరులకు అంకితం ఓనర్పుతున్నట్లు ఈ కార్యక్రమం కొనసాగిందన్నారు, ఎందరో అమరుల త్యాగ ఫలితం వారి త్యాగాలు ఎప్పుడూ మరువలేనివన్నారు. అన్ని రంగాలలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సర్వోతోముఖాభివద్ధికి అందరూ కషి చేయాలన్నారు. ఆరు దశాబ్దాల పోరాటం ఎందరో అమరుల త్యాగఫలం, సీఎం కేసీఆర్ దఢ సంకల్పంతో తెలంగాణ ప్రజల కోరిక సాకారమైందనారు. ఆ బిడ్డల ఆశయాలు స్వరాష్ట్రం లో ఒక్కొక్కటిగా నెరవేరుతున్నాయని, స్వరాష్ట్రం ఏర్పాటు నుండి తెలంగాణ అమరులకు అండగా సీఎం కేసీఆర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తుందన్నారు. ఇప్పటి వరకు 615 కుటుంబాలకు ఆర్థిక సహాయం, కుటుంబంలో అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగం, అమరుల స్ఫూర్తి తో కేసీఆర్ సంక్షేమ పాలన నడుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ చిన్న అంజయ్య, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, జేఏసీ కన్వీనర్ ప్రవీణ్ రాజ్, మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మున్సిపల్ ఏఈ రంజిత్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ కట్ట స్వామి, కౌన్సిలర్లు బుసాని రాము, తునం రోజా, తూర్పాటి సంగీత రవి, పేర్ల యమునా జంప, ధరావత్ సునీత, జై సింగ్, నరుకూటి గజానంద్, చకిలెల అలివేలు, నాగరాజు, దొంగరి రేవతి శంకర్, కర్నే జ్యోతి, నాగరాజు, గుగులోత్ శంకర్, కొలుపుల శంకర్, బిజ్జల అనిల్ మాధవి, కో-ఆప్షన్ సభ్యులు గుండాల యకాంత నర్సయ్య, జలీల్ కుర్ర కవిత శ్రీనివాస్, జలకం శ్రీనివాస్, చామకూరి అయిలయ్య వెంకట్ రెడ్డి, సోమిరెడ్డి , ఉపేందర్, కిషన్‌నాయక్, రాయిశెట్టి వెంకన్న, కష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమరుల ఆశయాలను కొనసాగించాలి

ఎమ్మెల్యే శంకర్ నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి



నవతెలంగాణ-నెల్లికుదురు

అమరుల త్యాగాల వల్ల ఏర్పడిన తెలంగాణలో అమరుల ఆశయాల లక్ష్యసాధనలో ప్రతి ఒక్కరు పయనించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సతీమణి డాక్టర్ సీతా మహాలక్ష్మి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవినవీన్ రావు, ఎంపీడీవో శేషాద్రి, తహసీల్దార్ యోగేశ్వరరావు, ఎస్సై క్రాంతి కిరణ్‌లు అన్నారు మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద అమరులకు పూలతో ఘనంగా నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి అనంతరం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడేందుకు ఎంతోమంది ప్రజలు ప్రాణాలను అర్పించి పోరాడి సాధించుకున్నామన్నారు. వారి అమరుల త్యాగాల ఫలితమే కేసీఆర్ ఆధ్వర్యంలో ఆరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం, తర్వాత ప్రజలను రాస్తారోకో వంట వార్పు, సకల జనుల సమ్మె ధూంధాం కార్యక్ర మాలతో ప్రజలను చైతన్యపరిచి ఆంధ్ర వలస పాలకులకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకున్నామన్నారు. రాష్ట్ర ప్రజల అభివద్ధి కోసం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి గడపకు ఒక సంక్షేమ పథకాన్ని ఏదో ఒక పేరుతో అభివద్ధి పథంలో దూసుకెళ్లే విధంగా చర్యలు తీసుకున్నడన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో రాష్ట్ర అభివద్ధి కోసమే కేసీఆర్ ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి, ఎంపీటీసీ వెన్నాకుల వాణి శ్రీనివాస్, ఉప సర్పంచ్ యాకన్న, ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాలు, అధికారులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు : కలెక్టర్

నవతెలంగాణ- మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నవ వసంతాలు పూర్తి చేసుకున్న శుభ తరుణంలో గత 21 రోజుల నుండి జరుపుకున్న దశాబ్ది ఉత్సవాలు జిల్లాలో అంగరంగ వైభవంగా జరిగాయని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. ఈ కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహించేందుకు వెన్నంటి ప్రోత్సహించిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివద్ధి, మంచినీటి సరఫరాల శాఖా మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర గిరిజన సంక్షేమం, మహిళా శిశు, సంక్షేమ శాఖ మాత్యులు సత్యవతి రాథోడ్, జడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు, పార్లమెంట్ సభ్యులు మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, డోర్నకల్, మహబూబాబాద్ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్, డీఎస్ రెడ్యా నాయక్, మున్సిపల్ చైర్మన్లు మహబూబాబాద్, డోర్నకల్, మరిపెడ, తొర్రూరు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వీరన్న సింధూర రామచంద్రయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు వార్డు సభ్యులు ఇతర ప్రజా ప్రతినిధుల సహకారం మరువలేనిదన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధనలో అసువులు బాసిన అమరవీరులను సన్మానించుకోవడం అదష్టంగా భావిస్తున్నానన్నారు. వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. రైతు దినోత్సవం, గిరిజన దినోత్సవం, సాగునీటి దినోత్సవం, ఊరురా చెరువుల పండుగ, మంచినీళ్ల పండుగ తదితర కార్యక్రమాలకు జనం నీరాజనం పట్టారన్నారు. తెలంగాణ ప్రభుత్వం సాధించిన ఘన విజయాలను ప్రత్యక్షంగా తెలియజేసేందుకు దశాబ్ది వేడుకల కార్యక్రమం చక్కని వేదికగా మారిందన్నారు. గతంలో అభివద్ధి తెలిసేది కాదని నేడు గ్రామాలలో బహిరంగ మలవిసర్జన లో ఓడిఎఫ్ సాధించామని అదేవిధంగా గ్రామాలకు ట్రాక్టర్లు, టాంకర్లు, ట్రాలీలు

ఉండేవి కావని తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించడమే కాకుండా డంపింగ్ యార్డ్ ఏర్పాటు సేకరించిన చెత్తను సెగ్రికేషన్ చేస్తూ వర్మి కంపోస్టుతో గ్రామపంచాయతీ ఆదాయ వనరులు సమకూర్చుకోవడం జరుగుతున్నదన్నారు.

మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాలలు అభివద్ధి చెందాయని కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యనందిస్తూ చక్కని భోజన సదుపాయాన్ని అందిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి కషి చేస్తున్నామన్నారు. జిల్లాకు సమీకత జిల్లా అధికారుల భవన సముదాయం ఏర్పాటుతో పాలనా సంస్కరణలు మొదలవడం ప్రజలకు చేరువగా సేవలు అందించడం, జాతీయ రహదారులతో మహబూబాబాద్ అభివద్ధి శరవేగంతో పరిగెడుతున్నదన్నారు. మెడికల్ కాలేజీ, నర్సింగ్ కళాశాలలు ఒకవైపు నిర్మాణం జరుగుతున్న మరోవైపు నిర్వహణ బాధ్యతలు చేపడుతూ ముందుకు పోతున్నామని ఇదే తరుణంలో జిల్లాకు ఇంజనీరింగ్ కళాశాల మంజూరు అవడం అదష్టంగా భావిస్తున్నానన్నారు. మండుటెండలో ప్రజలు తండోపతండాలుగా కార్యక్రమాలకు తరలిరావడం అదష్టంగా భావిస్తున్నానన్నారు. వేసవి కాలంలో కూడా చెరువులు మత్తడి పోస్తుండడం చెక్ డ్యామ్‌ల నిర్మాణాల ద్వారా నీటి నిల్వ ఉపయోగం, భూగర్భ జలాల పెరుగుదల వంటివి ప్రజలు గ్రహించారన్నారు. పురాతన సంస్కతి సాంప్రదాయాలను గౌరవించుకోవడం, చెరువుల పండగలో కనిపించిందని బతుకమ్మలు, బోనాలతో, కోలాటాలతో మహిళలు అద్భుతంగా ఆనందంగా నాట్యమాడి రంజింప చేశారన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలు గతంలో ఎన్నడూ లేకపోవడం, గ్రామాలు అభివద్ధి చెందటం తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తండాలు గ్రామ పంచాయతీలుగా ఏర్పడడం, రహదారి సౌకర్యాలతో పాటు మౌలిక సదుపాయాలను కూడా ఏర్పరచుకోవటం తెలంగాణ ప్రభుత్వం ఘన కీర్తి పొందిందన్నారు. అధికారులు నిరంతరంగా శ్రమిస్తూ కార్యక్రమాలను నిర్ణీత సమయంలో నిర్వహిస్తూ అద్భుతంగా కొనసాగించారన్నారు. ప్రతి కార్యక్రమంలోనూ తెలంగాణ సాంస్కతిక సారధి కళాకారులు తమ గీతాలతో ప్రజలను ఉత్తేజపరుస్తూ ఉర్రూతలు ఊగిస్తూ కార్యక్రమాలలో అత్యధికంగా పాల్గొనేలా దోహదపడ్డారన్నారు. ప్రతిరోజు ప్రతి కార్యక్రమాన్ని ప్రజల కళ్ళముందు కనిపించేలా సహకరించిన పాత్రికేయుల కషి అపారమైనదన్నారు. ఈ సహకారాన్ని తాను ఎన్నటికీ మరువలేనని అందుకు కతజ్ఞతలు తెలుపుకుంటున్నానని కలెక్టర్ అన్నారు.



గెస్ట్ లెక్చరర్లను కొనసాగించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లను కొన సాగించాలని మహబూ బాబాద్ జిల్లా (అతిథి అధ్యాపకుల) గెస్ట్ లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం రాజశేఖర్ కోరారు. సంఘం ఆధ్వర్యంలో మహబూ బాబాద్ లో గురువారం తెలంగాణ రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్‌ని కలిసి వినతిపత్రం ఇచ్చి మాట్లాడారు. అతిథి అధ్యా పకుల సమస్యలను వారి దష్టికి తీసుకెళ్లడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత 10 సంవత్సరాల నుండి 1654 మంది అతిథి అధ్యాపకులుగా సేవలందిస్తున్నామన్నారు. కళాశాలల్లో అడ్మిషన్ల నుండి అత్యున్నత ఫలితాల వరకు, విద్యార్థుల సర్వతోముఖాభివద్ధికి తోడ్పడుతున్నామన్నారు. ఈ వ్యవస్థలో రెగ్యులర్ ఉద్యోగస్తులతో సమానంగా విధులను నిర్వర్తిస్తున్నామన్నారు. కాని ఇప్పటివరకు.2023-24 విద్యా సంవత్సరము మాకు రెన్యువల్, గత విద్యా సంవత్సరం లో పనిచేసిన మూడు నెలల వేతనాలు కూడా అందకపోవడం వల్ల మా కుటుంబాలు ఆర్థిక క్షోభని ఎదుర్కొనాల్సి వస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా అతిథి అధ్యాపకుల పొట్ట కొట్టకుండా వారికి 12 నెలల జీతం ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి(2023-24) గెస్ట్ లెక్చరర్లను కొనసాగిస్తూ ఉత్తర్వులు ప్రభుత్వం ఇవ్వాలని, కాంట్రాక్ట్ అధ్యాపకుల వల్ల డిస్టర్బ్ అయిన అతిథి అధ్యాపకులను అవకాశం ఉన్న మరో కళాశాలలో సర్దుబాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు సుధాకర్, ఖమ్మం కోశాధికారి రషీద్, ఎల్.దయానంద్, కె.శ్రీనివాస్, సజన, నరేందర్, తిరుపతి పాల్గొన్నారు.



మున్సిపల్ పార్కుకు తూము వెంకన్న పేరు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపల్ మాజీ కో ఆప్షన్ నెంబర్ తెలంగాణ ఉద్యమకారుడు తూము వెంకన్న పేరును మానుకోటలో ఏదైనా ఒక పార్కు పెట్టాలని మున్సిపల్ పాలకమార్గ వర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. గురువారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు మున్సిపాలిటీలో కౌన్సిలర్లు అధికారులు అమరవీరులకు సంస్మరణ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, కమిషనర్ ప్రసన్నారాణి ఆధ్వర్యంలో కౌన్సిలర్లు ప్రతిజ్ఞ చేశారు. పార్కుకు తూము వెంకన్న పేరు పెట్టాలని కౌన్సిలర్ వేణుమాధవ్ ప్రతిపాదించగా మారినేని వెంకన్న బలపరిచారు. పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో , వైస్ చైర్మన్ ఎండి ఫరీద్ , డీఈ ఉపేందర్ , ఫ్లోర్ లీడర్లు జనార్ధన్ , సుర్జపు సోమయ్య అజయ్ సారధి , వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక ఆరోగ్య కేంద్రంలో.. న్యూట్రిషన్ కిట్లు పంపిణీ



నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం లో గురువారం వైద్య విధాన పరిషత్ జిల్లా కోఆర్డినేటర్ వెంకట్ రాములు, స్థానిక ప్రజా ప్రతినిధుల చేతులమీదుగా న్యూట్రిషన్ కిట్ స్టోర్‌ను ప్రారంభించి గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలోఎంపీపీ సుజాత మోతీలాల్‌నాయక్, జి ల్లాపరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఖాసీం, గూ డూర్ సర్పంచ్ రమేష్, ఎం పీటీసీలు నూకల రాధికాసురేందర్, కత్తి స్వామి, డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబాల అంబరీష, సూరింటెండెంట్ వీరన్న, వైద్యాధికారి యమున, ఎంపీడీవో రోజా రాణి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ కథనానికి స్పందన



నవతెలంగాణ-తరిగొప్పుల

ఒక వైపు సంబరాలు. మరో వైపు నీటి కష్టాలు పేరిట సోమవారం నవ తెలంగాణ ప్రచురించిన కథనానికి వెంటనే ఎంపీపీ జొన్నగొని. హరిత సుదర్శన్ గౌడ్ స్పందించి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి దష్టికి విషయం తీసుకెళ్లగా వెంటనే సానుకూలంగా స్పందించన ఎమ్మెల్యే బోరు వేల్ మంజూరు చేశారు.గురువారం ఎంపీపీ ఆధ్వర్యంలో బోర్ వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రభుదాస్,ఉప సర్పంచ్ శ్రీనివాస్,ఎంపీటీసీ మధుసుదన్ రెడ్డి, భారాస మండల అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి,నాయకులు లుక,సంజీవ, జయాపల్ తదితరులు పాల్గొన్నారు.

మురిసిన రైతన్న..పలకరించిన తొలకరి..

సాగులో నిమగ్నమైన రైతులు



నవతెలంగాణ-పాలకుర్తి

తొలకరి పలకరించడంతో రైతన్న మురిసిపోయాడు. ఖరీఫ్ సీజన్ కు సర్వం సిద్ధం చేసుకున్న రైత న్నకు తొలకరి జల్లు ఊరట కల్పించింది. రోహిణి కార్తి మొద లుకొని గత నెల రోజులుగా వర్షాల కోసం ఎదురు చూస్తున్న రైతన్న కళ నెర వేరింది. బుధవారం సాయంత్రం కురిసిన వర్షానికి రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. గత నెల రోజులుగా ఎండలు మండడంతో ఉక్క పోతకు గురైన ప్రజలు ఉక్కిరి బిక్కిరయ్యారు. తొలకరి జల్లు పడడంతో మండలంలోని రైతులు సుమారు 10 వేల ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశారు. తొలకరి జల్లుతో రైతులు చేలల్లో పనుల్లో నిమగ్నమయ్యారు. నెలరోజుల క్రితం కురవాల్సిన వర్షాలు ఆలస్యంగా రావడం పై రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

నవోదయ కు ఎంపికైన సుధా టెక్నో స్కూల్ విద్యార్థి



నవతెలంగాణ-పాలకుర్తి

మండల కేంద్రంలోగల సుధా టెక్నో స్కూల్ లో ఐదవ తరగతి చదువుతున్న పూజారి శిశిర్ నవోదయ పాఠశాలకు ఎంపిక య్యాడని సుధా టెక్నో స్కూల్ డైరెక్టర్ రాపాక విజయ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ బుధవారం వెలువడిన నవోదయ ఎంట్రన్స్ ఫలితాల్లో మండలంలోని వలిమిడి గ్రామానికి చెందిన శిశిర్ నవోదయ ఎంట్రన్స్ పరీక్షల్లో తన ప్రతిభను చాటాడని తెలిపారు.ప్రాథమిక స్థాయిలో వివిధ పోటీ పరీక్షలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తారని, గత కొన్ని సంవత్సరాల నుండి రెండు సార్లు సైనిక్ స్కూల్ కు, నాలుగు సార్లు నవోదయ గురుకుల పాఠశాలకు ఎంపిక ఎందుకు విద్యార్థిని విద్యార్థులు ప్రతిభను కనబరుస్తున్నారని తెలిపారు. నవోదయ కు ఎంపిక కావడం సుధా టెక్నో స్కూల్ విద్యార్థులకు మాత్రమే సాధ్యమన్నారు. నవోదయకు ఎంపికైన విద్యార్థి శిశిర్ ని , కషి చేసిన ఉపాధ్యాయ బందాన్ని అభినందిచారు. ఈ కార్యక్రమం లో పూజారి మధు, స్కూల్ డైరెక్టర్ నీలిమ, ఉపాధ్యాయులు పావని, దిలీప్,శరత్, రజిత,విజయ,శిల్ప,సదాలక్ష్మి, శైలజ,రజిని విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



కేసీఆర్ పతనమే తెలంగాణకు విజయం

మహిళకోసం మాట్లాడే ఎమ్మెల్సీ కవితకెందుకు మౌనం..?

పదితలల కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

గడిచిన 10యేండ్లలో కేసీఆర్ సాధించింది ఏమీలేదని, మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి, బంగారు తెలంగాణ పేరిట ప్రజల్ని నిత్యం మోసం చేస్తూనే వస్తున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా విమర్శించారు. నియోజకవర్గం అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం దగా దశాబ్దికి రావణ వధ, నిరసన కార్యక్రమంలో భాగంగా పదితలల కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ముందుగా పీసీసీ సభ్యులు, ప్రధాన కార్యదర్శి డా. లక్ష్మీ నారాయణ నాయక్, లకావత్ ధన్వంతిఅధ్యక్షతన రాజీవ్ గాంధీ అన్ లైన్ క్విజ్ కాంపిటీషన్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయిందనీ, ప్రీతి ఘటన మరవక ముందే, మహిళలకు రక్షణ కరువైందని, కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే రక్షణ కల్పించిందని అన్నారు. 40 నుంచి 50 మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారని స్వయంగా కేసీఆర్ అన్నారని, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యేపై ఎన్నో ఆరోపణలు వస్తున్నా, ఎలాంటి చర్యలు తీసుకోని ఈలాంటి అసమర్థ సీఎంను ఎక్కడా చూడలేదని అన్నారు. కేటీఆర్, ఆఖరికి ఎమ్మెల్సీ కవిత మహిళల కోసం మాట్లాడకుండా మౌనం ఎందుకు వహిస్తున్నారో విచిత్రంగా ఉందని అన్నారు. తడిసిన ధాన్యం కొంటానని చెప్పి, ధాన్యం కొనుగోలులో జాప్యం చేశారని, అటుంచితే ధాన్యం కొనుగోలు డబ్బులను రైతులకు ఖాతాల్లో వేయడంలో కూడా ఆలస్యం అవుతున్న పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే... ఏం చేశాడనో పల్లెనిద్రంటూ సంబరాలు చేసుకుంటూ, ప్రజలు ప్రశ్నిస్తున్న వాటిలో ఒక్కదానికి కూడా సమాధానం చెప్పే పరిస్థితి లేదన్నారు. నిరుద్యోగ సమస్య, డబల్ బెడ్ రూం, ధాన్యం కొనుగోలులో ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కేసీఆర్ చెప్పిన పంటలు పండించాలనే చెప్పడంతో రైతులు కన్నీటిపర్యంతమయ్యారని అన్నారు. ఇందుకు వ్యతిరేకంగా దగా దశాబ్ది వేడుకల వేళ 10తలల కేసీఆర్ బొమ్మను దహనం చేసినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, రైతుల కన్నీరు తుడుస్తామని, కర్ణాటకలో తమ ప్రభుత్వం రాగానే ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నదని తెలంగాణలో కూడా అధికారంలోకి రాగానే తక్షణమే హామీలు అమలు చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో పాలకుర్తి నియోజక వర్గ కన్వీనర్ లింగాల జగదీష్ రెడ్డి, మండల అధ్యక్షులు శిరీష్ రెడ్డి, కోళ్ల రవి, గడ్డమీది సురేష్, జిల్లా నాయకులు దిలీప్ రెడ్డి, బస్వగాని అనిల్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు జ్యోత్స్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నలిమెల ఏలీయా, సింగపురం వెంకటయ్య, జోజి, శ్రీనివాస్, వసంత్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అమరవీరుల సంస్మరణ సభ

నవతెలంగాణ-లింగాల ఘనపురం

మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ అమరవీరుల సంస్మరణ సభ గురువారం నిర్వహించారు. ఆచార్య జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి జనగామ జిల్లా ఎంపీపీ ల ఫోరం అధ్యక్షురాలు , లింగాల ఘనపురం ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లిఖార్జున్, గండి మంగమ్మ యాదగిరి, డాక్టర్ కరుణాకర్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కాంట్రాక్టు అధ్యాపకుల్ని రెగ్యులరైజ్ చేయాలని ధర్నా

నవతెలంగాణ-కేయుక్యాంపస్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ప్రభుత్వ 13 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని గురువారం తెలంగాణ రాష్ట్రం ఉన్నత విద్యా మండలి భవనం ముందు ధర్నా కార్యక్రమాన్ని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ నుంచి నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ జేఏసీ వర్కింగ్ చైర్మన్ డాక్టర్ ఎం.రామేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 13 విశ్వవిద్యాలయాలలో 1356 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు పనిచేస్తామన్నారు వీరందరినీ కూడా రెగ్యులరైజ్ చేయాలని చెప్పి డిమాండ్ చేశారు.

నవోదయకు సిద్ధార్థ విద్యార్థి రిషిక్ ఎంపిక

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల విద్యాలయం చెందిన కొం డపర్తి రిషిక్ అనే విద్యార్థి నవోదయ ఎంట్రన్స్ పరీక్షలో సీటుసాధించి న ట్లు సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థిని అభినందిం చారు. ఈ కార్యక్రమంలో అండేం కరుణాకర్‌రెడ్డి, జక్కుల జగదీశ్వర్, మేడి రమే ష్‌గౌడ్, కొండపర్తి కష్ణమోహన్, పొన్నం రమేష్, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అమరుల త్యాగ ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం









నవతెలంగాణ-వరంగల్

అమరుల త్యాగఫలితమే తెలంగాణ రాష్ట్ర అవిర్భవించిందని నగర మే యర్ గుండు సుధారాణి అన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సమా వేశ మందిరంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవ వేడుకలలో భాగంగా గురువారం అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ప్రత్యేక సర్వ సభ్య సమావేశం మేయర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటిం చి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ప్రవేశపెట్టిన అమరుల సంస్మరణ తీర్మానాన్ని కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా మే యర్ మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఆవిర్భావ వేడుకల్లో భాగంగా ఈ నెల 2 నుండి 22వరకు ముఖ్యమంత్రి ఆదేశాలమేరకు నిర్వహించామన్నారు.దేశ వ్యా ప్తంగా గుర్తుండేలా హైదరాబాద్‌లో అమరులను స్మరిస్తూ అమర జ్యోతి స్మారకా న్ని నిర్మించారు.నగర అభివద్ధి కి ఇప్పటికీ సుమారు రూ.1250 కోట్ల ను వివిధ అభివృద్ధి పనుల కోసం కేటాయించారని, నగరాన్ని ప్రగతి పథంలో నడిపించడా నికి వైకుంఠధామాలు, జంక్షన్లు, రోడ్లు,బండ్ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సు దీర్ఘ కాలం పెండింగ్లో ఉన్న రింగురోడ్డు పనులకు ఇటీవలే కేటీఆర్ శంకుస్థాపన చేశారన్నారు. అనంతరం ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ దేశవ్యా ప్తంగా ఉద్యమ నాయకులలో కేసీఆర్‌కు అగ్రస్థానం దక్కుతుందని, అమరుల కుటుంబాలకు గుర్తింపు ఇచ్చే విధంగా ప్రభుత్వపరంగా వారిని సత్కరించడంతో పాటు అమరవీరులను ప్రతి సంవత్సరం స్మరించుకోవాలన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం వ్యవస్థలో పనిచేసిన అన్ని వర్గాల వారిని నెమరు వేసుకోవాల్సిన అవసరం ఉందని, గ్రామస్థాయి నుండి కార్పొరేషన్ స్థా యి వరకు ప్రతిఒక్కరు దశాబ్ది ఉత్సవ కార్యక్రమంలో భాగస్వాములయ్యార న్నా రు. ఈ కార్యక్రమంలో బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా, డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీం మసూద్ తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : తెలంగాణ ప్రజల ఆకాంక్ష.. ఉద్యమకారుల పోరాటం.. అమర వీరుల త్యాగఫలంతోనే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది అనేది జగమెరిగిన సత్యం. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం చివరిదినం సందర్భంగా తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవాని నిర్వ హించారు. మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద అమ రులకు నివాళులర్పించారు. తదుపరి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు జడ్పీటీసీ రంగుకుమార్‌గౌడ్, పనికరమల్లయ్య, కోదటి దయాకర్ రావు, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ శ్యాంసుందర్ లను ఘనంగా సన్మానించా రు. మలిదశ ఉద్యమంలో సబ్బండ వర్గాలు చేపట్టిన ఉద్యమ ఘట్టాలను గుర్తుకు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కిషన్, తహశీల్దార్ సత్యనారాయణ, ఏఓ వీరభద్రం, పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, ఎంపిఓ తుల రాంమ్మోహన్, ఏపీఓ కుమార్, ఏపీఎం అశోక్, సర్పంచులు గారె నర్సయ్య, సుమతి యాదవ రె డ్డి, హేమలత రవీందర్ రెడ్డి, ఎంపీటీసీలు ఐత రాంచందర్, సంధ్య సోమనాథం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు నర్సింహాచార్యులు, పార్టీ నాయకులు వనజ రాణి, ఎండీ.నయీమ్, గబ్బేట బాబు, ఎండీ ఉస్మాన్, సత్యం, సుధాకర్, అక్బర్, రాము తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాల మరువలేనివి

ధర్మసాగర్ : తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి అమరులైన ఎందరో అమర వీరుల త్యాగాలు మరువలేని తాసిల్దార్ మర్కాల రజిని అన్నారు. గురువారం దశాబ్ది ఉత్సవాల్లో చివరిరోజైనా అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఎంపీడీవో జోహార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన వీధులకుండా అమర వీరులకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల అభివద్ధి కార్యా లయంలో నిర్వహించిన సమావేశంలో అమరులకు శ్రద్ధాంజలి ఘటించి ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సిద్ధించడానికి కొందరు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బలిదానాలను అర్పించారు. వారిత్యాగాల ఫలితమే నేడు మన ము అనుభవిస్తున్నామని కొనియాడరు. వారి త్యాగాలను వెలకట్టలేమని ఈ సం దర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బండారు రవీందర్, డాక్టర్ గోపీనాథ్, ఎంపీటీసీలురాజుయాదవ్, జాలిగపు వనమాల, బొడ్డు శోభ, శ్రీనివా స్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరకాల : అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలను పురస్కరించు కొని అమరులకు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఘన నివాళులర్పించారు. గురువారం పట్టణంలోని స్థానిక అమరవీరుల మైదానంలో ఏర్పాటుచేసిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 22 రోజున ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవ వే డుకలను ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరవీరులకు ఘన నివాళులర్పించారు .అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేళ్ల పాలనలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ఎంతో ప్రగతిని సాధిం చిందన్నారు. నిరుపేదల అభివృద్ధి ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలను, సంస్కరణలను ప్రవేశపెడుతున్నారని అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించిన అమరవీరుల త్యాగాల ఫలితాలు వధా కావాలని ,వారి కుటుంబాల అభివద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి కట్టుబడి ఉన్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలు రాష్ట్రాన్ని అభివద్ధి చేస్తున్న నేతపై ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడటం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. రాబోయే రోజుల్లో మరింత సుపరిపాలన అందించేందుకు నిరుపేదల సంక్షేమ అభివద్ధి ధ్యేయంగా రాష్ట్రం ముందుకు నడుస్తుందని దేశం గర్వించేలా తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అభివద్ధి చేయబోతున్నారని అన్నారు.. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకష్ణ, వైస్ చైర్మన్ రేగురు జైపాల్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ సారంగపాణి ,ఏసీపీ శివరామయ్య, మున్సిపల్ కమిషనర్ శేషు, వార్డు కౌన్సిలర్లు ,టిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో....

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా అమరవీరుల కు ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ప్రతి ఉద్యమకారుని త్యాగ ఫలితాలు నేటి రాష్ట్ర సుపరిపాలన అని అన్నారు .ఉద్యమకారుల చరిత్రను రాష్ట్ర ఏర్పాటు సాధన, సంఘటనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీవోస్ కాలనీ : హన్మకొండలోని పింగళి మహిళ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం తెలంగాణ అమరవీ రుల స్మారక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి కళా శాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ బత్తిని చంద్రమౌళి అధ్యక్షత వహించి తెలంగాణ కో సం తమ ప్రాణాలను ఇచ్చినటువంటి విద్యార్థుల గురించి ప్రత్యేక తెలంగాణ ఉ ద్యమానికి అధ్యక్షత వహించిన నాయకులు ముఖ్యంగా చంద్రశేఖర రావు, మేధా వులు అయిన ప్రొఫెసర్ జయశంకర్ , ప్రొఫెసర్ కోదండరాం ప్రముఖ కవి కాళో జి నారాయణరావు గురించి, మలిదశ తెలంగాణ ఉద్యమం గురించి ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమం 1969 నుండి 2014 వరకు సుదీర్ఘంగా 60 సంవత్సరాల పాటు కొనసాగిందని, తెలంగాణ ఉద్యమంలో అమరుల త్యాగాలు మరువలేనివని కళాశాల ప్రిన్సిపాల్ అన్నారు. ఈ సందర్భంగా అమరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. సుహాసిని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ డి రామకష్టారెడ్డి. అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ డి పార్వతి, మరియు కళాశాల అధ్యాపకులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

దామెర : మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని ఎంపీపీ కాగితాల శంకర్ ఆధ్వర్యంలో అమరవీరులకు మౌనం పాటించి వారి యొక్క త్యాగాలను స్మరించుకొని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, ఎమ్మార్వో రియాయుద్దీన్, ఎంపీడీవో కాసర్ల రవీందర్ ,ఎంపీఓ నాగరాజు , ఏపీవో శారద, ఎస్సై రాజేందర్, ఎంపీటీసీ కపాకర్ రెడ్డి ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. దామెర గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ గురిజాల శ్రీరామ్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఏర్పాటులో అమరవీరు లుచేసిన త్యాగాలను స్మరిం చుకొని నివాళులు అర్పించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కుసుమనాగరాజు, స్పెషలాఫీసర్ ఝాన్సీ, పంచాయతీ కా ర్యదర్శి నరేష్ ,పిఎసిఎస్ డైరెక్టర్ రతన్ కుమార్ ,వంగ రజిత ,అంగన్వాడి టీచర్లు, కారోబార్ బొబ్బిలి ,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా తెలంగాణ స్వరాష్ట్రం కోసం పోరాడి అమరులైన ప్రతి ఒక్క ఉద్యమకారుడికి నివాళులు అందించారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఓడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, ఆధ్వర్యంలో అమరుల స్థూపానికి పూలమాలవేసి రెండు నిమిషాల మౌనం పాటించి అమరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గందే శ్రీలత శ్రీనివాస్ గుప్తా, ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపీటీసీ జయరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. గ్రామపంచాయతీ ఆవరణంలో అమరుల స్థూపానికి సర్పంచ్ రాజారాం, ఎంపీటీసీ జయరావు, పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్, పాలకవర్గ సభ్యులు నినాదాలు చేస్తూ అమరులను గుర్తుచేసుకొని ఘన నివాళు లు అర్పించారు. అమరులైన బూర విజాకర్ కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించిన తెలంగాణ ఆకలి కేకల ఫోరం నల్లబెల్లి శాఖ సభ్యులు, మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన బట్ట సాంబయ్య, గల్లీ నుండి ఢిల్లీ స్థాయి వరకు ప్రాణాలను పణం గా పెట్టి తెలంగాణ సాధనలో కీలక భూమిక పోషించిన ఆకుల సాంబారావు, తెలంగాణ ఉద్యమకారుడు పరికి కోర్‌నేల్ ను ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపీ ఓ సూచన ప్రకాష్, సర్పంచ్ రాజారాం, పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్ శాలు వాలతో సత్కరించి ఉద్యమ సమయంలో చేసిన పోరాట సన్నివేశాలను గుర్తు చేసుకుంటూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల పో రాటం వధాగా పోదని ప్రజల గుండెల్లో చిరకాలం చిరస్థాయిగా ఉంటుందని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్ర క్రియ జరిగిందని ఎంపీపీ లునావత్ కమల అన్నారు.మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవా లను పురస్కరించుకుని గురువారం ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆమె మాట్లాడారు.ఆరు దశాబ్దాల పాటు తొలి, మలి దశల్లో సాగిన తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఎంతోమంది తమ ప్రాణాలను సైతం అర్పించి వారి పోరాట పటిమ లో రాష్ట్ర సాధన కోసం కీలక పాత్ర పోషించారని,వారి జీవితం ప్రతిఒక్కరికీ ఆదర్శం కావాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్,తహసిల్దార్ కోమి అజ్మీరా,ఎస్సై డి.దేవేందర్, ఎంపిఓ పాక శ్రీనివాస్,స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు, ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనా ర్ధన్ గౌడ్, పర్వతగిరి పంచాయతీ కార్యదర్శి రఘు,మరియు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,రెవెన్యూ,మండల ప్రజా పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.అలాగే మండలం లోని చింతనెక్కొండ లో సర్పంచ్ గటిక సుష్మ, వడ్లకొండలో సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజు యాదవ్ ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సరిత,సునీల్,ఉపసర్పంచ్ లు దేవేం దర్, పుప్పలయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేలాదిమంది విద్యా ర్థులు, యువకులు ఆత్మబలిదానాలు చేసుకోవడం వల్లనే తెలంగాణ రాష్ట్రం సి ద్ధించిందని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవంను పురస్కరిం చుకొని గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, అమరవీరుల చిత్రపటాలకు ఎంపీపీ పుష్పాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు కేసిఆర్ చేపట్టిన ఉద్యమంలో అందరూ భాగస్వాములై రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకోవడమే కాక, బం గారు తెలంగాణ దిశగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. అమరుల ఆశయా లను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామ్‌శెట్టి లతాలక్ష్మారెడ్డి, ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, ఎంపీఓ రంజిత్ కుమార్, నాయకులు కొమ్ముల శివ, రాజమౌళి, రాజేందర్ పాల్గొన్నారు. మండలం లోని కొప్పుల, పత్తిపాక గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు గోలి మాధురి మహేందర్‌రెడ్డి, చిట్టిరెడ్డి రాజిరెడ్డి ప్రొఫెసర్ జయశంకర్, అమరుల చిత్రపటాల కు పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

కేయు క్యాంపస్ : ప్రత్యేక రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలే నివి అని కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య టి శ్రీనివాస రావు అన్నారు, పరిపాలన భవనం లో ఏర్పాటు చేసిన అమరవీరుల సంసరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఉద్యోగులు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు, అ మరవీరులు కన్న తెలంగాణాను అబివద్ది పథంలో నడిపి ముందుకు తీసుకోని వెళ్ళవలసిన బాధ్యత మన అందరి పై ఉంది అన్నారు, వారి త్యాగాలు, బలిదా నాలు వృథాకావద్దు అన్నారు, వారి స్పూర్తి తో ముందుకు కదలాలి అన్నారు, నేడు విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణం లో తెలంగాణా అమరవీరుల సంస్మరణార్థం ఉద్యోగులు, విద్యార్థులు రెండు నిముషాలు మౌనం పాటించి, వారికి ఘన నివాళులు అర్పించారు.











ప్రజాధనాన్ని కాపాడాలంటూ తహశీల్దార్‌కు జంగా వినతిపత్రం

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



ప్రజా ధనాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేయకుండా కాపాడాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పార్టీ శ్రేణులు తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. దశాబ్ది ఉత్సవాల పేరున బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న ఆగడాలను ఎదిరిస్తూ ఏఐసిసి, పిసిసి ఆదేశాల మేరకు మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘ వరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించి హనుమకొండ ఎమ్మార్వో ఆఫీస్ ముందట కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. విచ్చలవిడిగా ప్రజాధనాన్ని వధా చేయడం గురించి తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం జంగా రా ఘవరెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరు మీద విచ్చలవిడిగా ప్రజాధనాన్ని వధా చేస్తూ తమ సొంత ప్రచా రాల కోసం వాడుకుంటుందని దానిని ఆరి కట్టవలసిన అవసరం ఉందన్నారు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన కొన్ని హామీలను అమలు అయ్యే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కట్ల శ్రీనివాసరావు, కార్పొరేటర్ జ క్కుల రవీందర్ యాదవ్, కార్పొరేటర్ సయ్యద్ ,విజయశ్రీ, రజాలి ,మాజీ, కార్పొ రేటర్ తొట్ల రాజు యాదవ్, గుర్రపు కోటేశ్వర్ ,బోయిని కుమార్ యాదవ్ , అస్గర్ అలీ ,వై భాస్కర్, సేవాదళ్ అశోక్,హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రేపల్లె రంగనాథ్, ధనరాజ్ ,హనుమకొండ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుడిపాక గణేష్, కట్ట రఘుపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా అధ్యక్షురాలు అనిత రెడ్డి, శోభారాణి, కంటెస్టెడ్ కార్పొరేటర్ మండల సమ్మయ్య, ఫర్వినా జమీర్, కట్ల భరద్వాజ్ ,సందేల విజయ్ కుమార్ ,మస్కుల శంకర్, బైరి వరలక్ష్మి, లింగమూర్తి ,కే శ్రీనివాస్ రెడ్డి, సంపత్, కొండ శంకర్, పరమేశ్, 51వ డివిజన్ తిరుపతి, కాసర్ల నాగేష్ ,విద్యాసాగర్, డివిజన్ అధ్యక్షులు ఎండి మహమూద్, మహేందర్ రెడ్డి, కొప్పుల నవీన్, బన్నీ అలియాస్ సాయిరాజ్ , తిమ్మాపురం శివ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే అరూరి



నవతెలంగాణ-హసన్‌పర్తి

పేదలకు కార్పోరేట్ స్థాయిలో మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్య మని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని యూ పీహెచ్‌సీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిజియోథెరపి, మానసిక రోగుల చికిత్స కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అలాగే నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించిన వైద్య సిబ్బందిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందించారు. అ నంతరం ప్రతి సబ్‌సెంటర్‌కు రూ.10వేల విలువైన బీపీ కిట్లను ఒక్కో ఏఎన్ఎం కు అందజేసి మాట్లాడారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని లక్షల విలువ చేసే మెడికల్ పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్పోరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసు పత్రులను నిర్వహించేందుకు వైద్య సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని అన్నా రు. అనంతరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులను, వైద్యసేవలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవితా న్ని అనుభవించాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నూతనంగా 60 సంవత్సరాల వయస్సు కలిగిన వయోవృద్ధులకు ఫిజియోథెరపి కేంద్రంతో పాటు మానసిక వికలాంగుల చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేకంగా డాక్టర్‌ను అందుబాటులో ఉండేవిదంగా ఏర్పాటు చేసామన్నారు. అంతేకాకుండా ఆసుప త్రిలో ప్రతిరోగికి అవసరమైన వైద్య పరీక్షలు చేసేందుకు మెరుగైన పరికరాతో కూడిన ల్యాబ్ సౌకర్యం ఉందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతేకాకుండా యూపీహెచ్‌సీ పరిధిలోని ఒక్కో సబ్ సెంటర్‌కు ఒక్కో ఎంబీబీ ఎస్ డాక్టర్ అందుబాటులో ఉండడమే కాకుండా రోగులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసేవిధంగా ప్రణాళికలు రూపొందించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామక్రిష్ణ, ఎన్‌సీడీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ఉమశ్రీ, డాక్టర్ ప్రభుదాస్, డాక్టర్ విజయరాజు, డాక్టర్ సౌమ్య, ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, ఎంపీపీ కేతపాక సునితరాజు, జడ్పీటీసీ రేణికుంట్ల సునితప్రసాద్, వైస్ ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డి, వైద్య సిబ్బంది స్వర్ణలత, కందుకూరి సంతోష్‌కుమార్, ఇంద్ర సేనారెడ్డి, నగేష్, లచ్చులు, మాదవరెడ్డి, సునిత, స్వప్న, రేణుక, మేరీ జయంతి, ఫార్మసిస్టు అజిత, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఇతర మండల ప్రజా ప్రతినిధులు, వైద్యాధికారులు, నాయకులు, వైద్య సిబ్బంది, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడుగా అర్షనపల్లి విద్యాసాగర్‌రావు

నవతెలంగాణ-సుబేదారి



వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి టీడీ పి అధ్యక్షుడు గా అర్షనపల్లి విద్యాసాగర్ రావు ఎంపిక అయ్యారు. గురువారం తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఎన్టీఆ ర్ భవన్ బంజారాహిల్స్ హైదరాబాద్ నుండి తెలుగు దేశం పార్టీ వరంగల్ పార్లమెంటు కమిటీని ఎంపిక చే సారని విద్యాసాగర్‌రావు తెలిపారు. అధ్యక్షుడిగా అర్ష ణపల్లి విద్యాసాగర్‌రావు వరంగల్‌పశ్చిమ నియోజకవర్గం నుండి ఎన్నుకోబ డ్డారు. ఉపాధ్యక్షులుగా జిఎల్ శ్రీధర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి, రేగూరి వెంకట్ రెడ్డి పరకాల నియోజకవర్గం నుంచిబార్లా యాకుబ్ పశ్చిమ నియోజకవ ర్గం నుంచి ఎంపికయ్యారు. ప్రధాన కార్యదర్శులు గా పశ్చిమ నియోజకవర్గం నుంచి నల్లగుంట రవికుమార్, వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి చొల్లేటి కష్ణ రెడ్డి స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం నుండి ఎంపికయ్యారు.అధికార ప్రతినిదు లుగా గంగబోయిన రవీందర్ పరకాల నియోజకవర్గం నుండి, బోలగాని చిత్ర రంజన్ పాలకుర్తి నియోజకవర్గం నుండి ఎంపికయ్యారు. పిట్టల శ్రీనివాస్ ఆఫీస్ సెక్రటరీగా వర్ధన్నపేట నియోజకవర్గం నుండి, కాగితాల జయశంకర్ కోశాధికారి గా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుంచి, రేగుల సదయ్య ఆర్గనైజింగ్ సెక్ర టరీగా పరకాల నియోజకవర్గం నుంచి, మాచర్ల నగేష్ భూపాలపల్లి నుంచి ఎం పికయ్యారు. కార్యదర్శులుగా హరిదాస్యం సురేష్ వరంగల్ తూర్పు నియోజక వర్గం ,లక్క రవీందర్ పరకాల, కేదాసి స్వామి పరకాల ,తాటికాయల అనీల్ వర్ధ న్నపేట, మారగోని మనోహర్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుంచి ఎన్నుకో బడ్డారని అర్షణపల్లి విద్యాసాగర్ రావు తెలిపారు. తన నియామకానికి సహకరించిన టిడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-నెక్కొండ




మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదే శాల మేరకు మండల కేంద్రంలో దశాబ్ది ఉత్సవాల పేరుతో శతాబ్ది దోపిడీని నిరసి స్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ దశకంఠ దిష్టిబొమ్మను నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా హాజరైన టీపీసీసీ సభ్యుడు దోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి సొంటి రెడ్డి రం జిత్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలయ్యాయని, ము ఖ్యంగా ఈ దశాబ్ద కాలంలో కెసిఆర్, అతని కుటుంబం బీఆర్ఎస్ నాయకులు తెలంగాణని శతాబ్ద దోపిడీ చేశారన్నారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో 300 కోట్ల ప్ర జా ధనాన్ని వధా చేశారని, కెసిఆర్ ప్రజ లకిచ్చిన హామీలు విస్మరించారన్నారు. ఈకార్యక్రమంలో మండలఅధ్యక్షుడు బ క్కి అశోక్, పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, రాచకొండ రఘు, అడ్వకేట్ బండి శివకుమార్, ఎంపీటీసీ మాలోతు రవి, రావుల మహిపాల్ రెడ్డి, సింగం ప్రశాంత్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గై లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివి: సర్పంచ్

నవతెలంగాణ- బచ్చన్నపేట

ప్రత్యేక రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివి సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని చౌరస్తాలో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు అమరవీరులు కన్న తెలంగాణను అబివద్ధి పథంలో నడిపి ముందుకు తీసుకోని వెళ్ళవలసిన బాధ్యత మన అందరి పై ఉంది అన్నారు, వారి త్యాగాలు, బలిదానాలు వధా కావద్దు అన్నారు, వారి స్పూర్తి తో ముందుకు కదలాలి అన్నారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండ హరికిషన్, మైనార్టీ అధ్యక్షులు అజీమ్,వార్డ్ మెంబర్ కక్కర్ల విజయ్,అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఎస్సై సస్పెండ్ : సీపీ ఏవీ రంగనాథ్

నవతెలంగాణ-బచ్చన్నపేట

విధుల పట్ల నిర్లక్ష్యం వహించి తప్పుడు వ్యక్తులను ప్రోత్సహించు చున్న ఎస్సై నవీన్ కుమార్ ను సస్పెండ్ చేసినట్లు సిపి రంగనాథ్ గురువారం ఉత్తర్వులు జారి చేశారు. మండలంలో గత వారం రోజుల క్రితం రిటైర్డ్ ఎంపీడీవో హత్య కేసులో విధుల నిర్లక్ష్యం వల్లే హత్య జరిగినట్లు తేలడంతో సస్పెండ్ అయ్యారు.



తెలంగాణ ఉద్యమ కారులకు సన్మానం

నవతెలంగాణ-తరిగొప్పుల

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల భాగంగా మండల పరి ధిలోని అక్కరాజుపల్లి గ్రామం లో సర్పంచ్ అమీర్ శెట్టి వీరేందర్ ఆధ్వ ర్యంలో గురువారం తెలంగాణ ఉద్య మం లో అమరులైన వారి చిత్ర పటా లకి పూల మాలలు నివాళి అర్పించారు.అనంతరం గ్రామానికి చెందిన 12 మంది ఉద్యమ కారులను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కార్య దర్శి అమరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ అరుణ, వార్డ్ సభ్యులు యాదగిరి, జనమ్మ, లావణ్య,అంగన్వాడి లు రమ, రజిత ఉద్యమ కారులు శ్రీనివాస్,రవీందర్, .జయపల్,సురేష్,రాజు,ప్రసాద్,రామరాజు,సంపత్,వెంకట స్వామి, నర్సింహులు, మధు,రవి,ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసాద్, కరోబార్ అక్తర్,సిబ్బంది పాల్గొన్నారు.



నిరుపేద కుటుంబానికి అండగా బబ్బూరి శ్రీకాంత్ గౌడ్

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని ధరవత్ తండ గ్రామానికి చెందిన కున్సోత్ విజయ యాద దంపతుల పూరి గుడిసె ఇటీ వల విద్యుత్‌షాక్‌కు గురై ఇంట్లో ఉన్న వస్తువులు బంగారం గుడిసె పూర్తిగా దగ్ధమై నీడ నిలవలేక రోడ్డున పడ్డ కుటుంబసభ్యులను బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ గురువారం పరామర్శించారు. రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని ఎంపీపీ బస్వ సావిత్రి, మల్లేష్, దరవత్ తండ సర్పంచ్ భానోత్ గేమ్‌నాయక్ చేతుల మీదుగా నగదు అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లూరి సోమన్న,వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్, జిల్లా యువజన నాయకులు కోతి ప్రవీణ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్,గంధాలయ కమిటీ డైరెక్టర్ కారు పోతుల బిక్షపతి,గ్రామ పార్టీల అధ్యక్షులు బండారి రాములు, తాటిపల్లి మహేష్, వాంకుడోత్ దేవా నాయక్,ఉప సర్పంచ్ మానుపాటి వెంకటేష్,మాజీ ఎంపీటీసీ జోగు బిక్షపతి,నాయకులు జోగు సోమనర్సయ్య, కారుపోతుల యాద గిరి పాల్గొన్నారు.

విద్యార్థులకు నిరుద్యోగులకు ఏం చేశారు

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను ఆర్భాటంగా నిర్వహించిన బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులకు,నిరుద్యోగులకు ఏం చేసిందని వైయస్సార్ టిపి పాలకుర్తి నియోజకవర్గం కోఆర్డి నేటర్ లాకావత్ విజయ్ నాయక్ ప్రశ్నించారు. గురువారం ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులను, నిరుద్యోగులను మోసం చేస్తూ విద్య వ్యవస్థను పూర్తిగా దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ట్రిబుల్ ఐటీ యూనివర్సిటీని బాసరలో స్థాపించి పేద విద్యార్థులకు అండగా నిలిచారని తెలిపారు. బాసర యూనివర్సిటీలో నేడు సరైనటువంటి రిక్రూట్మెంట్ ,ఫుడ్,హాస్టల్ సౌకర్యం లేక అనేక కారణాలతో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. విద్యార్థులకు కేజీ టు పీజీ ఉచిత విద్య అందిస్తామని చెప్పి కనీసం ఇచ్చే ఫీజు రియంబర్స్మెంట్ కూడా సకాలంలో ఇవ్వకుండా విద్యార్థుల పై ఆర్థిక భారాన్ని మోపుతూఆర్థిక భారాన్ని మోపుతూ చ దువులను ఇబ్బంది కలిగించే విధంగా పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భతి ఇస్తానని మోసం చేశాడని, ఇంటికో ఉద్యోగం ఇస్తామన్న సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్లుగా విశ్వవిద్యాలల్లో పట్టాలు పొందిన విద్యార్థులకు కొలువులు ఇవ్వలేదని అన్నారు. ఇచ్చినటువంటి నోటిఫికేషన్లు కూడా సక్రమంగా అమలు చేయకుండా నిరుద్యోగల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కెసిఆర్ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మోసాలతో రాష్ట్రంలో పాలన కొనసాగిస్తున్న కేసీఆర్ ప్రజలను మరో మోసం చేసేందుకు దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని అన్నారు.

తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు 28న పరీక్ష

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 6వ, 10వ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయడానికి ఈనెల 28న ఉదయం 10 గంటలకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ కష్ణవేణి తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు 28 ఉదయం 9:30 వరకు పాఠశాలలు హాజరై పరీక్ష రాయాల్సి ఉంటుందన్నారు.

గో వధ నివారణ చేయాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం

బక్రీద్ పండుగ సందర్భంగా గోవధ నివారణక చర్యలు తీసుకోవాలని గోశాల తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ డిమాండ్ చేశారు. గురువారం రమేష్ అధ్యక్షతన మహేష్ అగర్వాల్, అనిమల్ వెల్ఫేర్ బోర్డ్ మెంబర్ కమలేష్ దాస్ మహారాజ్‌తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్రమ వధకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రత్యేక పోలీసు బందాలు, టాస్కోర్సును నియమించాలన్నారు. అక్రమ పశువుల రవాణాదారులు నుంచి పశువులను సీజ్ చేయడం, వారిపై కేసులు నమోదు చేయాలన్నారు.

'పేద ప్రజల సంక్షేమమే బీజేపీ లక్ష్యం'

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని తమ్మడపల్లిలో ఇంటింటికి బిజెపి మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా బీజేపీ ప్రభుత్వం 9 సంవత్సరాల లో సాధించిన విజయాలు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలని ఉద్దేశంతో గురువారం జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప ఆధ్వర్యంలో బూత్ నెంబర్ 189 లో గ్రామ ప్రజలను కలిసి వివరించారు. మైనారిటీ జిల్లా అధ్యక్షులు అఫ్జల్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గద్దరాజు, మండల నాయకులు గడ్డోజు రవి చారి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు పట్టాలు ఇవ్వకుంటే ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్‌ఎస్.వీరయ్య హెచ్చరిక

నవతెలంగాణ-లింగాలఘనపురం

ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు వెంటనే పట్టాలు ఇవ్వాలని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్ వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పటేల్ గూడెం రెవెన్యూ పరిధి సర్వేనెంబర్ 464, 465, 466 లలోని 7.10 గుంటల ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న గుడిసెల కేంద్రానికి తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర బస్సు యాత్ర బందం చేరుకోగానే ప్రజాసంఘాల జిల్లా నేతలు గుడిసె వాసులు ఘనంగా స్వాగతం పలికారు గుడిసెల కేంద్రానికి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కాచం కష్ణమూర్తి నగర్ బోర్డును ఎస్ వీరయ్య మల్లు లక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుడిసె కేంద్రం లో నివాసం ఉంటున్న గుడిసె వాసుల దగ్గరికి వెళ్లి వారి ఇబ్బందులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఏర్పాటు చేసిన సభకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఎస్ వీరయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 65 కేంద్రాలలో నిలువ నీడలేని పేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని అరకోర వసతులతో కాలం వెళ్ళదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వారికి వెంటనే పట్టాలు ఇచ్చి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలపై ప్రభుత్వం నిర్బంధం ఆపాలని అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు గహలక్ష్మి పథకం గుడిసెలు వేసుకున్న పేదలందరికీ వర్తింపజేయాలి రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు.రిటైర్డ్ ఎంపీడీవో నల్ల రామకష్ణయ్యనూ భూక బ్జాదారులు కిరాయి గుండాలు హత్య చేయడం అత్యంత దుర్మార్గం అని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని పేదల ఉద్య మానికి సహకారం చేసే ప్రతి ఒక్కరికి అండగా నిలబడాలని పిలుపునిచ్చారు ఈనెల 27వ తేదీ నాటికి ప్రభుత్వం పట్టాలు ఇచ్చే విషయం తేల్చకుంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టే పద్ధతుల్లో ప్రకటన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. పట్టాలు వచ్చేంతవరకు ప్రజలు ఐక్యంగా పోరాడాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు, రాష్ట్ర బస్సు యాత్ర బృందం నేతలు పద్మ జగదీష్ శోభన్ నాయక్, ఆనంద్ ప్రజా సంఘాల జిల్లా నేతలు ఎం కనకారెడ్డి రాపర్తి రాజు, భూక్య చందు నాయక్, సాంబరాజు, యాదగిరి, రాపర్తి సోమయ్య బూడిది, గోపి బొట్ల శ్రీనివాస్ జోగు ప్రకాష్ సుంచు విజేందర్ చిట్యాల సోమన్న పి ఉపేందర్ మైలారపు వెంకటేశ్వర్లు, ఎదునూరి మదర్ తూటి దేవదానం, పల్లెర్ల లలిత పందిళ్ళ కళ్యాణి,. రజిత ఎండి దస్తగిరి గోసంగి శంకరయ్య రామావత్ మిట్య నాయక్, టి వెంకటరెడ్డి యాదవ రెడ్డి, కళ్యాణ లింగం పాల్గొన్నారు.





సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి

కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామానికి చెందిన విశ్రాంత ప్రభుత్వ అధికారి ఆర్టిఐ కార్యకర్త నల్ల రామకష్ణయ్య దారుణ హత్యపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బచ్చన్నపేట మండలం పొచ్చన్నపేట గ్రామములో రామకష్ణయ్య కుటుంబాన్ని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు కేవీపీఎస్ జిల్లా నాయకత్వం తో కలిసి కుటుంబాన్ని పరామర్శించారు ఈ దారుణ హత్యను కేవీపీఎస్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండలంలో అధికారులు, పాలకులు చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రజల పక్షాన ఉండి ఆర్టిఐ కార్యకర్తగా సమాచారం సేకరించి పోరాడుతున్న రిటైర్డ్ ఎంపీడీఓ రామ కష్ణయ్యను భూ కబ్జాలకు అక్రమాలకు అడ్డుగా ఉన్నాడని పథకం ప్రకారం హతమార్చిన జడ్పి వైస్ చైర్మన్ భర్త గిరబోయిన అంజయ్యను,



కుటుంబం ఆరోపిస్తున్న ఇతర అధికార పార్టీ నాయకుపై హత్య మరియు కుట్ర నేరం కేసులను నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. గోపాల్ నగర్ లోని సర్వే నెంబర్ 174 లో ప్రభుత్వ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇవ్వాలని పేదలతో కలిసి రామకష్ణయ్య గత అయిదారు సంవత్స రాలుగా అనేక పద్ధతుల్లో పోరాటం నిర్వహిస్తున్నారని చెప్పారు. సంవత్సర కాలం నుండి జిల్లా కలెక్టర్ దష్టికి అదనపు కలెక్టర్ దష్టికి తీసుకుపోయినప్పటికి సమస్యను పట్టించుకోకుండా కాలయాపన చేశారని అన్నారు.రెవెన్యూ అధికారుల అలసత్వం అధికార పార్టీకి కొమ్ము కాయడం వల్లనే ఈ హత్యకు దారి తీసిందన్నారు. ఈ ఘటనపై జన గామ ఎమ్మెల్యే హంతకులకు కొమ్ముకాస్తున్నాడని ఎమ్మెల్యే ఎందుకు రామకష్ణయ్య కుటుంబాన్ని పరామర్శించలేదని విమర్శించారు. హంతకులకు సహకరిస్తున్న వారందరినీ తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ దారుణ హత్యకు కారకులైన పాత్రధారులు సూత్రధారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై రామకష్ణయ్య కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పేదలకు భూమి దక్కేవరకు దోషులకు కఠినంగా శిక్ష పడేంత వరకు ఆయన కుటుంబానికి అండగా నిలబడాలని కోరారు.ఆయన వెంట కేవీపీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు తూటి దేవదానం జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత జిల్లా కమిటీ సభ్యురాలు శైలజ తదితరులు ఉన్నారు.

అధికారుల చేయూత లేనిదే ఇలాంటి ఘాతుకాలు చోటు చేసుకోవు

తెలంగాణ ప్రజా సంఘాల పోరాట ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ సుంకరి వీరయ్య

నవతెలంగాణ-బచ్చన్నపేట

సర్కిల్ ఇన్స్పెక్టర్ స్థాయి అధికారుల చేయుత లేనిదే ఇలాంటి ఘాతుకాలు చోటు చేసుకోవని తెలంగాణ రాష్ట్ర ప్రజా సంఘాల పోరాట ఐక్య వేదిక కన్వీనర్ సుంకరి వీరయ్య అన్నారు. గురువారం మండలంలోని పోచన్నపేట



గ్రామంలో రిటైర్డ్ ఎంపీడీవో రామకష్ణ కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎందరో కొందరు చదువుకున్న వ్యక్తులు ఉండి సమాజాన్ని మేలు కొల్పడానికి చేస్తున్న ప్రయత్నంలో రామకష్ణయ్య పై జరిగిన ఘటన విచారకరమన్నారు. భూ పోరాట బస్సు యాత్ర జనగామ కేంద్రానికి వచ్చిన క్రమంలో ఈ విషయం తెలవగానే రామకష్ణ కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చామన్నారు.మండలంలోని 174 సర్వే నెంబర్లు చోటు చేసుకుంటున్న ఘటనలు వివరాలు సేకరించి పేదలకు న్యాయం చేద్దామని ఉద్దేశంతో పాటుపడుతున్న సమ యంలో జడ్పీ వైస్ చైర్ పర్సన్ భర్త అంజయ్యకు తోడ్పాటు అందించిన అధికారులను సైతం సస్పెండ్ చేసి వారిపై కూడా కేసులు నమోదు చేయాలని అన్నారు. వీరి వెంట సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి,బెల్లంకొండ వెంకటేష్, గొల్లపల్లి బాపురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీ నాయకుల అండతోనే హత్య

మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి

నవతెలంగాణ-జనగామ

మొదటి నుండి పేద ప్రజల పక్షం పోరాడుతున్న మాజీ ఎంపీడీవో పోచన్నపేట గ్రామవాసి నల్ల రామకృష్ణయ్య అధికార పార్టీ నాయకుల భూదందాలను ఆర్టిఐ కార్యకర్తగా నిజాలు బయటికి తీయడం సహించలేని అధికార పార్టీకి చెందిన నాయకులు హత్య చేశారని సిపిఐ జిల్లా నాయ కులు, మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి అన్నారు. గురువారం జనగామ పార్టీ కార్యాలయంలోని గబ్బెట గోపాల్ రెడ్డి భవన్‌లో జిల్లా సహాయ కార్యదర్శి ఆదిసాయన్న అధ్య క్షతన జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బచ్చన్నపేట మండలం, గోపాల్ నగర్ చిన్న రామంచర్ల కు సంబంధించిన ప్రభుత్వ భూములలో 174 సర్వే నెంబర్‌లో ఇటీవల పేదలకు ఇళ్ల స్థలాల కోసం గుడ సెలు వేయించామని అన్నారు. ఇది సహించలేని అధికార పార్టీ నాయకులు, స్థానిక పోలీసులు తమ పార్టీ నాయ కులపై కార్యకర్తలపై ప్రజలపై అక్రమ కేసులు పెట్టారన్నారు. ఆ భూమిని కూడా ఆర్టిఏ ద్వారా మరికొన్ని భూములు బయటకు తీసిన రామకష్ణయ్యను హత్య చేసేంత దుర్మార్గ స్థాయికి వెళ్లడాన్ని ఖండించాలన్నారు. ఎక్కడ ప్రభుత్వ భూములు ఉన్నా అక్కడ నియోజకవర్గ స్థాయి నాయకులు నుండి కిందిస్థాయి నాయకుల వరకు భూముల ఆక్రమించడమే కార్యక్రమం పెట్టుకొని అడ్డు వస్తున్న వారిపై దాడులకు దౌర్జన్యాలు హత్యలు, అక్రమ కేసులకు దిగ జారుతున్నారని అన్నారు. ప్రభుత్వం అధికారంలో ఉందని అధికారులు వాస్తవాలు గుర్తించకుండా అధికార పార్టీ నాయకులకు కొమ్ముకాయడాన్ని పార్టీ తీవ్రంగా ఖండ స్తుందన్నారు. రామకృష్ణ దీర్ఘకాలంగా తమకు చాలా పరిచయమని, మొదటి నుండి కూడా వారు పేద ప్రజల కోసం ఏదో చేయాలన్న తపన న్యాయం కోసం పోరాటం చేసే మనస్తత్వం గల మనిషి అన్నారు. భూపోరాటంలో



సిపిఎం పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పోరాటం చేస్తే తప్పుగా భావించిన పోలీసు అధికారులు అదే భూమిని పార్టీ నాయకులు ఇంతకాలం దురాక్రమణ చేస్తే వాళ్ళపై ఎలాంటి కేసులు పెట్టారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. జనగామ నియోజకవర్గంలో అక్రమంగా ప్రజల ఆస్తులను బెదిరించి కాజేయడం లాంటి అనేక సమస్యలు ముందు కొస్తున్నాయన్నారు. ప్రజలను కాపాడాల్సిన పోలీసులు అధికారులు పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అధికార పార్టీ వారు చెప్పింది విని నిర్ణయాలు తీసుకుంటే ప్రజలుతీవ్రంగా నష్ట పోతారని ఆయన హెచ్చరించారు. జనగామ నియోజకవర్గం భయా నకమైన వాతావరణంలో ప్రజలకు ధైర్యం కల్పించాలని అధికారులను కోరారు. అక్రమ కేసులలో ఎంత పెద్ద వారి ప్రమేయమున్న న్యాయ విచారణ జరిపించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమస్యను ప్రజలకు ధైర్యం చెప్పే పద్ధతుల వ్యవహరించకపోతే సిపిఐ సిపిఎం ఇతర ప్రజాతంత్ర పార్టీలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని రాజారెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో పాతూరి సుగుణమ్మ,ఆది సాయన్న, ఆకుల శ్రీనివాస్,మంగళంపల్లి జనార్ధన్, చొప్పరి సోమయ్య కావటి యాదగిరి, జువారి రమేష్ గుర్రం మధు, తోట రమేష్ సిహెచ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం వృధా

టిపిసిసి సభ్యుడు లక్ష్మీనారాయణ నాయక్
కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో
సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనాన్ని వధా చేసిందని టిపిసిసి సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో పాలకుర్తి నియోజకవర్గ స్థాయిలో ధర్నా నిర్వహించారు. ధనాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుచున్న సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రాస్తారోకో కార్యక్రమం సందర్భంగా టిపిసిసి మాజీ సభ్యులు ముత్తినేని సోమేశ్వర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ తో కలిసి ఆయన మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వ నిధులు వెచ్చిస్తూ పార్టీ ప్రచార కార్యక్రమాలు చేపడుతుందని విమర్శించారు. దశాబ్ది ఉత్సవాల పేరు తో విచ్చలవిడిగా ప్రజాధనాన్ని వధా చేస్తూ తమ పార్టీ ప్రచారాల కోసం దశాబ్ది ఉత్సవాలను ఆసరాగా తీసుకున్నదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండానే ఆర్భాటు ప్రచారాలకు పాల్పడుతుందని విమర్శించారు. పాలకుర్తి నియోజకవర్గం ఏ మాత్రం అభివద్ధి చెందలేదని అన్నారు. నియోజకవర్గంలో ఉన్న రిజర్వాయర్లను పూర్తి చేయలేదని, పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వలేదని, కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, నియోజకవర్గానికి డిగ్రీ కాలేజీ తీసుకురాలేదని, రుణ మాఫీ చేయలేదని, దళితులకు 3 ఏకరాల భూమి ఇవ్వలేదని విమర్శించారు. స్థానికేతరులకు పాలకుర్తిలో ప్రాతినిధ్యం వహించే అర్హత లేదని రాబోవు ఎన్నికల్లో ప్రజలు నిరూపించాలని పిలుపునిచ్చారు. కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్య అమలు చేయలేదని, ఫీజు రియంబర్స్మెంట్ లేక విద్యార్థినీ విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇంటికో ఉద్యోగం లేదని, నిరుద్యోగ భతి ఉసేత్తడం లేదని అన్నారు. పేదలకు నేటికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందలేదని దళితులకు మూడు ఎకరాల భూమి జాడేలేదని రైతులకు రుణమాఫీ ఇవ్వలేదని అన్నారు.

ఎస్టీలకు ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ ఏమైందని ప్రశ్నించారు. ప్రభుత్వ తప్పిదాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుని వలె పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, తొర్రూరు, రాయపర్తి, పెద్దవంగర మండలాల అధ్యక్షులు గిరాగని కుమారస్వామి గౌడ్, పెద్ది కష్ణమూర్తి గౌడ్, ధారావత్ సురేష్ నాయక్, రామి రెడ్డి, ప్రభాకర్, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సోమనర్సయ్య, కార్యదర్శి పెంటయ్య, పాలకుర్తి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్, కొడకండ్ల మండల యూత్ అధ్యక్షులు యాకేష్, తొర్రూరు యూత్ కాంగ్రెస్ అభిరామ్, ఎంపిటిసిలు, సర్పంచ్లు, ఎస్సీ సెల్, బిసి సెల్, ఎస్టీ సెల్, మైనారిటీ సెల్, కిసాన్ సెల్, యూత్ కాంగ్రెస్, ఎస్ యస్ యు ఐ, మహిళ కాంగ్రెస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామకృష్ణ హత్యకు ముత్తిరెడ్డిదే బాధ్యత : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల పరిధిలో జరిగిన రిటైర్డ్ ఎంపీడీఓ ఆర్టీఐ కార్య కర్త, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నల్ల రామకృష్ణ హత్య వెనుక రాజకీయ ప్రోద్బలం ఉందని, ఈ హత్యకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి బాధ్యత అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ అన్నారు. గురువారం మండలంలోని రామకృష్ణ ఇంటికి వెళ్లి ఆయనకు నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఎమ్మెల్యే అయిన తరువాత జనగామ జిల్లా భూ మాఫియాకు, భూ తగాదాలకు, హత్యలకు అడ్డగా మారిందని అన్నారు.ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అండదండలు చూసుకునే రామకృష్ణను హత్య చేయడానికి పూనుకున్నారని అన్నారు. రామకష్ణ హత్యకు ముత్తిరెడ్డి నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నిజంగా ముత్తిరెడ్డి గారికీ నిజాయితీ ఉంటె అంజయ్య భార్య భాగ్యలక్ష్మిని జెడ్పీ వైస్ చైర్మన్ పదవి నుండి ఇప్పటికీ ఎందుకు తొలగించలేదని ప్రశ్నించారు. వారం రోజుల కావొస్తున్న రామక్రిష్ణ కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదని అన్నారు. తక్షణమే భాగ్యలక్ష్మిని పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.కేసు నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహించిన వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

లేదంటే కేసును నీరుగార్చే అవకాశం ఉందని అన్నారు. ఈ కేసు మీద హైకోర్టు సిట్టింగ్ జడ్జీ చే విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి విచారణ వేగంతం చేసి నేరస్థులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమాన్ని దశల వారీగా ఉదతం చేస్తామని అన్నారు.మొదటి విడతగా జనగామ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో నిరసనలు, ధర్నాలు చేపట్టి, రెండవ విడతగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా, మూడవ విడతగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా ఇంచార్జి ఇనుముల నర్సయ్య మాదిగ, జనగామ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్ మాదిగ, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్, ఎంఎస్పీ జిల్లా నాయకులు గుర్రం శాంసన్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండలకేంద్రంలో ఇటీవల మరణించిన మాజీ సర్పంచ్ సంపెల్లి రాజేశ్వర్‌రావు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి గురువారం పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట ఎంపిపి సుజాత సంజీవరెడ్డి, జడ్పిటిసి జోరుక సదయ్య,సర్పంచ్ ధర్మారావు, పిఏసీఎస్ చైర్మన్ నరసింగరావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అన్నారెడ్డి, జడ్పిటిసి తిరుపతి రెడ్డి,ఉప సర్పంచ్ సరోజన బాపురావు, గ్రామ శాఖ అధ్యక్షుడు నరసింహా రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్ లు ఎంపిటిసి లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడవద్దు అండగా ఉంటాం

నవతెలంగాణ-మల్హర్‌రావు



అధైర్య పడవద్దు మొదరి సంఘం అన్ని విధాలా అండగా ఉంటుందని మొదరి సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు గైని రమేష్, మండల కోశాధికారి రేపాల రాజేశ్వర్ అన్నారు. మండల కేంద్రమైన తాడిచెర్లలో మొదరి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి రేపాల శంకరయ్య కట్టేకోత మిషన్ పని చేస్తుండగా ఇటీవల ప్రమాదవశాత్తూ కాలుకు మిషన్ తగిలి తీవ్ర గాయమైంది. విషయం తెలుసుకుని శంకరయ్య ను గురువారం పరామర్శించి అధైర్య పడవద్దు అండగా ఉంటామని ఓదార్చారు. ప్రస్తుతం బాధితుడు తీవ్ర అస్వస్థకు గురై చికిత్స చేపించుకొని ప్రస్తుతం మంచానికే పరిమితం కావడంతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



ఏజెన్సీ సంపద దోపిడే లక్ష్యంగా

మైనింగ్ మాఫియా !

భారీ యంత్రాలతో ఏజెన్సీలో వాలిన రాబందులు

చట్టాల అతిక్రమణకు కేసులు నమోదయ్యేనా..?

నవతెలంగాణ-వాజేడు

అక్రమ వ్యాపారాలకు పాల్పడుతూ ప్రకృతి సహజ సంపదను దోచేందుకు మైనింగ్ మాఫియా రాబందులు ఏజెన్సీ మండలాల్లో వాలాయి. ఏజెన్సీ మండలాల్లో భారీ యంత్రాలతో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్న పరిస్థితి నెలకొంది. మాఫీ ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికార యంత్రాంగం అంటి ముట్టనట్లుగా వ్యవహరిస్తుండడం గమనార్హం. దేశ వ్యాప్తంగా మైనింగ్ మినరల్స్ అభివృద్ధి నియంత్రణ చట్టానికి 2015లో చట్ట సవరణ ద్వారా, అక్రమ మైనింగ్‌కి జరిమానాలు మరింత కఠినతరం చేశారు. చట్ట నిబంధనలు ఉల్లంఘిస్తే హెక్టార్‌కి రూ.25 వేల నుండి రూ5లక్షలు జరిమానా పెంపు,రెండేళ్ల నుండి ఐదు ఏళ్ల వరకు జైలు శిక్షను పెంచారు. మైనింగ్ చేపట్టిందుకు లైసెన్స్ లేకున్నా,లైసెన్స్ కలిగి ఉన్న ప్రాంతంలోనైనా అనుమతుల కంటే ఎక్కువగా మైనింగ్ చేసినప్పుడు అక్రమ మైనింగ్ జరిగినట్లు పరిగణించి జరిమానాలు గానీ, కేసులు గానీ నమోదు చేయాలని మైనింగ్ నియంత్రణ చట్టం చెబుతోంది. మైనింగ్ మినరల్స్ నియంత్రణ చట్టంతో పాటు ఏజెన్సీలో ప్రత్యేక పిసా,1/70 చట్టాలు ఉన్నా అక్రమ మైనింగ్ మాత్రం ఆగడం లేదు. మైనింగ్ మాఫియా అధికారులతో లోపాయికారి ఒప్పందాలు పెట్టుకుని అక్రమ దందాలకు పాల్పడుతున్నట్టు ఆరోపణలొస్తున్నాయి. వాజేడు మండలంలో వందల కొద్ది అక్రమ మైనింగ్ (మట్టి,మొరం బోర్ వెల్స్, ఇసుక ర్యాంపుల నిర్వహణ, చేపల చెరువుల నిర్మాణాలు) వంటి వాటితో వాల్టా చట్టాలకు తూట్లు పొడుస్తున్న పరిస్థితి నెలకొంది. మైనింగ్ మాఫియా పై మచ్చుకైనా ఒక్క అక్రమ మైనింగ్ కేసు నమోదు చేయకపోవడం గమనార్హం. రాబోయే రోజుల్లో మైనింగ్ మినరల్స్ నియంత్రణ చట్టం, ఏజెన్సీ చట్టాలను ఏమేరకు అధికారులు అమలు జరుపుతారో ఎంత మందిపై అక్రమ మైనింగ్ కేసులు నమోదు చేస్తారో అని మండలం ప్రజానీకం ఎదురు చూస్తున్నారు. విచ్చలవిడిగా చేపడుతున్న అక్రమ మైనింగ్ పై రెవెన్యూ శాఖ అధికారులు చర్యలు తీసుకుని అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట వేయాలని మండలం లోని ఆదివాసీ సంఘాలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయి.

గుడ్డుపై ....స్టాంప్ ?

అంగన్ వాడి కేంద్రాలకు లోగోతో సరఫరా

పక్కదారి పట్టకుండా చర్యలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



అంగన్‌వాడి కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారంలో భాగంగా ప్రభుత్వం కోడిగుడ్లను అందజేస్తోంది. అయితే కొందరు వీటిని పక్కదారి పట్టిస్తున్నారు.కొన్నిచోట్ల సరఫరాదారులు కుళ్ళిన,చిన్న పరిమాణం కలిగిన గుడ్లను సరఫరా చేస్తున్నారనే విమర్శలున్నాయి.ఈ క్రమంలో సమగ్ర శిశుసంక్షేమ శాఖ దిద్దుబాటు చర్యలు చేపట్టింది.అక్రమాల నియంత్రణకు కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది.లబ్ధిదారులకు మాత్రమే అందించేలా పగడ్బంది చర్యలు షురూ చేసింది.కోడి గుడ్లపై అంగన్‌వాడి గుడ్లు తెలంగాణ ప్రభుత్వం అని ప్రత్యేక ముద్ర వేసి పంపిణీ చేస్తోంది. ఆరోగ్య లక్ష్మీ పథకంలో భాగంగా ప్రభుత్వం అంగన్ వాడిల్లో చేరే మూడేళ్ళ లోపు చిన్నారులకు బాలామతం,గుడ్లను అందజేస్తోంది. ఆరేళ్ళ లోపు పిల్లలకు గుడ్లు, పప్పులు, కూరగా యల భోజనం,కురుకురే, పల్లిపట్టి వంటివి ప్రతిరోజు అందేలా చూస్తోంది. బరువు తక్కువ, బల హీనంగా ఉన్నవారికి రెట్టింపు పోషకాహారం అందజేస్తోంది. అంగన్‌వాడి కేంద్రాలకు వచ్చే వారికి రోజు ఒకటి చొప్పున గుడ్డు ఉడికించి ఇస్తున్నారు. వివిధ కారణాలతో అందుబాటులో లేక ఎవరైనా కేంద్రాలకు రాకపోతే వారికి అందజేసినట్లు రికార్డుల్లో రాసుకొని దారిమళ్లిస్తున్నారనే ఆరోపణలు న్నాయి. ఇకపై ఎలాంటి అవకతవకలు జరగకుండా విడతల వారిగా ఒక్కొక్క రంగుతో గుడ్లుపై ముద్ర వేస్తున్నారు. జులై నుంచి ఫిబ్రవరి వరకు రెండు విడతలుగా గుడ్లు అందిస్తారు. మార్చి నుంచి జూన్ వరకు వేసవిలో గుడ్లు త్వరగా పాడైపోయే ప్రమాదం ఉండటంతో నేలకు మూడు దపాలుగా సరఫరా చేస్తారు. వేసవిలో అందించే గుడ్లకు నీలం,ఎరుపు, ఆకుపచ్చ రంగులు, చలి కాలం, వర్షాకాలంలో అందించే గుండ్లపై ఎరుపు, ఆకుపచ్చ రంగులను ముద్రి స్తారు. ముద్ర మధ్యలో అంగన్ వాడి కేంద్రం, ఏ జోన్ పరిధిలోకి వస్తుందో, ఆ జోన్ నంబర్లు కూడా స్పష్టంగా కనిపించేలా 5 మిల్లి మీటర్ల పొడవు, వెడల్పుతో ముద్రిస్తున్నారు. ప్రత్యేకమైన ఈ ముద్ర వేసిన గుడ్డునే అంగన్‌వాడి కేంద్రాల్లో అందజేస్తున్నారు.

ట్రాకింగ్ సిస్టం ద్వారా సరాఫరా...

అంగన్‌వాడి కేంద్రాలకు సరాపర చేసే గుడ్లు పక్కదారి పట్టకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కమోడిటీ సప్లయి,ట్రాకింగ్ అనే ప్రత్యేక విధానం ద్వారా బ్యాచ్ ల వారిగా సరాపరా చేస్తున్నారు.ప్రభుత్వ ముద్రవున్న కోడిగుడ్లను కొనుగోలు చేసేందుకు వ్యాపారులు,ఇతరులు బయపడతారని, గుడ్ల అక్రమ రవాణా, వినియోగాన్ని ప్రాథమిక దశలోనే కట్టడి చేయవచ్చని తద్వారా అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే గుడ్లు అందజేసే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. కాగా మండలంలో మొత్తం 37 అంగన్‌వాడి కేంద్రాలు ఉన్నాయి. ఇందులో పివినగర్‌లో మినీ అంగన్ వాడి కేంద్రం ఒకటి ఉండగా మిగతావి 36 అంగన్ వాడి కేంద్రాలు ఉన్నాయి. ఇందులో గర్భిణులు 172, బాలింతలు 184, ఆరు నెలల నుంచి 3 సంవత్సరాల పిల్లలు 770, మూడు సంవత్సరాల నుంచి 6 సంవత్సరాల పిల్లలు 418, సూపర్ వైసరి ఫీడింగ్ పిల్లలు 21మంది ఉన్నారు.

పక్కాగా పౌష్టికాహారం : రాధిక, మహాదేవ్ పూర్ సీడపీఓ

అంగన్‌వాడి కేంద్రాల్లో నమోదైన చిన్నారులు, బాలింతలు, గర్భిణీలకు సంపూర్ణ ఆరోగ్యం కోసం నెలనెలా కోడిగుడ్లు పంపిణీ చేస్తున్నాం.సరఫరాలో అక్రమాలు లేకుండా పంపిణీ చేసేందుకు మూడు రంగుల్లో ముద్ర వేస్తున్నాం. దీంతో లబ్ధిదారులకు పక్కాగా పౌష్టికాహారం అందుతోంది.

అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రముఖ యోగా గురువు శ్రీపరమోజీ బ్రహ్మశాస్త్రజ్ఞ నేతృత్వంలో ఐఏయూవైయస్‌పి అధ్వర్యంలో గురువారం విద్యార్థులకు యోగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆన్లైన్ జూమ్ లింక్ ద్వారా జెడ్పిహెచ్‌ఎస్ ములుగు బాయ్స్, జెడ్పిహెచ్‌ఎస్ ములుగు గర్ల్స్, జెడ్పిహెచ్‌ఎస్ పత్తిపల్లి, జెడ్పిహెచ్‌ఎస్ భూపాల్ నగర్ , జెడ్పిహెచ్‌ఎస్ జంగాలపల్లి మొదలగు ములుగు జిల్లా విద్యార్థులు కూడా యోగా అభ్యసించారు. వరంగల్ జిలా జెడ్పిహెచ్‌ఎస్ ఎలుకుర్తి హవేలీ, జెడ్పిహెచ్‌ఎస్ ధర్మారం, జెడ్పిహెచ్‌ఎస్ మొగిలిచర్ల, గౌట్ గర్ల్స్ హై స్కూల్ హన్మకొండ, గౌట్ హై స్కూల్ శివనగర్, జెడ్పిహెచ్‌ఎస్ గీసుగొండ మొదలగు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఐఏయూవైయస్‌పి సభ్యులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశంసించారు. ఎస్‌ఎస్‌ఏఎల్ లీడర్ సుష్మ ఆకారపు, రాజేష్, సలేందర్ , రాజు , సతీష్ , మల్లయ్య పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలు నిరసిస్తూ కాంగ్రెస్ ధర్నా

పేదలకు ఏమి చేశారని ఈ దశాబ్ది ఉత్సవాలు

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్

నవతెలంగాణ - ములుగు











టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో గురువారం కెసిఆర్ చేపట్టిన దశాబ్ది ఉత్సవాలను నిరసిస్తూ ములుగు జాతీయ రహదారి పై ధర్నా రాస్తారోకో చేపట్టారు. పోలీసులు కాంగ్రెస్ పార్టీ నాయకులను అక్రమ అరెస్ట్ చేసి పోలిస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల పేరుతో కోట్ల రూపాయల ప్రజా ధనం వద చేస్తున్నారని అన్నారు. ఉండడానికి ఇల్లు లేక తర్పాలు వేసుకొని ఉంటే ముఖ్యమంత్రి కెసిఆర్ డబుల్ బెడ్ రూం ఇస్తాడని వెయ్యి కండ్లతో ఎదిరి చూస్తున్న ప్రజలకు దశాబ్ది కాలములో నిరాశే మిగిలిందని అన్నారు.పోడు భూముల సమస్య పరిష్కారం కాలేదని, దళితులకు మూడెకరాల భూమి ఏక కాలంలో రైతు రుణమాఫీ తదితర హామీలిచ్చి విస్మరించారని అన్నారు. కెసిఆర్ పాల లో ఏ ఒక్క పేదోడు సంతోషంగా లేడన్నారు. రైతుల ధాన్యం కొనుగోలు చెయ్యరు, కొనుగోలు చేసిన తరుగు తేమ పేరుతో క్వింటాలకు 5 నుండి 10 కేజీలు కట్ చేస్తారని ఇలా రైతులను ఇటు మిల్లర్లు దాలరులు పీల్చి పిప్పి చేస్తున్న పరిస్థితి నెలకొందన్నారు. కెసిఆర్ పాలన పోవాలి కాంగ్రెస్ పాలన రావాలని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అధికారం లోకి రావడం కోసం ఒక్క అవకాశం ఇస్తే ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తాం రూ.5 లక్షలతో ఇండ్లు కట్టిస్తామని, రూ.500 లకే గ్యాస్ సిలిండర్ ఇస్తాం మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తాం రాష్ట్రం లో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని రైతుల పాలిట శాపంగా మారిన ధరణి పోర్టల్ రద్దు చేస్తామని, కౌలు రైతులకు కూడా రైతు బంధు ఇచ్చి ఆదుకుంటుందని అన్నారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి కుచన రవళి రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి, యాదవ్,ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కొమురం ధన లక్ష్మి,మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా,పాలడుగు వెంకట కష్ణ,వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి, గోవిందారావుపేట మండల ఇంఛార్జి కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : ప్రజా ధనాన్ని వధా చేస్తూ, తెలంగాణ వచ్చి పదేళ్లు పూర్తవకముందే, ఎలక్షన్లను దష్టిలో ఉంచుకొని తెలంగాణ ఏర్పడ్డ తొమ్మిదేళ్లకే బిఆర్ఎస్ పార్టీ తన రాజకీయ లబ్దికోసం దశాబ్ది ఉత్సవాలంటూ ఆర్భాటంగా పలు కార్యక్రమాలు చేపట్టిందని ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, కాంగ్రెస్ భూపాలపల్లి జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్, మండలఅధ్యక్షుడు బడితేల రాజయ్య ఆరోపించారు. గురువారం మండల కేంద్రమైన తాడిచెర్ల సిఎం కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం చేశారు. మండల తహశీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు తొమ్మిది పాలన లో తెలంగాణ ప్రజలకు బిఆర్ఎస్ ఒరగబెట్టిందేమీ లేదన్నారు. 12 శాతం ముస్లిం రిజర్వేషన్లు,12 శాతం గిరిజన రిజర్వేషన్లు తదితర హామీలు విస్మరించిందన్నారు. భూపాలపల్లి జిల్లా కార్యదర్శి రాజిరెడ్డి, ఎంపిటిసి ఏనుగు నాగరాని లక్ష్మీ నారాయణ,సర్పంచ్ శనిగరం రమేష్,సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతి రావు,కిషన్ నాయక్, రమేష్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు క్రాంతి,ఎస్సి సెల్ అధ్యక్షుడు రాజా సమ్మయ్య నాయకులు కేశరపు చెంద్రయ్య, సురేష్ రావు,మదు,సది, రాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.

ప్రజాధనాన్ని వధా చేస్తున్న బీఆర్ఎస్

గణపురం : ప్రజా ధనాన్ని వృధా చేస్తూ, తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దగ్ధం చేసి అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వచ్చి పదేళ్లు పూర్తవకముందే, ఎన్నికలను దష్టిలో ఉంచుకొని బిఆర్ఎస్ తన రాజకీయ లబ్దికోసం దశాబ్ది ఉత్సవాలంటూ ఆర్భాటంగా చేపట్టి ప్రజాధనాన్ని వృధా చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

దశాబ్ది పేరుతో దగా...!

కాటారం : దశాబ్ది ఉత్సవాల చేస్తూ సీఎం కేసీఆర్ ప్రజలను దగా చేశారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. కాటారం మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి లో కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పది సంవత్సరాల ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తూ తప్పుడు హామీలతో కాలం గడుపుతున్న కేసీఆర్ ప్రభుత్వం కొత్తగా దశాబ్ది ఉత్సవాల పేరుతో ఏమో చేసిందని అన్నారు. పల్లెల్లో సంబరాలు చేయడం విడ్డూరంగా ఉంది అని పేర్కొన్నారు.గత పది సంవత్సరాల కాల హయాంలో ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాక అనేక మంది విద్యార్థులు కార్పొరేట్ యాజమాన్యం చేతిలో ఇబ్బంది పడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. కేవలం హుజురాబాద్ లో ప్రాంతంలో ఉన్న దళితులకు తప్ప రాష్ట్రంలో ఉన్న అర్హులైన ఏ ఒక్క దళితునికి దళిత బంధు ఇవ్వడంలో పూర్తిస్థాయిలో విఫలమైందన్నారు. ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని తెలిపారు. ప్రభుత్వ హామీలను ప్రజా సమస్యలను పక్కకు పెట్టి హంగు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయడానికి వెనుకాడ బోమని అన్నారు. మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఆందోత్ సుగుణ, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీమల సందీప్, సర్పంచులు జంగిలి నరేష్, అశోక్‌కుమార్, రఘురాం నాయక్, రాజు, రఘు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మహాదేవపూర్ బస్టాండ్ చౌరస్తాలో సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనంచేశారు. అనంతరం ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలన నాయకులు కోరారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ నిధులు వెచ్చిస్తూ పార్టీ ప్రచార కార్యక్రమాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ధాన్యం కొనుగోలు జరిగిన ఇప్పటికి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు అన్నారు. పార్టీ మండల అధ్యక్షులుఎండి అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజాబాబు, యూత్ మండల అధ్యక్షులు కటకంఅశోక్, తదితర నాయకులు పాల్గొన్నారు

చిట్యాల : దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి వారు మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దశ దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనాన్ని 160 కోట్ల రూపాయలను విచ్చలవిడిగా ఖర్చు పెడుతూ 22 రోజులు ప్రజా పరిపాలన స్పందింప చేసి ఇబ్బందులు పెడుతోందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఉత్సవాలు తప్ప ఈ కార్యక్రమాల్లో ప్రజలు రైతులు మహిళలు రైతు కూలీలు ఎవరూ లేరన్నారు. ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేదని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని తెలిపారు. నాయకులు మధు వంశీ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య, సీనియర్ నాయకులు దొడ్డి కృష్ణయ్య, చిలుకల రాయ కోమురు, ఎంపిటిసి దబ్బెట అనిల్, జిల్లా వికలాంగుల చైర్మన్ కొడారి సారయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొట్ల రవి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నందరాజు నాయక్, బీసీ సెల్ అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



పలిమెల : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలో దశాబ్ది దగా పేరుతో నిరసన కార్యక్రమం చేపట్టి సీఎం కేసిఆర్ దిష్టి బొమ్మ దహనం చేశారు. అనంతరం ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇప్పటికి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని, ప్రజలు నిరాశ నిస్పృహలో ఉన్నారని అన్నారు. కేసిఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ సెల్, బీసీ సెల్, మైనార్టీ సెల్ నాయకులు పాల్గొన్నారు.



ఏటూర్ నాగారం మహాసభను జయప్రదం చేయాలి

ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్

నవతెలంగాణ-గోవిందరావుపేట

దళిత బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఎస్సీ వర్గీకరణ కోసం ఈనెల 24న ఎటునాగారం మండల కేంద్రంలో నిర్వహించే ఎంఎస్‌పి భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని కోటగడ్డ గ్రామంలో ఎంఎస్‌పి మండల ఇన్చార్జి మడిపల్లి శ్యాంబాబు అధ్యక్షతన చలో ఎటూర్ నాగారం కరపత్రం ఆవిష్కరించి సతీష్ మాట్లాడారు. మందకష్ణ ఈ మహాసభకు హాజరవుతున్నారని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం సుదీర్ఘకాలంగా నడిపిస్తున్న ఉద్యమం కీలక దశక చేరుకుందని అన్నారు. బిజెపి ఉన్నత నాయకులు చొరవ తీసుకొని పార్లమెంటులో బిల్లు పెడితే సరిపోతుందని అన్నారు. కానీ గత తొమ్మిది ఏండ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ మాటలతో కాలం గడుపుతున్నారే తప్ప ఆచరణలో చిత్తశద్ధి చూపడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత రోడ్ మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకుఅతీతంగా ఐక్యమత్యంతో ఎస్సీలు ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని బిఆర్ ఫంక్షన్ హాల్ ఆవరణలో సభలు నిర్వహిస్తున్నామని అన్నారు. అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా కన్వీనర్ పుల్లూరి కరుణాకర్, ఎంఎస్పి తాడ్వాయి మండలం ఇంచార్జ్ గజ్జల ప్రసాద్, ఎంఎస్ ఎఫ్ ములుగు జిల్లా కన్వీనర్ వాసంపెల్లి చైతన్య,కుటుంబరావు,గ్రామ పెద్దలు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పుట్ట మధూకర్ పరామర్శ

నవతెలంగాణ-మహదేవ్ పూర్



మండల కేంద్రంలో కడార్ల నాగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించారు. గురువారం ఆయన పార్థివ దేహానికి పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

నిరసన తెలుపుతున్న కార్యకర్తలను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం : ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ- ములుగు

నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను అరెస్ట్ చెయ్యడం అప్రజాస్వామికమనికాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు.గురువారం ఆమె నవతెలంగాణతో మాట్లాడుతూ ఈ ప్రభుత్వంఏ వర్గానికి న్యాయం చేసిందని దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నారనీ అన్నారు. అమరవీరుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఏ రోజు ఆదుకున్న పాపాన పోలేదనీ, రాష్ట్ర ప్రభుత్వం అమరవీరుల ఉత్సవాలతో అమరవీరుల ఆత్మ క్షోబిస్తుందన్నారు. దశాబ్ది ఉత్సవాల తో ప్రజా ధనం వదా చేస్తున్నారన్నారు. ఉండడానికి ఇల్లు లేక తర్పాలు వేసుకొని ముఖ్య మంత్రి కెసిఆర్ డబుల్ బెడ్ రూం ఇస్తాడని వెయ్యి కండ్లతో ఎదిరి చూస్తున్న ప్రజలకు దశాబ్ది కాలంలో నిరాశే మిగిలిందని అన్నారు. పోడు భూముల సమస్య పరిష్కారం కాలేదు, దళితులకు మూడెకరాల భూమి ఇస్తా, కేజీ టూ పిజి ఉచిత నిర్భంధ విద్య అమలు చేస్తా, ఏక కాలంలో రైతు రుణమాఫీ చేస్తామని చెప్పినా ఆచరించడం లేదన్నారు.

గ్రౌండ్ సౌకర్యం లేని స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ

నవతెలంగాణ - కాటారం

కనీస గ్రౌండ్ సదుపాయం లేని స్కూల్ పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ డిమాండ్ చేశారు. గురువారం స్మరణ విలేకరులతో మాట్లాడుతూ కాటారం మండల కేంద్రంలోని ప్రైవేటు స్కూల్ కనీస గ్రౌండ్ సౌకర్యం లేకుండా ఎటువంటి మౌలిక సదుపాయాలు లేవని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోకుండా నడిపిస్తున్న ప్రైవేటు స్కూల్ యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల కేంద్రంలో ఉన్న ప్రైవేట్ స్కూల్ లో ఎంఈఓ పర్యవేక్షణ లేకపోవడం, పలుమార్లు ఫోన్ ద్వారా చెప్పిన కూడా పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఎంఈఓ వెంటనే ప్రైవేటు స్కూల్ ని పరిశీలించి గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాటారం మండల కేంద్రంలోని ఎంఈఓ ఆఫీస్ ను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఆయనవెంట ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్,కాటారం మండల సోషల్ మీడియా ఇంచార్జ్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలిక ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

గురుకులాల కోఆర్డినేటర్ జూలూరు యాదగిరి

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాల (జాకారం, ఎటునాగారం బాలురు, ములుగు బాలికల కళాశాలల్లో) ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు గురుకుల జిల్లా కోఆర్డినేటర్ జూలూరు యాదగిరి గురువారం తెలిపారు. ఐదవ తరగతి నుండి ఇంటర్ వరకు అన్ని సబ్జెక్టులు బోధించేందుకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. పీజీ, డిగ్రీ, బీఈడీ పూర్తి చేసిన వారు మాత్రమే అర్హులని అభ్యర్థులు తమ దరఖాస్తులను జాకారంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాల బాలురు నందు ఈనెల 24 నుండి 26 వరకు ఇవ్వగలరని తెలిపారు. దరఖాస్తు సమర్పించిన అభ్యర్థులకు జూన్ 28 న బుధవారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాల బాలురు వర్ధన్నపేట నందు డెమో తరగతులు, ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాల బాలికలు ములుగు నందు బోధించుటకు మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులన్నారు.ఈ నెల 15 న దరఖాస్తు చేస్తున్నవారు తిరిగి దరఖాస్తు చేయనవసరం లేదని జిల్లా కోఆర్డినేటర్ తెలిపారు.

ఇంటింటికి బీజేపీ కార్యక్రమం

నవతెలంగాణ- కాటారం

మహాజన్ సంపర్క్ అభియాన్ పిలుపు పేరుతో బిజెపి రాష్ట్ర కమిటీ ఇచ్చిన ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలోని బూతు నెంబర్ 150లో మండల అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మన భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాలలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను వివరించారు. దేశంలో పేదరిక నిర్మూలన కోసం అవినీతి రహిత దేశంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అనేక పథకాలు ప్రజల ఆదరణ పొందాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాలు ఏర్పడడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి గంట అంకయ్య, పూసాల రాజేంద్ర ప్రసాద్, ఉడుముల వెంకట్ రెడ్డి, బొంతల రవి, దోమల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రంలో రాబోయేది బిజెపీ ప్రభుత్వమే : జవహర్‌లాల్

నవతెలంగాణ-వెంకటాపూర్

రాష్ట్రంలో రాబోయేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమేనని బిజెపి మండల అధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రతి గ్రామంలో బిజెపి కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 9 ఏళ్ల పాలన గురించి వివరించారు. ఈ సందర్భంగా నల్లగుంట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో జవహర్ లాల్ మాట్లాడారు. రాష్ట్రంలో కెసిఆర్ నియంతత్వ పాలనతో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ అప్పుల రాష్ట్రంగామారిపోయిందన్నారు. కల్వకుంట్ల కుటుంబం చేయని అవినీతి లేదని, రోజుకో మాట చెబుతూ ప్రజలను మభ్యపెట్టడం తప్ప కెసిఆర్ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదన్నారు. దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ పాలన ప్రపంచ దేశాలకు ఆదర్శనీయంగా కొనసాగుతుందని, మోడీ ఎక్కడికి వెళ్ళినా ఆయా దేశాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలోనూ కాషాయ జెండా ఎగురవేస్తేనే ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. దీనికోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు గువ్వ శరత్, తంగల్లపల్లి శ్రీధర్, కిరణ్, పోలు దాసరి శ్రీను, కాసార్ల రమేష్ ,రూప్ సింగ్,రాజు, సమ్మయ్య తదితరులు ఉన్నారు.

చింతల శ్రీనివాస్‌కు బీఆర్ఎస్ నాయకుల పరామర్శ



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని బూరుగుమల్ల గ్రామానికి చెందిన, బీ ఆర్ ఎస్ ఉపాధ్యక్షుడు చింతల శ్రీనివాస్ ఇటీవల ఓపెన్ హార్ట్ సర్జరీ చేసుకొని ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న పర్వతగిరి సొసైటీ చైర్మన్ మోటపోతుల మనోజ్ గౌడ్, మండల కో ఆప్షన్ మెంబర్ ఎస్.కె షబ్బీర్ అలీ, మండల యూత్ నాయకులు బూర శ్యామ్ మండల బి ఆర్ ఎస్ మండల ఉపాధ్యక్షులు జంగిలి యాకయ్య తదితరులు గురువారం శ్రీనివాస్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కు వారు ధైర్యాన్ని నింపారు.

మృతుడి కుటుంబానికి చేయూత



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

రోడ్డు ప్రమాదంలో అకాలమృత్యువాత పడ్డ తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మందాటి యాకాంబరం కుటుంబానికి కేసముద్రం స్టేషన్ సర్పంచ్ బట్టు శ్రీనివాస్ పాల్గొని కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.10 వేలు అందజేశారు. ఓవైపు రాష్ట్రమంతా తెలంగాణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరులను స్మరిస్తున్న నేపథ్యంలో తమ ఉద్యమ సహచరుడైన ఏకాంబరం లేని లోటు తీర్చలేదని సర్పంచ్ కన్నీటి పర్యంతమయ్యారు. తెలంగాణ ఉద్యమకారుడు మాందాటి ఏకాం బరంఅని కోనియాడారు. వారి వెంట చాగంటి కిషన్, శివారపు శ్రీధర్, చిట్యాల వీరన్న, సోమా రపు మదర్ ఉన్నారు.

బీఆర్ఎస్ పాలనలో ఘోషిస్తున్న అమరవీరుల ఆత్మలు



నవతెలంగాణ-పరకాల

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నియంత పాలన ,అవినీతి పాలనను చూసి అమరవీరుల ఆత్మ ఘోషిస్తుందని రాష్ట్ర బిజెపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు .గురువారం ప్రధానమంత్రి మోడీ 9 ఏళ్ల సుపరిపాలనను ఇంటింటా ప్రచారాన్ని పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ మహా జన సంపర్క్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా ప్రధానమంత్రి మోడీ పాలన సుపరిపాలనతో ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. పట్టణ కేంద్రంలోని అన్ని బూత్ కేంద్రాలలో బిజెపి సంక్షేమ పథకాలు ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి కార్యకర్త శక్తి కేంద్రాలు, బూత్ కేంద్రాలు ఇంటింటికీ వెళ్లి మోడీ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి 9 ఏళ్ల పాలనలో తెలంగాణ ఎంతో దగబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఉద్యమకారుల కుటుంబాన్ని నేడు గౌరవించకపోవడం సిగ్గుచేటు అన్నారు. సమైక్యవాది ఆయన ఎమ్మెల్యే చల్ల ధర్మ రెడ్డి సన్మానించుకోవడం అమరవీరుల త్యాగాలు వృథా అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ ,గురు ప్రసాద్, మేఘనాథ్ ,రంజిత్, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

దామెర : మహాజన్ సంపర్గ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బిజెపి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పరకాల నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి .దామెర మండలంలో గురువారం లాదెళ్ల గ్రామంలో నీ 84 ,85 పోలింగ్ బూత్లలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో నీ కేంద్ర ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాల కాలంలో ప్రవేశపెట్టిన సంక్షేమ అభివద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు మాందాటి శ్రీకాంత్ ,పిడుగు అనిల్‌యాదవ్, మాదాసు చిరంజీవి, ప్రశాంత్ ,సుధాకర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐనవోలు : ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా,ఒకే రోజు దాదాపు 35 లక్షల కుటుంబాలతో బిజెపి మమేకం అయ్యే విధంగా,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గురువారం బిజెపి చేపట్టిన ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా,ఐనవోలు మండలం వెంకటాపూర్ గ్రామంలోని 164,165,166,167 పోలింగ్ బూత్ లలోని ఇంటింటికి వెళ్లి ప్రధాని నరేంద్ర మోదీ 9 సంవత్సరాల పాలనలో దేశ ప్రజల అభ్యునతి కొరకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,విజయలపై ప్రచార కరపత్రాలను పంచి,ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జాఫర్ గడ్ మండల పార్టీ అధ్యక్షులు తౌటి సురేష్ గౌడ్,బూత్ అధ్యక్షులు కోట శ్రవణ్ గౌడ్,ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు ఇళ్ళందుల సారయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు బుర్ర తిరుపతి గౌడ్,మారేపల్లి వంశీ,మాదాసి విజయ్, మాదాసి రాకేష్,మారెపల్లి సురేందర్, రమేష్, చింతల రాజు,దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



పర్వతగిరి : దేశ ప్రజల సంక్షేమం కోసం బిజెపి ప్రభుత్వం ఆయా రాష్ట్రాల్లో పలు సంక్షేమ పథకాలు అమలు చేసి అభివద్ధి చేస్తోందని బిజెపి మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండలంలోని పర్వతగిరి, చింత నెక్కొండగ్రామాల్లో గురువారం కేంద్ర ప్రభుత్వం 9 సంవత్సరాల సేవ, సుపరి పాలన పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. మన రాష్ట్రానికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న క్రమంలో 85 శాతం నిధులు కేవలం కేంద్ర ప్రభుత్వం మాత్రమే భరిస్తున్నదని తెలిపారు.నేడు బీఆర్ఎస్ ప్రభుత్వం తామే అన్ని పథకాలు అమలు చేస్తున్న ట్లు చెప్పుకోవడం హాస్యాస్పదమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుడికాల శ్రీధర్,మండల ప్రధాన కార్యదర్శి బత్తిని దేవేందర్, ఉపాధ్యక్షుడు వినోద్, నాయకులు పిచ్చిరెడ్డి,వీర రాఘవరావు, రాజారాం,నాగేశ్వర్, వుప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : తెలంగాణ రాష్ట్రానికి అనేక సంక్షేమ పథకాలు బిజెపి ప్రభుత్వం అందిస్తుంటే వాటిని నిరుపేదలకు అందించకుండా బిఆర్ఎస్ పాలకులు దోచుకుంటున్నారని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం ఆరోపించారు. గురువారం ఆత్మకూర్ మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం 9 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంటింటికి సంక్షేమ పథకాలపై మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రానికి వస్తున్న పథకాలను ఇంటింటికీ తెలియజేశారు. ముఖ్య కూడలి వద్ద ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రతి నిరుపేదకు అనేక సంక్షేమ పథకాలు అందించాలన్న లక్ష్యంతో కోట్లాది రూపాయల నిధులను అందిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అందించకుండా పక్కదారి పట్టిస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా నియోజవర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు గట్టు వేణు ఓబీసీ మండల అధ్య క్షుడు వెల్దె సదానందం, మండల కార్యదర్శి బయ్య పైడి, తోట మల్లేశం,ఓబీసీ జిల్లా కార్యదర్శి సముద్రాల రవి, ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, బూత్ అధ్యక్షులు ఇల్లసరపు రత్నాకర్, కార్యదర్శి రవ్వ శివప్రసాద్, బీజేవైఎం నియోజక వర్గం కోకన్వీనర్ ఊగ సాయికృష్ణ, పోరెడ్డి ప్రదీప్‌రెడ్డి పాల్గొన్నారు.

కాశిబుగ్గ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి, సంక్షేమ పథకాలలో కేంద్ర ప్రభుత్వ వాటా ఉందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. గురువారం 19వ డివిజన్ గాంధీ నగర్ లో జరిగిన ఇంటింటికి బిజెపి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 9ఏళ్ల పాలనలో సాధించిన ప్రగతి చేపట్టిన అభివద్ధి పనులు సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంచారు. వరంగల్ నగర అభివద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పులిచేరు ఉపేందర్, నాయకులు మంతెన అమ్రిష్, రఘునారెడ్డి, కష్ణ కిషోర్, మహేష్, శ్రీనివాస్, నైనేష్, సురేందర్, క్రాంతి, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.









నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల రాజు



నవతెలంగాణ-మహబూబాబాద్

ఇంటిస్థలం లేని నిరు పేదలకు ప్రభుత్వ భూములు ఇంటి స్థలం ఇచ్చి, నిర్మాణానికి ప్రభుత్వం ప్రకటించిన గహలక్ష్మి పథకం కింద సొంత ఇంటి స్థలం ఉన్న వారికి నిర్మాణ ఖర్చులను రూ.మూడు లక్షల నుంచి 5 లక్షల వరకు పెంచి ఇవ్వాలని కోరుతూ జూలై 3న కలె క్టరేట్ ముందు జరిగే మహ ధర్నా ను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు కోరారు. గురువారం సీపీఎం కొరవి మండల కమిటీ సమావేశం మాలోత్ కిషన్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి వాటి అమలును ఆచరణలో అటుకెక్కిచ్చిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటి స్థలం కోసం వేలాది మంది పేద ప్రజలు గుడిసెలు వేసుకొని ఆందోళన చేస్తుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటికైనా పేదలకు ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా గహలక్ష్మి పథకం కింద సొంత ఇంటి స్థలం ఉన్నవారికి నిర్మాణ ఖర్చులకు రూ.మూడు లక్షలను 5 లక్షలకు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల సాధన కోసం జూలై 3వ తేదీన కలెక్టరేట్ ఎదుట జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈసమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి మలేడీ కోటయ్య, నాయకులు నల్లపు సుధాకర్, జంగం ఉప్పలయ్య, కట్ల కష్ణ, సయ్యద్ ఖాజా, పోతుగంటి మల్లయ్య, తగరం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలను మరువలేం : ఎంపీపీ



నవతెలంగాణ-పెద్దవంగర

ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన తెలంగాణ అమరవీరుల త్యాగాలను మరవలేమని ఎంపీపీ రాజేశ్వరి, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా గురువారం అమరవీరుల దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు మౌనం పాటించి, నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అమరవీరుల స్ఫూర్తితో ఏర్పడిన తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు అసువులు బాసిన అమరవీరుల పోరాటాలకు చిహ్నంగా బీఆంఎస్ ప్రభుత్వం హైదరాబాద్ నడిబొడ్డున అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెనుక దాసుల లక్ష్మీ శర్మ, ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్, సబిత వెంకన్న, ఎంపీఓ సత్యనారాయణ, ఉపసర్పంచ్ శ్రీరామ్ రాము, చిలుక భిక్షపతి, పంచాయతీ కార్యదర్శులు తదితరు లు పాల్గొన్నారు

అమరవీరుల సంస్మరణ దినోత్సవం



నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల కేంద్రంలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం గురువారం నిర్వహించారు. మండల కేంద్రంలో అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించి వారి ఆత్మలు ఎక్కడ ఉన్నా శాంతి కలగాలని మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుజాత మోతీలాల్, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఖాసీం, గూడూరు సర్పంచ్ రమేష్, ఎంపీటీసీలు నూకల రాధికా సురేందర్, కత్తి స్వామి, ఎంపీడీవో రోజా రాణి, ఎమ్మార్వో అశోక్ కుమార్, ఎస్సై దిలీప్, వైస్ ఎంపీపీ ఆరె వీరన్న, ఒగ్గుల విజయ్, భాష్పాక నవీన్, బోడ ఏల్లయ్య, రవి, మండల పరిషత్ స్టాఫ్, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మిల్లర్లతో కుమ్మక్కయిన ప్రభుత్వం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మిల్లర్లతో కెసిఆర్ ప్రభుత్వం కుమ్మక్కై రైతులను దోసుకుంటున్నాడని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన పులిశెరు లక్ష్మి అనే మహిళ రైతు ఆవేదన వ్యక్తం చేసారు. మండల కేంద్రంలోని ధాన్యంకొనుగోలు కేంద్రంలో బస్తకి 2-3కేజీలు నష్టపోతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు..రైతులు అప్పులు తీసుకొచ్చి పంట పండిస్తే అకాల వడగండ్ల వర్షానికి వడ్లు రాలిపోయి దిగుబడి సరిగ్గా రాక తెచ్చిన అప్పు లు కూడా తీరే పరిస్థితి లేదని పులిశెరు లక్ష్మి ఆవేదన వ్యక్తం చేసారు. రైతులకు రైతు బంధు ఎకరాకు 5000 చొప్పున ఇస్తూ,ఈ రకంగా క్వింటాకు 2 నుండి 3 కేజీలు కత్తిరించి రైతు బంధు తిరిగి కేసీఆర్ ప్రభుత్వం తీసుకుని రైతుల పైన మొసలి కన్నీరు పెడుతున్నాడని అన్నారు.

ఎంపీపీపై యువకుల దాడి

నవతెలంగాణ-గార్ల

ఆధికార పార్టీ చెందిన ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్ పై పెద్దకిష్టాపురం గ్రామానికి చెందిన కొంత మంది గ్రామస్థులు, యువకులు మూకుమ్మడిగా దాడి చేసిన సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి స్థానిక పెట్రోలు బంకులో ఓ యువకుడు పెట్రోల్ పోసుకొని రూ.2 వేల నోట్ ఇవ్వడంతో పెట్రోల్ బంక్ సిబ్బంది నిరాకరించడంతో డబ్బుల విషయంలో సదరు వ్యక్తికి, పెట్రోల్ బంకు సిబ్బంది మధ్యఘర్షణ చోటు చేసుకున్నట్లు తెలిపారు. పెట్రోల్ బంక్ ఓనర్ ఎంపిపి శివాజీకి బంధువులు కావడంతో విషయం తెలుసుకున్న శివాజీ అక్కడికి వెళ్ళి గొడవ పడవద్దని ఇరువురికి చెప్పినట్లు తెలిపారు. దీంతో గురువారం దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో బాధిత వ్యక్తి కొంత మంది గ్రామస్థులు, యువకులతో కలిసి స్థానిక నెహ్రూ సెంటర్‌లో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద కొంతమంది యువకులతో వచ్చి శివాజీ చౌహాన్,అతని సోదరుడు పై మూకుమ్మడిగా దాడి చేశారు. ఇరువురి మధ్య ఘర్షణ, తోపులాట జరగడంతో పరిస్థితి ఉద్రిక్తతకు దారి తీయగా కొంతమంది వ్యక్తులు ఆపే ప్రయత్నం చేసిన యువకులు ఆగకపోవడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి యువకులను, గ్రామస్తులను అక్కడ నుండి పంపించారు.

దాడిలో పాల్గొన్న కొంత మంది యువకు లను పోలీసులు అదుపులోకీ తీసుకుని ఇరువర్గాల పై కేసు నమోదు చేసి నట్లు ఎస్సై బానోత్ వెంకన్న తెలిపారు. పోలీసు స్టేషను కు కూతవేటు దూరంలో ఈ ఘర్షణ జరగడం గమనార్హం.

బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం సాధించిందని దశాబ్ది ఉత్సవాలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వ నిధులు వెచ్చిస్తూ పార్టీ ప్రచార కార్యక్రమాలు చేపట్టడాన్ని నిరసిస్తూ టిపిసిసి ఆదేశాల మేరకు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో దశాబ్ది దగా పేరుతో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం, వంటా వార్పు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మహిళల బోనాలతో ఆహ్వానించడం జరిగింది.దశాబ్ది దగా పేరుతో కేసిఆర్ దిష్టి బొమ్మను రావనాసురుడిలాగ తాయారు చేసి పది తలలు ఏర్పాటు చేసి తలలకు ప్రభుత్వ వైఫల్యాలను రాసి ర్యాలీగా వెళ్తూ దిష్టి బొమ్మను దగ్ధం చేసే ప్రయత్నంలో పోలీసులు అడ్డుకోవడం జరిగింది. సిఎం కేసిఆర్ హామీ ఇచ్చి అమలు చేయని ప్రధానమైన పది హామీలను గుర్తూ చేస్తూ ర్యాలీగా వెళ్లి హన్మకొండ వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షురాలు వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి బి.శోభారాణి మాట్లాడుతూ.తెలంగాణా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల పేరు మీద కేసిఆర్ నిర్వహిసున్నటువంటి దానికి నిరసనగా ఈ రోజు అన్ని నియోజకవర్గ కేంద్రాలలో దశాబ్ది దగా పేరుతో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.ఈ ప్రాంత వాతావరణం చూస్తుంటే తెలంగాణా ఉద్యమకాలంలో ఉద్యమాలు చేసిన రోజులు గుర్తుకు వస్తున్నాయి.వరంగల్ జిల్లా అంటేనే అనేక ఉద్యమాలకు పురిటిగడ్డ, పుట్టినిల్లు.కాకతీయ యూనివర్సిటీ నుండి ప్రొఫెసర్ వెంకట్ నారయణ ఆధ్వర్యంలో తమ ఆత్మ గౌరవం కోసం మరోమారు

దశాబ్ది ఉత్సవాలు కావు ఇవి తెలంగాణను దగా చేసే ఉత్సవాలు

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని నాయిని రాజేందర్ రెడ్డి

ఉద్యమించాలి.ఆచార్య జయశంకర్ తెలంగాణా ఐక్య వేదికను ఏర్పాటు చేసి తెలంగాణా రాష్ట్ర సమితి కన్నా ముందే తెలంగాణా ఉద్యమాన్ని 2002 వరకు ఒక వారధి లాగ ఉద్యమాన్ని నడిపిన ఘనత ఆయనది.తెలంగాణా రాష్ట్రము ఏర్పడి తొమ్మిదిన్నర సంవత్సరాల తర్వాత మనం ఒకసారి వెనక్కి తిరిగి చుస్తే బిఆర్ఎస్ పాలనలో కేసిఆర్ గారు చెప్పిన ఉపన్యాసాలు చెత్తబుట్టలో పడేసి ఇవాళ నీళ్ళు, నిధులు, నియామకాలు పక్కకు పోయాయి.

హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సి.ఎం. కే.సి.ఆర్ కేజీ నుంచి పీజీ ఉచిత నిర్బంధ విద్య, ఫీజ్ రీయంబర్స్ మెంట్, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భతి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, దళిత కుటుంబాలకు మూడు ఎకరాల భూమి, పోడు భూములకు పట్టాలు, రైతు రుణ మాఫీ, 12 శాతం ముస్లిం రిజర్వేషన్లు, 12 శాతం గిరిజన రిజర్వేషన్లు ఇస్తానని చెప్పిన పది హమీలల్లో ఏ ఒక్క హమీను నెరవేర్చ లేదు.బిఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందని, ఏం సాధించిందని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తోంది.బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహిస్తున్నది దశాబ్ది ఉత్సవాలు కావు ఇవి తెలంగాణను దగా చేసే ఉత్సవాలుగా ఉన్నాయి.ఈ వ్యతిరేకతను దూరం చేయడానికోసం మరో మారు కొత్త స్కీమ్ లతో యువకులను, మహిళను మీముందుకు వస్తాడు

తెలంగాణా ఉద్యమకులు, మేధావులు, విద్యార్థులు కలిసి కట్టుగా ఉండి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కే.సి.ఆర్ ను గద్దె దించేందుకు సిద్ధం కావలి.ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాలు విజయ్ ఖాన్న, దేవోజి నాయక్, అలువల కార్తిక్, వేముల రమేష్, కుల సంఘాలు, అడ్వకేట్స్, పర్కాల నియోజకవర్గ నాయకులు ఇనగాల వెంకట్రాం రెడ్డి, హైదరాబాదు నుండి వచ్చిన జిల్లా పరిశీలకులు పిసిసిమెంబర్ పరకాల కోఆర్డినేటర్ ఆది అవినాష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండ మహేష్, డిప్యూటీ మేయర్ అశోక్ రావు, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఎస్.సి. డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పి. రామకష్ణ, డివిజన్ అధ్యక్షులు నగర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నర్సింహులపేట

మండలంలోని ముంగిమడుగు, రామన్నగూడెంతో పాటు వివిధ గ్రామాలు తండాలలో, పలు గ్రామపంచాయతీ పరిధిలో వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం జిల్లా కార్యవర్గసభ్యులు గునుగంటి మోహన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచ్‌లు. పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం వలన వీధిలైట్లు ఏర్పాటు చేయడం లేదని, పలు గ్రామపంచాయతీ పరిధిలోని గత 20 రోజుల నుండి వీధిలైట్లు లేక ప్రజలు పలు ఇబ్బందులు పడు తున్నారన్నారు ఒక వారం రోజుల క్రితం గాలి దుమ్ములు రావడంతో స్తంభాలకు ఉన్న బుగ్గలు ఎగిరిపోవడం వలన వీధిలైట్లు లేక ప్రజల ఇబ్బందులు పడుతు న్నారన్నారు. ప్రజాప్రతినిధులు అధికారులకు చెప్పినా కూడా ఏమాత్రం పట్టింపు లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ నిధులు ఉన్నా కూడా వాటిని ఖర్చు పెట్టకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి పలు గ్రామాలలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు.

అమరుల స్ఫూర్తితో తెలంగాణలో పాలన

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ సాధన కోసం మలిదశ ఉద్యమ అమరుల స్ఫూర్తితో తెలంగాణలో సీఎం కేసీఆర్ పాలనను కొనసాగిస్తున్నారని నాగిరెడ్డి అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా అమరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి మౌనం పాటించారు. అనంతరం నాగిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగం మరువలేనిదన్నారు. మలిదశ ఉద్యమంలో తెలంగాణ సాధన కోసం ఉద్యమాలు చేసిన ఉద్యమకారులను, ప్రజాప్రతినిధులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వనపర్తి అశోక్‌కుమర్, వైస్ ఎంపీపీ ధార శారద శంకరయ్య, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మాటూరి యాకయ్య మండల కో ఆప్షన్ సభ్యులు సర్వర్‌ఖాన్‌లతో పాటు ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమించిన వారిని కేసీఆర్ తప్పక గుర్తిస్తారు

మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఉద్యమించిన వారిని కేసీఆర్ తప్పక గుర్తిస్తరని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. రాష్ట్ర దశాబ్ది వేడుకల్లో భాగంగా అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గురువారం నియోజక వర్గ కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, అమరవీరుల స్థూపం నిర్మాణ చైర్మన్ మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో జరిగిన అమరుల స్థూపం నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 14ఏళ్ల పోరాటం, చావునోట్లో తలపెట్టి 38పార్టీలను ఏకం చేసి, డా. బీఆర్ అంబేడ్కర్ రచించిన ఆర్టికల్ 3ప్రకారం స్వరాష్ట్ర కాంక్ష నెరవేరిందని, నేను సైతం 1969లో 5వతరగతిలో ఉన్నపుడు పోరాటంలో పాల్గొన్న తాను, నాటి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా మొదట జై తెలంగాణ అంటూ నినదించిన ఎమ్మెల్యేల్లో మొదటగా తానే ఉన్నానని చెప్పారు. రాష్ట్ర సాధనలో సకల జనుల సమ్మె జరుగుతున్న క్రమంలో 3సార్లు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, ఉద్యమ స్ఫూర్తితో కేసీఆర్ అడుగు జాడల్లో నడిచిన ఘనత తనకేదక్కిందన్నారు. ఫలితంగా తొలి ఉపముఖ్య మంత్రిగా, రాష్ట్రం నలుమూలల పరిచయం అయ్యానంటేనే కేసీఆర్ చలువ అని, వీరవిధేయుడుగా, ప్రభుత్వ, పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పనిచేస్తున్నానని అన్నారు. నాడు ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిన వేళలో ఏడుగురు సీఐలు, 16మంది ఎస్సైలతో కస్తూర్బా, మోడల్ స్కూళ్లకు శంకుస్థాపనలు చేస్తే నేడు ఎడ్యుకేషనల్ హబ్ గా స్టేషన్ ఘన్ పూర్ అవిభక్త వరంగల్ జిల్లాలో ముందుగా భవనాలు నిర్మించబడి ముందుంజలో ఉన్నాయని గుర్తు చేశారు.

ఈకార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపిపి కందుల రేఖ, సర్పంచ్ సురేష్ కుమార్, ఎంపిటిసిలు దయాకర్, గన్ను నర్సింహులు, రాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, నాగరబోయిన శ్రీరాములు, గట్టు రమేష్, నర్సింహ రెడ్డి, ప్రసాద్, మల్లేష్, నరేందర్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు



నవతెలంగాణ-నర్సింహులపేట

అమరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని హుజురాబాద్ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకుడు ఈటల రాజేందర్ అన్నారు. గురువారం మండ లంలోని గోల్ బోడుకా తండ గ్రామ పంచాయతీలోని గోల్ తండాకు చెందిన ఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకుడు నెహ్రూ నాయక్ తండ్రి హరిసింగ్ ఇటీ వల కాలంలో మతి చెందగా విషయం తెలుసుకున్న ఆయన బుధవారం రాత్రి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమాలు చేసిన నాయకులకు గాని అమరులైన కుటుంబాలను గాని ప్రభుత్వం వారిని ఆదుకోవడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం వస్తే మా ఉద్యోగాలు మా కొస్తాయని కోటి ఆశలతో నిప్పు కనికలై ఎదురు చూసిన విద్యార్థులు కొంతమంది ప్రాణాలర్పించుకున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యమానికి వ్యతిరేకంగా ఎవరైతే లాఠీలు ఎత్తారో వాళ్లే ఈరోజు అధికారం అనుభవిస్తున్నారని అన్నారు. నాడు విద్యార్థులు పోరాటాలు చేసి ప్రాణ త్యాగాలు చేసుకుంది ఉద్యమ ద్రోహం చేసిన నాయకులు అధికారం అనుభవించడానికా..? అని ప్రశ్నించారు. అమరుల స్మృతి వనం దగ్గర నివాళులర్పించనున్న మంత్రులలో ఎంతమంది అమరుల చావుకు కారణం అయ్యారోనని ఆయన ఆరోపించారు. ఇటువంటి తెలంగాణ ఉద్యమ ద్రోహులు నివాళులర్పిస్తే అమరవీరుల ఆత్మకు ఆత్మ శాంతి కలుగుతుందా..? అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమాలు చేసిన వారికి చోటు లేదని ద్రోహులే రాష్ట్రాన్ని ఏలుతున్నారన్నారు. రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్ కు చెబుతారన్నారు. ఈకార్యక్రమంలో తుల ఉమా, డాక్టర్ నెహ్రూ, సతీష్‌లు ఆయన వెంట ఉన్నారు.